# తెలుగు

జాతీయ పాఠ్య ప్రణాళిక చట్టం 2005 లోని సూచనలకు అనుగుణంగా కర్ణాటక రాష్ట్ర పాఠ్య ప్రణాళికను పరిష్కరించడానికి డి.ఎస్.ఇ.ఆర్.టిఇ బెంగళూరు డా॥ శివానందగారి ఆధ్వర్యంలో ఆయా భాషల పాఠ్య ప్రణాళికలను, పాఠ్యాంశ ప్రణాళికలను సిద్ధపరచడానికి సమితులను నియమించింది. తెలుగు పాఠ్య ప్రణాళిక పాఠ్యాంశ ప్రణాళికల పరిష్కారకార్యాగారాన్ని బెంగుళూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులైన ఆచార్య జి. ఎస్. మోహన్‌గారి అధ్యక్షతలో నిర్వహించడం జరిగింది. పాఠ్య పుస్తక రచయితలు పాఠ్య ప్రణాళికను అవగాహన చేసుకొని తదనుగుణంగా పాఠ్యాంశాలను ఎంపిక చేసుకోవాలి.

## అధ్యక్షులు

## (1–10 తరగతులు)

**ఆచార్య జి.ఎస్. మోహన్, పి.హెచ్.డి.**

**సభ్యులు**

ఉన్నత పాఠశాల స్థాయి (8–10 తరగతులు)

డా. పి.ఆర్.హరినాథ్

డా. పి. హేమచంద్రబాబు

డా. ఆర్. దేవన్న

శ్రీ ఎస్. రంగ స్వామి నాయుడు

శ్రీ డి. భువనానంద

శ్రీమతి కె. రాజ్యలక్ష్మి

ప్రాథమికోన్నత స్థాయి (5 –7 తరగతులు)

డా. పి. ఆర్. హరినాథ్

శ్రీమతి జి. శశికళ

శ్రీ జి. రవీంద్ర రెడ్డి

శ్రీ పి. చంద్ర ఓబుళ రెడ్డి

శ్రీమతి కె.వి. పుష్పాంజలి

ప్రాథమిక స్థాయి (1–4 తరగతులు)

డా. పి.ఆర్. హరినాథ్

శ్రీమతి ఆర్.ఎస్. ఉషారాణి

శ్రీమతి వి. జ్యోతిర్మయి

శ్రీమతి పి. భవాని

శ్రీ సి. జయదేవ రెడ్డి

**సంయోజకులు :**

శ్రీమతి ఉషా గంజిగట్టి

సీనియర్ సహాయక నిర్దేశకులు

డి. ఎస్. ఇ. ఆర్. టి.

బెంగుళూరు – 560 084

# ప్రస్తావన

అభ్యసనం అనేది ఒక నిరంతర ప్రేరణాత్మక ప్రక్రియ. అంటే నేర్చుకొనే వ్యక్తి లేదా అభ్యాసకుడు తనను తాను ఉత్తేజపరచుకుంటూ, ఉత్సాహపరచుకుంటూ కొనసాగుతాడు. ఈ పోకడలో బోధకునికి ఉండే అంతర్గత భావాలు, విశ్లేషణాత్మక దృష్టి, గ్రహించే మనస్తత్త్వం, సృజనాత్మక చింతన మొదలైన వాటిని అభ్యాసకుడు పొందుతాడు. ఈ అంశాలను అర్థంచేసుకోవడానికి వీలుగా ప్రయోగరీత్యా చేసేది బోధన.

బోధన, అభ్యసనం ఈ రెండింటి సాఫల్యం భాషాభ్యసనం మీద ఆధారపడి ఉంది. ఈ ప్రక్రియ ప్రాంతీయ విద్యావిషయక, సాహిత్య, సాంస్కృ తిక, చారిత్రక, సాంప్రదాయక విలువలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఒక స్ఫుటమైన, శాస్త్రీయమైన, నిర్మాణాత్మకమైన, పాఠ్య ప్రణాళికలో ఈ అంశాలు దేశ సమగ్రతకు తోడ్పడుతాయి.

పసితనం నుంచి శిశువుకు మాతృభాష పరిచితమైనదే. అంచేత అదే భాషను ప్రథమభాషగా పాఠశాలలో నేర్చుకోవలసివస్తే కష్టమనిపించదు. తరగతి గదిలోనే తొలిసారిగా వినే భాషకు పసితనం నుండి నిరంతరం వింటున్న భాషకు ఎంతో తేడా ఉంటుంది. కాబట్టి మాతృ భాష అత్యంత సులభ గ్రాహ్యం అవుతుంది. బోధకుడు అతి ముఖ్యమైన వ్యక్తి అవుతాడు. బోధకుడు మాతృభాషలోని మాటలను ప్రోత్సహించాలి. మాతృభాషకున్న ప్రాధాన్యాన్ని జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం (National Curriculum Frame work -2005)నొక్కి చెప్పింది. "......This frame work suggest that if the regional language is not a learners mother tongue, then her first two years of education may happen through the mother tongue." (Position paper national focus group on teaching of Indian languages P-15) మాతృభాషకున్న ప్రాధాన్యత ఇక్కడ స్పష్టమవుతుంది.

ఇదే సందర్భంలో మరో మాటను కూడా ఈ ప్రణాళికా చట్రం ఉల్లేఖించింది.

"...... Children of linguistic minorities have a constitutional right to obtain education in their mother tongue (s)if they so desire and if the minimum numer of such children is 10 in a class of 40 in a school."

అంచేత భాషకున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని భాషా బోధనను ఎప్పటికప్పుడు మెరుగుపెట్టుకోవాలి. తెలుగు నేర్చుకోవడానికి సంబంధించి ఒక శాస్త్రీయ దృష్టి అవసరం. ఇందులో అభ్యసనం స్పష్టంగా ఉండాలి. నైపుణ్యాల గురించి నిర్దిష్టంగా పేర్కొనాలి. బోధనా సామగ్రి ఏమిటో పేర్కొనాలి. కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారి భాషా బోధకులు తమ జ్ఞానాన్ని పునర్నవీకరించుకొని శిక్షణను స్వీకరించాలి. నేర్చుకునే శక్తిలో పిల్లల మధ్య తేడాలుంటాయని బోధకుడు గుర్తించాలి. ఆ తేడాలను తగిన నివారణోపాయాలను చేపట్టాలి. విద్య అంటే శిశువు వ్యక్తిత్వం పరిపూర్ణంగా వికసించే ప్రక్రియ. ఈ ప్రక్రియలో బోధకుడు కీలక పాత్రధారి. అతను/ఆమె కేవలం జ్ఞానాన్ని అందించే వ్యక్తి మాత్రమే కాదు శిశువుకు ఉత్తేజకర శక్తికూడా.

ఔపచారిక బోధనా సన్నివేశాలలో ప్రాంతీయ సంస్కృతికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది. భాషద్వారా సంస్కృతి అంతరార్థాలను వర్తమాన కాల పరిస్థితిని అర్థం చేసుకోవడం జరిగింది. భాషాభివృద్ధికి మాధ్యమమై స్వాభిమానానికి సంకేతమైన పాఠాల ఎంపికకు ఆద్యత ఇవ్వబడింది. రచనాత్మకంగా భాషను సార్వత్రీకరణచేసే నేపథ్యంలో ఏకరూపకత ఎంచుకోబడింది. పాఠ్య వస్తువు వ్యాప్తి చూడడానికి పరిమితికి లోబడినట్లు అనిపించినా అందులో సామర్థ్యాలూ, మానవతా విలువలు అంతర్గతమై భాషా సాహిత్యాల అభ్యసనానికి దోహదమౌతుంది. విద్యను సార్వత్రీకరణం చేసే ప్రయత్నంలో అభ్యసనం మరియు బోధనల గుణాత్మకతను మౌల్యీకరణం చేయడం సదుద్దేశ పూర్వకమైంది. నిరంతర అభ్యసనా ప్రక్రియ మరియు వ్యక్తిత్వం వికాసానికి పూరకమైనది. విద్యార్థుల ఆవశ్యకత మరియు సామర్థ్యాలను ఆదరిస్తూ ప్రాంతీయ, సాంస్కృతిక పరంపరను లక్ష్యంగా ఉంచుకోవడం జరిగింది. వైజ్ఞానిక మరియు విద్యా పరిశోధనల ఆధారంగా జాతీయ విద్యా విధానం 2001 మరియు 2005 సంవత్సరాల పాఠ్యవస్తువుననుసరించి ప్రస్తుత పాఠ్యాంశ ప్రణాళికను పరిష్కరించి సిద్ధం చేయడం జరిగింది.

అభ్యసనం ఆహ్లాదకరంగా ఉండే విధంగా రూపొందించబడి ఆధునికతతోబాటు మూల సాహిత్యంలోని సొగసును నిలుపుకుంటూ శ్రేణీకృత అభ్యసనానికి అనువుగా తయారు చేయబడింది. పరిసరాలు మరియు నైసర్గిక విద్యా విలువలను సమర్థవంతంగా గ్రహించే విధంగా రూపొందించబడింది. అధ్యయనానికి పూరితమయ్యే మరియు రచనాత్మకమైన అనేక కార్యాచరణలతో అభ్యసనను దృఢపరచడం లక్ష్యంగా తీసుకోబడింది. సమాజంలో శాంతికి భంగం కలుగకుండా ఉండే విధంగా ఈ పాఠ్య వస్తు రచనలో విశేషమైన జాగరూకత వహించబడింది. కావ్య భాగాలతో క్రియాత్మక ఛందస్సు మరియు అలంకారాలను చక్కగా అర్థం చేసుకొనే విధంగా అవకాశం కల్పించబడింది. వివిధ రకాల కావ్యాలను పరిచయం చేస్తూ దానితో పాటు తెలుగు మరియు కన్నడ సాంస్కృతిక పురోగతి దశలు చేర్చబడ్డాయి. ప్రతి పాఠంలోనూ రాసినవారి పరిచయం, వారి ఆశయం, ఉద్దేశ్యం, అవసరమైన పూర్వాపర వివరణ, క్రొత్త పదాలకు అర్థాలు అనేక రకాల భాషా అభ్యాసాల ద్వారా నిర్దిష్ట పాఠ్యాంశాన్ని సమర్థవంతంగా గ్రహించడానికి అనుకూలంగా కూర్చబడింది. పద సంపదను అభివృద్ధి చేసే ఉద్దేశ్యంతో అర్థ సహిత పదాల పట్టిక వర్ణ క్రమంలో ఇవ్వబడింది. పరిసర మరియు నైతిక విలువల అవగాహనకై విశేష ప్రాధాన్యత ఇవ్వబడింది.

# పాఠ్యాంశ సామాన్య రూపురేఖలు

1. ప్రస్తుత పాఠ్యాంశాన్ని తయారు చేసేటప్పుడు రాష్ట్ర పాఠ్యాంశ ప్రణాళిక 2001-2002 మరియు ఎన్. సి. ఎఫ్. 2005 రెండింటిని గమనించడమైనది.
2. మూల కనిష్ఠ అభ్యసనా స్థాయి ఆధారిత సామర్థ్యాలను ప్రస్తుత ఎన్. సి. ఎఫ్. 2005 ఆధారంగా పరిష్కరించడమైనది.
3. పాఠ్యాంశాన్ని శిశు కేంద్రిత సామర్థ్యాధారిత, కార్యాచరణ, ఉత్సాహదాయక సన్నివేశాలను ఆధారం చేసుకొని రూపొందించడమైనది.
4. శిశువు ఇంటి భాషను, ప్రాంతీయ భాషను యథాతథంగా స్వీకరించడానికి అవకాశం కల్పించడమైనది.
5. శిశువు పాఠశాలలో గ్రహించిన జ్ఞానాన్ని నిజజీవితంలో అలవరచుకోవడానికి అవకాశం కల్పించడమైంది.
6. జాతీయ విలువల్ని జాతీయ భావ సమైక్యతకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశంలో అలవరచడమైంది.
7. సరళ శైలి నుండి సంక్లిష్ట శైలికి పాఠ్యాంశాలను కూర్చడమైనది.
8. పాఠ్యాంశంలోనే మౌల్యమాపనం, పాఠ్యాంశ విస్తృతి ఎంత ఉండాలో వివరించడమైనది.
9. అవధులను నిర్ణయించుకొని వాటికి తగినట్టుగా పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
10. వ్యావహారిక భాష నుండి దశలవారీగా గ్రాంథిక భాషకు శిశువునుగొనిపోయేలాగ పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
11. దేశం, సమాజం, వృత్తి అపేక్షిత, నిరీక్షిత విలువలను పిల్లల్లో పెంపొందించడానికి అవకాశం కల్పించడమైనది.
12. భాషాభివృద్ధితోపాటు భాషా కౌశల్యాలను సమర్థవంతంగా రూపొందించి అభ్యసన నిరీక్షిత ఫలితాంశాలను పరిగణనకు తీసికోవడమైనది.
13. విద్యా క్షేత్రంలోని నూతన పరిశోధనలు, ప్రయోగాలు మరియు సమీకరణ ఫలితాంశాలను అలవరుచుకోవడానికి అవకాశం కల్పించడమైనది.
14. భాషా విజ్ఞానం ఆధారంగా రూపొందించబడినప్పటికీ ప్రాంతీయ భాషా వైవిధ్యాన్ని పాటించడమైనది.
15. జాతీయ విద్యా విధానం 1986 లో సూచింపబడ్డ పిల్లల సర్వతోముఖ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన తత్వాలను ఆధారం చేసుకొని పాఠ్యాంశాన్ని తయారు చేయడమైనది.
16. నగర, గ్రామీణ విద్యలలోని హెచ్చుతగ్గుల్ని నివారించడానికి హెచ్చు ప్రాధాన్యం ఇవ్వబడింది. పిల్లల మనో వికాస భూమికకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వబడింది.
17. సమర్థవంతమైన అభ్యసనంలో కార్యాచరణం మరియు తదితర సమగ్ర విధానాలను అలవరచుకోవడానికి అవకాశం కల్పించడమైనది.

# తెలుగు భాషాధ్యయనం

## 8వ తరగతి నుండి 10 వ తరగతి వరకు

## వివరాలు మరియు అవధుల పంపకం

### ప్రథమ భాష – తెలుగు

సూచన :- ప్రథమ భాషకు వారానికి 45 నిముషాల ప్రకారం 6అవధులు సంవత్సరానికి 210 అవధులు.

అవధుల పంపకం

| విషయం | అవధులు |
|---|---|
| గద్య, పద్య, వ్యాకరణం, ఛందస్సు అలంకారాలకు | 150 |
| లేఖారచన మరియు వ్యాసరచన | 35 |
| పరిహార బోధన, పరీక్షలు | 25 |
| మొత్తం | 210 |

పరిహార బోధన, అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థుల దృష్ట్యా అనివార్యమైనది గనుక ప్రతి పాఠ్య బోధనానంతరం మౌల్యమాపనం చేసి దోషనివారణకై సూత్ర క్రమాన్ని అనుసరించడమైంది.

**పరీక్షలు: –** 8 మరియు 9వ తరగతులకు సెమిస్టర్ పద్ధతికి అనుగుణంగా పాఠ్య వస్తువు మరియు పరీక్షా విధానం రూపొందించబడింది. 10వ తరగతికి వార్షిక పరీక్షా పద్ధతి ఉంది కాబట్టి తదనుగుణంగా పాఠ్యవస్తువు మరియు పరీక్షా పద్ధతి రూపొందించబడింది.

8 మరియు 9వ తరగతులకు సెమిస్టర్ ముందు ఒక చిన్న పరీక్షను నిర్వహించడం తప్పని సరి. 10వ తరగతికి 4 చిన్న పరీక్షలు, అర్ధ వార్షిక పరీక్ష మరియు పూర్వ సిద్ధతా పరీక్షతప్పని సరి.

**మార్కులు (అంకములు) : –** 8 మరియు 9వ తరగతులకు లిఖిత పరీక్షల మౌల్యమాపకానికి 40 మార్కులు, మౌఖిక మౌల్య మాపకానికి 10 మార్కులను ప్రతి సెమిస్టర్‌లోను కేటాయించడమైనది. 10వ తరగతికి వార్షిక పరీక్ష కనుక ప్రథమ భాష తెలుగుకు 125 మార్కులు కేటాయించబడింది. 8 మరియు 9వ తరగతులకు పరీక్షావధి గరిష్టం 90 నిముషాలు, 10వ తరగతికి ప్రథమ భాషకు 180 నిముషాలు అంటే 3 గంటల కాలావధి గల ప్రశ్న పత్రం ఇవ్వబడుతుంది.

# ప్రథమ భాష – తెలుగు

# 8వ తరగతి

**వారానికి 6 పీరియడ్లు ప్రకారం సంవత్సరానికి మొత్తం 210 పీరియడ్లు**

**గద్యభాగం**

**వివిధ గ్రంథాల నుండి ఎన్నుకోబడ్డ కనిష్టం 8 నుండి గరిష్టం 10 గద్య పాఠాలు ఉండాలి**

**సూచనలు: –** జిల్లా ప్రజలు, లింగసమానత్వం, ప్రాంతీయత, శైలీ వైవిధ్యతను లోగొన్నట్లుగా గద్యభాగంలో సుమారు 70 పుటలు ఉండాలి.

వివిధ సాహిత్యాంశములు :– కథలు, వర్ణనలు, నాటక సంభాషణలు, సరళ వ్యాసాలు, వ్యక్తుల చిత్రాలు, జీవన చరిత్రలు, విహార యాత్రలు, జానపదం, పరిసరాలు, కళల పరిచయం, ప్రాచీన సాహిత్య పరిచయం, పత్రలేఖనం.

పద్యభాగం

పద్యభాగం సుమారు 250 పాదాలు కలిగి కనిష్టం 8 –గరిష్టం 10 పద్య పాఠాలు ఉండాలి.

| | |
|---|---|
| ఆధునిక కవిత్వం | 100 పాదాలు |
| మధ్య యుగంలోని కవిత్వం | 50 పాదాలు |
| ప్రాచీన కవిత్వం | 50 పాదాలు |
| శతక పద్యాలు | 50 పాదాలు |
| మొత్తం | 250 పాదాలు |

సూచనలు : –

1. అన్ని ప్రాంతాల కవులకు ప్రాధాన్యం ఇవ్వాలి.
2. మధ్య యుగానికి, ఆధునిక యుగానికి ప్రాధాన్యం ఇవ్వాలి.
3. గద్య పద్య పాఠాలు సమానంగా ఉండాలి.

**కంఠస్థ పద్యాలు : –**

మొత్తం 48 పాదాలు ఉండాలి.

| | |
|---|---|
| మధ్య యుగానికి చెందిన శతక పద్యాలు | 32 పాదాలు |
| ఆధునిక కవిత్వం | 16 పాదాలు |
| మొత్తం | 48 పాదాలు |

**రచనలు**

మొత్తం 40 పీరియడ్లు

భాషాభ్యాసాన్ని కార్యాచరణంలో సూచించాలి

**1. వ్యాసం**

స్వరూపం, లక్ష్యం, వ్యాస రచనా విధానాలు

సామాన్య విషయాలను గురించిన వ్యాసాలు

(పరిసరాలు, మాధ్యమాలు, పారిశుధ్యం, ప్రకృతి వైపరీత్యం)

**2. లేఖా రచన**

స్వరూపం, – సామాన్య రూపాలు – విధాలు

వ్యక్తి గత లేఖలు:

1. బంధుమిత్రులకు లేఖ
2. సెలవు చీటి

3. పద్యాల భావార్థం

   ఎంపిక చేయబడ్డ పాఠాలలోని పద్యాలు

   పాఠ్యేతర పద్య భాగాల పరిచయం

4. సామెతల వివరణ

   1. జనప్రియ సామెతలు

   2. జాతీయాలు, నానుడుల ప్రయోగం

**వర్ణనలు:–**

విహార యాత్రలు, అనుభవాలు, సందర్శనా స్థలాలు

సృజనాత్మకత, సొంత వాక్య రచనలు

చిన్న కథలు, కవితలు, వ్యాస రచన

**వ్యాకరణం:–**

1. వర్ణమాల

   వర్ణమాలలోని అచ్చులు, హల్లులు, హ్రస్వ, దీర్ఘాక్షరాల బేధాల పరిచయం, గుణింతాల పరిచయం

2. ద్విత్వ, సంయుక్తాక్షరాల పరిచయం

3. తెలుగు సంధుల పరిచయం

**4. తెలుగు – సంస్కృత పదాలు:–**

దేశ్య – అన్య దేశ పదాలు

నామ వాచక పదాలు

లింగ – వచన – సర్వనామాలు

**5. విభక్తి - ప్రత్యయాలు**

విభక్తులు - ప్రత్యయాలు

వాక్య రచన - వాక్య బేధాలు

**6. ఛందస్సు:-**

ఛందస్సు స్వరూపం - పరిచయం

మాత్రా గణాలు - యతిప్రాసలు

మాత్రా ఛందస్సు పరిచయం

కంద పద్యం, ద్విపద.

అలంకారాలు:-

అలంకారాల పరిచయం

శబ్దాలంకారం - అర్థాలంకారం

ఉపమాలంకారం

**ఉదాహరణలు**

పాఠ్య పుస్తకం చివర అకారాది క్రమములో అర్థ సహిత పదాలు సుమారు 150.

# ప్రథమ భాష – తెలుగు

# 8వ తరగతి

# ప్రథమ భాష – తెలుగు

# 8వ తరగతి

## పాఠ్యాంశ సామాన్య రూపురేఖలు

1. ప్రస్తుత పాఠ్యాంశాన్ని తయారు చేసేటప్పుడు రాష్ట్ర పాఠ్యాంశ ప్రణాళిక 2001-2002 మరియు ఎన్. సి. ఎఫ్. 2005 రెండింటిని గమనించడమైనది.
2. మూల కనిష్ఠ అభ్యసనా స్థాయి ఆధారిత సామర్థ్యాలను ప్రస్తుత ఎన్. సి. ఎఫ్. 2005 ఆధారంగా పరిష్కరించడమైనది.
3. పాఠ్యాంశాన్ని శిశు కేంద్రిత సామర్థ్యాధారిత, కార్యాచరణ ఉత్సాహదాయక సన్నివేశాలను ఆధారం చేసుకొని రూపొందించడమైనది.
4. శిశువు ఇంటి భాషను, ప్రాంతీయ భాషను యథాతదంగా స్వీకరించడానికి అవకాశం కల్పించడమైనది.
5. శిశువు పాఠశాలలో గ్రహించిన జ్ఞానాన్ని నిజజీవితంలో అలవరచుకోవడానికి అవకాశం కల్పించడమైంది.
6. జాతీయ విలువల్ని జాతీయ భావ సమైక్యతకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశంలో అలవరచడమైంది.
7. సరళ శైలి నుండి సంక్లిష్ట శైలికి పాఠ్యాంశాలను కూర్చడమైనది.
8. పాఠ్యాంశంలోనే మౌల్యమాపనం, పాఠ్యాంశ్య విస్తృతి ఎంత ఉండాలో వివరించడమైనది.
9. అవధులను నిర్ణయించుకొని వాటికి తగినట్టుగా పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
10. వ్యావహారిక భాష నుండి దశలవారిగా గ్రాంథిక భాషకు శిశువునుగొనిపోయేలాగ పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
11. దేశం, సమాజం, వృత్తి అపేక్షిత, నిరీక్షిత విలువలను పిల్లల్లో పెంపొందించడానికి అవకాశం కల్పించడమైనది.
12. భాషాభివృద్ధితోపాటు భాషా కౌశల్యాలను సమర్థవంతంగా రూపొందించి అభ్యసన నిరీక్షిత ఫలితాంశాలను పరిగణనకు తీసికోవడమైనది.
13. విద్యా క్షేత్రంలోని నూతన పరిశోధనలు, ప్రయోగాలు మరియు సమీకరణ ఫలితాంశాలను అలవరుచుకోవడానికి అవకాశం కల్పించడమైనది.
14. భాషా విజ్ఞానం ఆధారంగా రూపొందించబడినప్పటికీ ప్రాంతీయ భాషా వైవిధ్యాన్ని పాటించడమైనది.
15. జాతీయ విద్యా విధానం 1986 లో సూచింపబడ్డ పిల్లల సర్వతోముఖ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన తత్వాలను ఆధారం చేసుకొని పాఠ్యాంశాన్ని తయారు చేయడమైనది.
16. నగర, గ్రామీణ విద్యలలోని హెచ్చుతగ్గుల్ని నివారించడానికి హెచ్చు ప్రాధాన్యం ఇవ్వబడింది. పిల్లల మనో వికాస భూమికకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వబడినది.
17. సమర్థవంతమైన అభ్యసనంలో కార్యాచరణం మరియు తదితర సమగ్ర విధానాలను అలవరుచుకోవడానికి అవకాశం కల్పించడమైంది.

# ప్రథమ భాష – తెలుగు , 8వ తరగతి
## పద్య భాగం

| | బోధనాంశం / సామర్థ్యం | బోధనావశ్యకత / ఉద్దేశం | బోధనా పరిధి / వ్యాప్తి | బోధనా పద్ధతి | కార్యాచరణం/ మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | ఆధునిక యుగంలో వచ్చిన భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం, దళితవాద, స్త్రీవాద కవిత్వాల నుండి ప్రసిద్ధమైన కవుల రచనలను రెండింటిని పాఠాలుగా ఎంపిక చేయాలి. | ఆధునిక కాలంలో వచ్చిన వివిధ కవితా ప్రక్రియలను గూర్చి విద్యార్థులకు తెలియజేయడం. ఆధునిక యుగంలోని కవులను గూర్చి పరిచయం చేయడం. | 1) ఒక్కొక్క పాఠం 15 నుండి 20 పంక్తులుండాలి. లేదా 2 నుంచి 3 పేజీల వరకు ఉండవచ్చును. పరిధిలో ఉండే కవితలనే ఎంపిక చేయాలి. | 1) పాఠానికి సంబంధించిన కవి కాలాదులను, ఆ కవి రచించిన ఇతర రచనలను, బిరుదులను ఆధునిక యుగంలో ఆ కవికి గల స్థానం, ఆ పాఠం ఏ విధమైన కవితా పద్ధతికి సంబంధించినది మొదలైన విషయాలను వివరించాలి. | 1) వచన కవితలను ఎలా చదవాలో విద్యార్థులకు తెలియజెప్పాలి. ఆధునిక కాలంలో వచ్చిన వివిధ ప్రక్రియలను గూర్చి తెలియజేసి ప్రముఖుల రచనలను గూర్చి వివరించమని విద్యార్థులకు సూచనలివ్వాలి. |
| 2. | ఆధునిక యుగంలో వచ్చిన పద్య కావ్యాలనుండి రెండు పాఠాలను ఎంపిక చేయాలి. వీటిలో కన్నడం నుంచి తెలుగులోనికి అనువదించబడిన కావ్యాల నుండి కూడ గ్రహించినవి ఉండవచ్చు. | ఆధునికకాలంలో వచన కవితలతో పాటు పద్య సాహిత్యం కూడా విస్తారంగా వెలువడింది. ఈ పద్యకావ్యాల గురించి కూడా విద్యార్థులు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉంది. కాబట్టి అలాంటి పద్య కావ్యాలలోని ఘట్టాలు కూడా పాఠాలుగా ఎంపిక చేయాలి. | 2) ఒక్కొక్క పాఠంలో విషయాన్ని బట్టి 8 నుండి 10 పద్యాల వరకు ఉండవచ్చు. వీలైనంత సులభశైలిలో వుండే వాటిని పాఠ్యాంశాలుగా ఎంపిక చేయాలి. | 2) ప్రాచీన కాలంలోని పద్య కావ్యాలతో పాటు ఆధునిక కాలంలోని పద్య కావ్యాలను కూడా విద్యార్థులకు తెలియబర్చి ప్రముఖ ఆధునిక పద్య కవులను గూర్చి పరిచయం చేయాలి. వారి కావ్యాలను, రచనా పద్ధతులను కూడా వివరించాలి. | 2) పద్యాన్ని చదివే తీరును విద్యార్థులకు నేర్పాలి. ప్రాచీన, ఆధునిక పద్య కావ్యాలకు గల తారతమ్యాన్ని వివరించి చెప్పాలి. పాఠంతో పాటు కవి రచించిన ఇతర కావ్య ఘట్టాలను, కావ్యాలను కూడా చదవమని విద్యార్థులకు చెప్పాలి. విద్యార్థులతో కవితలు చదివించాలి. |
| 3. | మధ్యయుగంలోని ప్రసిద్ధ కవుల రచనలలోని ఘట్టాలను ఎంపికచేసి రెండు పాఠాలు నిర్ణయించాలి. | మధ్య యుగంలోని కవులు, శ్రీనాథుడు, పోతన, మొదలైన వారి కావ్యాలను గురించి తెలుసు కోవటం కూడా విద్యార్థులకు అవసరం. అందువల్ల ఈ | 3) పద్య కావ్యాలలోని ఉత్తమ ఘట్టాల నుండి 8 నుండి 10 పద్యాల వరకు ఎంపికచేసి సులభశైలిలో ఉండేవాటిని నిర్ణయించాలి. | 3) మధ్యయుగంలోని కవుల పద్య రచన అటు ప్రాచీన కవులకు, ఇటు ప్రబంధ కవులకు మధ్యస్థంగా ఉంటుంది. రచనా పద్ధతిని విద్యార్థులకు వివరించి వాటిపట్ల | 3) పోతన, శ్రీనాథుడు మొదలైన మధ్యయుగ కవుల రచనలను విద్యార్థుల చేత చదివించాలి. వారి ఉచ్చారణలోని స్పష్టతను పర్యవేక్షించాలి. |

| | బోధనాంశం / సామర్థ్యం | బోధనావశ్యకత / ఉద్దేశం | బోధనా పరిధి / వ్యాప్తి | బోధనా పద్ధతి | కార్యాచరణం మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 4. | ప్రబంధయుగంలోని అష్టదిగ్గజ కవుల రచనలలోని రెండు ఘట్టాలను రెండు పాఠాలుగా ఎంపికచేయాలి. ఇందులో పెద్దన, తిమ్మన, ధూర్జటి, రామరాజ భూషనుడు, పింగళి సూరన, తెనాలి రామలింగడు మొదలయిన కవుల రచనలు ఉంటాయి. | యుగానికి సంబంధించిన రచనలు అవసరమవుతాయి. తెలుగు సాహిత్యానికి ప్రబంధ యుగాన్ని స్వర్ణయుగంగా చెప్పడం జరిగింది. కాబట్టి ఆ యుగంలోని ప్రసిద్ధ కవుల రచనలను గూర్చి తెలుసుకోవడం విద్యార్థులకు అత్యంత ఆవశ్యకం. వారి రచనా తీరు కూడా మహోకృష్టంగా ఉంటుంది. విద్యార్థులు ఆ రచనా విధానాన్ని గుర్తించడం అవసరం. | 4) ఏవేని రెండు ప్రబంధాల నుండి రెండు ప్రధాన ఘట్టాలను రెండు పాఠాలుగా ఎంపికచేయాలి. ఒక్కొక్క పాఠం 8 నుండి 10 పద్యాల వరకు ఉండవచ్చు. | ఆసక్తిని పెంపొందించాలి.<br><br>4) అష్టాదశ వర్ణనలతో కూడిన ప్రబంధ రచనా పద్ధతులను గూర్చి విద్యార్థులకు వివరించడం ప్రధానం. అష్టదిగ్గజ కవుల ప్రబంధాలను, కృష్ణ దేవరాయుల సాహిత్యపోషణను విద్యార్థులకు తెలియజేయాలి. | 4) శ్రీ కృష్ణ దేవరాయుల ఆముక్తమాల్యదతో పాటు ఇతర ప్రబంధ కవుల ప్రబంధాలను గురించి తెలుసుకొమ్మని విద్యార్థులకు సూచించాలి. ప్రబంధ కవుల భాషా పటుత్వాన్ని విద్యార్థులు గ్రహించేటట్లు చూడాలి. |
| 5. | తెలుగులోని శతకాల నుండి 8 పద్యాలను ఎంపికచేయాలి. ఈ 8 పద్యాలు వివిధ శతకాలకు సంబంధించినవిగా ఉంటాయి. ముఖ్యంగా వేమన, సుమతి, భాస్కర, దాశరథి, నీతి శతకం మొదలయినవాటి నుంచి గ్రహించాలి. | తెలుగు సాహిత్యంలో శతకవాఙ్మయం ఒక ప్రత్యేక ప్రతిపత్తిని కలిగి ఉంది. వివిధ విషయాలకు సంబంధించి శతక రచయితలు అనేక శతకాలు రాశారు. ఆ శతకాలను గూర్చి తెలుసుకోవడం కూడా విద్యార్థులకు ఎంతో అవసరం. భక్తి జ్ఞాన, నీతి, వైరాగ్య, శృంగార విషయాలకు సంబంధించిన శతకాలు చదవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్‌లో ఉత్తమ నడవడికను అలవర్చుకోవడానికి ఇవి దోహద పడుతాయి. | 5) వేమన, బద్దెన, కంచెర్ల గోపన్న, ఏనుగు లక్ష్మణ కవి, మారద వెంకయ్య మొదలైన వారి శతకాలలోని 8 పద్యాలను పాఠంగా ఎంపిక చేయాలి. ఈ పద్యాలు సరళశైలిలో ఉండాలి. | 5) తెలుగు భాషలో మకుటం కలిగిన పద్యాలతో కూడిన శతకాలు కోకొల్లలు. ఆ పద్యాలను చదివే తీరును అధ్యాపకులు విద్యార్థులకు నేర్పించాలి. ఆ పద్యాలలోని భావాలను విద్యార్థులకు తెలియజేసి వాటిని తమ జీవితాలలో అలవర్చుకొమ్మని సూచించాలి. | 5) పాఠంలోని పద్యాలే గాకుండా ఆ శతకాలలోని ఇతర పద్యాలను కూడా చదవమని విద్యార్థులకు చెప్పాలి. శతక పద్యాలు కంఠస్థం చేసి అప్పుడప్పుడు తరగతిలో చెప్పమని విద్యార్థులకు చెప్పాలి. వాటిలోని నైతిక విషయాల గురించి విద్యార్థులు గ్రహించారా లేదా ప్రశ్నించి గమనించాలి. |

| | బోధనాంశం / సామర్థ్యం | బోధనావశ్యకత / ఉద్దేశం | బోధనా పరిధి / వ్యాప్తి | బోధనా పద్ధతి | కార్యాచరణం మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 6. | ప్రాచీన ద్విపద కావ్యంలోని ఏదైనా ఒక ఘట్టాన్ని పాఠంగా ఎంపిక చేయాలి. | 6) ప్రాచీన సాహిత్యంలో ద్విపద వాఙ్మయానికి ప్రత్యేక స్థానం ఉంది. రంగనాథ రామాయణం మొదలు కొని అనేక ద్విపద కావ్యాలు వెలువడ్డాయి. ఆ కావ్యాలను గురించిన పరిచయం కూడా విద్యార్థులకు అవసరం. | 6) ప్రసిద్ధ ద్విపద కావ్యాలైన రంగనాథ రామాయణం, బసవ పురాణం, పల్నాటి వీర చరిత్ర మొదలైన వాటిలోని ఏదైన ఒక ఘట్టాన్ని 2 లేక 3 పేజీలు ఎంపిక చేయాలి. | 6) ద్విపద కావ్యాలను చదివే తీరును విద్యార్థులకు తెలియచెప్పి ఇతర కావ్యాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించాలి. | 6) తెలుగులోని ద్విపద కావ్యాల గురించి విద్యార్థులకు తెలియజెప్పి వాటిని గురించి తెలుసుకొమ్మని సూచించాలి. |
| 7 | ప్రాచీన యుగంలోని నన్నయ, తిక్కన, ఎఱ్ఱన రచనలలోని ఏవైనా 2 ఘట్టాలను 1, 2 పాఠాలుగా ఎంపిక చేయాలి. | 7) ప్రాచీన కవుల పద్య రచనా విధానాన్ని విద్యార్థులకు వివరించడం, వారి రచనలను గురించి తెలియజేయడం ప్రధానాంశాలు. | 7) ఒక్కొక్క పాఠంలో 8 నుండి 10 పద్యాలు ఉండాలి. కవిత్రయ భారతంలోని భాగాలను ఎంపిక చేయాలి. | 7) నన్నయ, తిక్కన, ఎఱ్ఱన రచనలను వారి కాలము, బిరుదులు, మొదలైన అంశాలను విద్యార్థులకు తెలియజేసి ప్రాచీన సాహిత్యం పట్ల విద్యార్థులకు అభిరుచిని, ఆసక్తిని పెంపొందించాలి. పద్యాన్ని చక్కగా అర్థవంతంగా చదివేటట్లు విద్యార్థులను తీర్చిదిద్దాలి. | 7) కవిత్రయ భారతాన్ని చదువమని విద్యార్థులను ప్రేరేపించాలి. పద్య రచనా విధానాన్ని భాషా పద్ధతిని విద్యార్థులు గమనించేటట్లు చేయాలి. వారి ఉచ్చారణలో స్పష్టతను గుర్తించాలి. |

# ప్రథమ భాష – తెలుగు , 8వ తరగతి
## గద్య భాగం

| | బోధనాంశం / సామర్థ్యం | బోధనావశ్యకత / ఉద్దేశం | బోధనా పరిధి / వ్యాప్తి | బోధనా పద్ధతి | కార్యాచరణం మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | నీతి కథలు, అంటే పౌరాణిక, చారిత్రక, సామాజిక, హితోపదేశ, జాతక కథలలో ఏదైనా ఒక పాఠంగా ఉంచాలి. | నీతి కథలు విద్యార్థుల మనో వికాసానికి, సత్ ప్రవర్తనను అలవర్చు కోవడానికి ఉపయోగ పడతాయి. | | | |
| 2. | హాస్య రచనలు అంటే నవ్వును పుట్టించే రచనలు లేదా కథలను ఒక పాఠంగా ఉంచాలి. | మానసిక ఆనందాన్ని కలిగించ డంతో పాటు ఛలోక్తులను పలకడానికి ఈ రచనలు ఉపయోగపడతాయి. | | | |
| 3. | మహా పురుషుల కథలు అంటే తెలుగు, కన్నడ భాషలలో ప్రసిద్ధులైన కవులు, రచయితలు. కన్నడ, ఆంధ్ర రాష్ట్రాలతో పాటు భారతదేశంలోని మహనీయులు, శాస్త్రజ్ఞులు, సాహసవంతులు పరిశోధకులు, మొదలయిన వారికి సంబంధించిన ఒక పాఠం ఉంచాలి. | మహాపురుషుల కథలను చదవడం, వినడం ద్వారా ఉత్తమ స్ఫూర్తి కలిగి తాము కూడా గొప్ప పేరును తెచ్చుకోవాలని ప్రయత్నం చేస్తారు. | ప్రతి పాఠం 4 లేక 5 పేజీలకు మించకుండా సులభశైలిలో ఆసక్తి కరంగా ఉండాలి. | కథలను, వ్యాసాలను బోధించే టప్పుడు ఆ కథలలోని, వ్యాసాలలో ఉండే అంశాలు విద్యార్థుల మనస్సులలో స్థిరంగా ఉంచేటట్లు చెప్పాలి.<br>చిన్న నాటికలుగా విద్యార్థులతో ప్రదర్శింపజేయవచ్చు. | పాఠంలోని కథలను ఇతర విషయాలను చెప్పడంతో పాటు అదే విధమైన కథలను, రచనలను చదవమని విద్యార్థులకు సూచించడం, క్రీడాకారుల, జాతీయ నాయకుల, మహాపురుషుల చిత్రాలను సేకరించమని ప్రోత్సహించడం. |

| | బోధనాంశం / సామర్థ్యం | బోధనావశ్యకత / ఉద్దేశం | బోధనా పరిధి /వ్యాప్తి | బోధనా పద్ధతి | కార్యాచరణం మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 4. | కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ వృత్తులు, కుటీర పరిశ్రమలు, భారీ పరిశ్రమలు, భారీ ఉత్పాదన కేంద్రాలు మొదలైన వాటిని గురించి ఒక పాఠం | వివిధ పరిశ్రమల గురించి అవగాహన విద్యార్థులకు కలిగించడం, జాతీయ అంతర్జాతీయ పరిశ్రమల ఎగుమతి, దిగుమతులకు సంబంధించిన వివరాలను తెలియజేయడం. | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే |
| 5. | జాతీయ, అంతర్జాతీయ క్రీడలు, క్రీడాకారులకు సంబంధించిన ఒక పాఠం. | ఆరోగ్యానికి క్రీడల అవసరాన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను గురించి తెలియజేయడం. | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే |
| 6. | పరిసరాలకు సంబంధించి నదులు, పర్వతాలు, అరణ్యాలు, వన్య ప్రాణులు, మొదలైన వాటికి సంబంధించి ఒక పాఠం. | పరిసర పరిరక్షణ అవగాహనను విద్యార్థులలో కలుగజేయడం. వన్య ప్రాణులు, ఇతర జంతువుల గురించిన వివరాలు తెల్పటం. | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే |
| 7. | ఆధునిక విజ్ఞానం, శాస్త్రీయ పరిజ్ఞానం, సాంకేతిక ప్రగతికి సంబంధించి ఒక పాఠం. | విద్యార్థులకు ఆధునిక, శాస్త్ర సాంకేతిక విషయాల గురించి తెలియజేయడం. గొప్ప గొప్ప శాస్త్రజ్ఞుల సాధనలు గూర్చి వివరించడం. | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే |
| 8. | స్వీయ చరిత్రలు, ప్రకృతి వర్ణనలు మొదలైన విషయాలకు సంబంధించి ఒక పాఠం. | మహాపురుషుల స్వీయ చరిత్రలు విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటాయి. | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే |
| 9. | లేఖలు అంటే సాధారణ లేఖలు, అధికారిక లేఖలు, వ్యాపార సంబంధ లేఖలు మొదలయిన వాటిని గురించి ఒక పాఠం. | వివిధ రకాల లేఖలను అధ్యయనం చేయడం ద్వారా విద్యార్థులలో లేఖలు వ్రాసే జ్ఞానాన్ని పెంపొందించడం. | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే |

| | బోధనాంశం / సామర్థ్యం | బోధనావశ్యకత / ఉద్దేశం | బోధనా పరిధి / వ్యాప్తి | బోధనా పద్ధతి | కార్యాచరణం మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 10. | సాంఘిక సమస్యలు అంటే నిరక్షరాస్యత, నిరుద్యోగం, జనాభా, మద్యపానం, వరకట్నం మొదలైన విషయాలకు సంబంధించి ఒక పాఠం. | సంఘంలోని వివిధ సమస్యలను గూర్చి విద్యార్థులకు తెలపటం ద్వారా వారిలో సాంఘిక సమస్యల అవగాహనను కలిగించటం. ఆ సమస్యలను రూపుమాపటానికి వారిలో స్ఫూర్తిని కల్గించడం. | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే |
| 11. | సాంస్కృతిక సమాచారాలు, అంటే భారతీయ సంస్కృతి, లలిత కళలు, జానపదకళలు, సమాజసేవ, విశ్వమానవత, వ్యక్తివిశ్వాసం మొదలైన విషయాలకు సంబంధించి ఒక పాఠం. | విద్యార్థులకు భారతీయ సంస్కృతి, ఆచారాలు కళల పట్ల ఆసక్తిని పెంపొందించడం. | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే | పైన చెప్పినట్టుగానే |

# ప్రథమ భాష – తెలుగు

# 8వ తరగతి

# వ్యాకరణం

| | | |
|---|---|---|
| తెలుగు సంధులు | : | అకార, ఇకార, ఉకార సంధులు, ద్విరుక్తటకారాదేశ సంధి, త్రిక సంధి, ఆమ్రేడిత సంధులు |
| సంస్కృత సంధులు | : | సవర్ణదీర్ఘ సంధి, యణాదేశ సంధి |
| సమాసాలు | : | ద్వంద్వ, ద్విగు, కర్మధారయ సమాసాలు |
| ఛందస్సు | : | వృత్తాలు, ఉత్పలమాల, చంపకమాల, శార్దూలం, మత్తేభం |

# ప్రథమ భాష – తెలుగు

# 9వ తరగతి

# ప్రథమ భాష – తెలుగు

# 9వ తరగతి

## పాఠ్యాంశ సామాన్య రూపురేఖలు

1. ప్రస్తుత పాఠ్యాంశాన్ని తయారు చేసేటప్పుడు రాష్ట్ర పాఠ్యాంశ ప్రణాళిక 2001–2002 మరియు ఎన్. సి. ఎఫ్. 2005 రెండింటిని గమనించడమైనది.
2. మూల కనిష్ఠ అభ్యసనా స్థాయి ఆధారిత సామర్థ్యాలను ప్రస్తుత ఎన్. సి. ఎఫ్. 2005 ఆధారంగా పరిష్కరించడమైనది.
3. పాఠ్యాంశాన్ని శిశు కేంద్రిత సామర్థ్యాధారిత, కార్యాచరణ ఉత్సాహదాయక సన్నివేశాలను ఆధారం చేసుకొని రూపొందించడమైనది.
4. శిశువు ఇంటి భాషను, ప్రాంతీయ భాషను యథాతథంగా స్వీకరించడానికి అవకాశం కల్పించడమైనది.
5. శిశువు పాఠశాలలో గ్రహించిన జ్ఞానాన్ని నిజజీవితంలో అలవరచుకోవడానికి అవకాశం కల్పించడమైంది.
6. జాతీయ విలువల్ని జాతీయ భావ సమైక్యతకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశంలో అలవరచడమైంది.
7. సరళ శైలి నుండి సంక్లిష్ట శైలికి పాఠ్యాంశాలను కూర్చడమైనది.
8. పాఠ్యాంశంలోనే మౌల్యమాపనం, పాఠ్యాంశ్య విస్తృతి ఎంత ఉండాలో వివరించడమైనది.
9. అవధులను నిర్ణయించుకొని వాటికి తగినట్టుగా పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
10. వ్యావహారిక భాష నుండి దశలవారిగా గ్రాంథిక భాషకు శిశువునుగొనిపోయేలాగ పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
11. దేశం, సమాజం, వృత్తి అపేక్షిత, నిరీక్షిత విలువలను పిల్లల్లో పెంపొందించడానికి అవకాశం కల్పించడమైనది.
12. భాషాభివృద్ధితోపాటు భాషా కౌశల్యాలను సమర్థవంతంగా రూపొందించి అభ్యసన నిరీక్షిత ఫలితాంశాలను పరిగణనకు తీసికోవడమైనది.
13. విద్యా క్షేత్రంలోని నూతన పరిశోధనలు, ప్రయోగాలు మరియు సమీకరణ ఫలితాంశాలను అలవరుచుకోవడానికి అవకాశం కల్పించడమైనది.
14. భాషా విజ్ఞానం ఆధారంగా రూపొందించబడినప్పటికీ ప్రాంతీయ భాషా వైవిధ్యాన్ని పాటించడమైనది.
15. జాతీయ విద్యా విధానం 1986 లో సూచింపబడ్డ పిల్లల సర్వతోముఖ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన తత్వాలను ఆధారం చేసుకొని పాఠ్యాంశాన్ని తయారు చేయడమైంది.
16. నగర, గ్రామీణ విద్యలలోని హెచ్చుతగ్గుల్ని నివారించడానికి హెచ్చు ప్రాధాన్యం ఇవ్వబడింది. పిల్లల మనో వికాస భూమికకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వబడినది.
17. సమర్థవంతమైన అభ్యసనంలో కార్యాచరణం మరియు తదితర సమగ్ర విధానాలను అలవరచుకోవడానికి అవకాశం కల్పించడమైనది.

# ప్రథమ భాష – తెలుగు

# 9వ తరగతి

**వారానికి 6 పీరియడ్లు, సంవత్సరానికి మొత్తం 210 పీరియడ్లు**

## గద్య భాగం

**సూచన:–** 8వ తరగతి కంటే క్లిష్ట స్థాయిని కొంత పెంచుతూ ఉన్నత శైలిలో ఉండేటట్లు చూడాలి. గద్యభాగం 8వ తరగతి కంటే సుమారు 10 పుటలు ఎక్కువగా ఉండాలి. ప్రతి పాఠం 3 లేక 4 పుటలు ఉండవచ్చును. గద్య పాఠాలు కనీసం 8 నుండి 10 ఉండాలి. ప్రౌఢ విషయాలతో పాటు వైవిధ్యమయ శైలి, స్త్రీ –పురుష ప్రాంతీయ సమానతలతో సాహిత్య ప్రక్రియ దశలను, నేటి విద్యావిధానాలను లోగొనేటట్లుగా పాఠాలు ఉండాలి. ప్రాచీన కాలానికి సంబంధించి 4 పుటలకు మించకుండా పాఠాలు ఉండాలి. గద్య భాగం పూర్తి సుమారు 80 పుటలకు మించకుండా ఉండవచ్చును. పాఠాల వివరణ, వర్ణన, వ్యాసం, లేఖలు, విహార యాత్రలు, హాస్య సాహిత్యం, విజ్ఞాన సాహిత్యం, జీవన చరిత్రలు మొదలయినవి చారిత్రక విలువలతో కూడి ఉండాలి. గద్యభాగం వైవిధ్యంతో కూడి ఉండాలి.

## పద్యభాగం

పద్యభాగం సుమారు 300 పాదాలు కలిగి 8 నుండి 10 పాఠాల వరకు ఉండవచ్చును.

| | |
|---|---|
| ప్రాచీన సాహిత్యం సుమారు (వృత్తాలు, కందం) | 100 పాదాలు |
| మధ్య యుగకావ్యాలు (ద్విపద, కీర్తనలు) | 80 పాదాలు |
| ఆధునికయుగ కావ్యాలు | 80 పాదాలు |
| శతక పద్యాలు | 40 పాదాలు |
| మొత్తం | 300 పాదాలు |

సూచనలు: –

1. పాఠ్యాంశాల ఎంపికలో అన్ని ప్రాంతాల కవులకు ప్రాధాన్యం ఇవ్వాలి.
2. ప్రాచీన, మధ్యయుగ, ఆధునిక కవిత్వానికి సమాన ప్రాధాన్యం ఇవ్వాలి.
3. గద్య పాఠాలు, పద్య పాఠాలు సమాన సంఖ్యలో ఉండాలి.
4. పద్యభాగంలో ఆధునిక కవితలకు చెందిన భావ, అభ్యుదయ, విప్లవ, దళిత, స్త్రీ వాదాలకు చెందిన కవితలను చేర్చాలి.
5. మధ్యయుగ కవిత్వంలో (ఛందస్సును) దృష్టిలో ఉంచుకొని వచన, ద్విపద, రగడలు, కీర్తనలు, క్రమ పద్ధతి ననుసరించి ఉండాలి.
6. కంఠస్థ పద్యాలు మొత్తం 60 పాదాలు.

| | |
|---|---|
| ఆధునిక యుగానివి సుమారు | 28 పాదాలు |
| మధ్య యుగానివి | 20 పాదాలు |
| ప్రాచీన యుగానివి | 12 పాదాలు |
| మొత్తం | 60 పాదాలు |

**సూచన:**

కంఠస్థ పద్యాలు నీతి ప్రభోదకంగాను, రసవత్తరంగాను, పఠనకు ఆసక్తి కరంగాను ఉండాలి.

**వ్యాకరణాంశాలు**

క్రిందటి తరగతిలో నేర్చిన వ్యాకరణాంశాల పునశ్చరణ.

| | | | |
|---|---|---|---|
| 1. | కాలాలు | : | భూత, వర్తమాన, భవిష్యత్ కాలాలు |
| 2. | క్రియా పదాలు | : | ధాతువులు, సకర్మక, అకర్మక, కర్తరి, కర్మణి ప్రయోగాలు, విధ్యర్థక, నిషేధార్థక, సంభావనార్థక రూపాలు, క్రియా పదాలు |
| 3. | విభక్తి ప్రత్యయాలు | : | విభక్తి ప్రత్యయాల పరిచయం |

4. సంధి పరిచయం : సవర్ణదీర్ఘ, గుణ, వృద్ధి, యణాదేశ, శ్చుత్వ, జశ్త్వ, అనునాశిక సంధులు
5. సమాసాలు : తత్పురుష, కర్మధారయ, ద్విగు, బహువ్రీహి, సమాసాల పరిచయం
6. ఛందస్సు : ఉపజాతులు, ఆటవెలది, తేటగీతి, సీస పద్యాలు
7. అలంకారాలు : ఉపమా, ఉపమేయ, ఉత్ప్రేక్ష, రూపక అలంకారాలు

పాఠ్య పుస్తకం చివర అర్థ సహిత పదాలు వర్ణాను క్రమంలో సుమారు 200 పైగా ఉండాలి.

**వ్యాస రచనలు** మొత్తం 40 పీరియడ్లు

1. వ్యాసాల స్వరూప, లక్షణాల పునశ్చరణ
   ప్రకృతి, సామాజిక సమస్యలు – జనాభా, నిరుద్యోగ, బాల కార్మిక, బాల్య వివాహ, నిరక్షరాస్యత, పేదరికం, పరిసర సంరక్షణ, వ్యవసాయ రంగాలకు చెందిన సమస్యలు, శీర్షికలు
2. లేఖా రచన : వినతి పత్రాలు
   అధికారులకు లేఖలు,
   నివేదికలను తయారుచేయడం
3. పాఠ్యేతర పద్యాల భావాలు: సృజనాత్మక, అభివ్యక్తికి అవకాశం
   సొంత అనుభవాలు
4. సామెతల వివరణ

# ప్రథమ భాష – తెలుగు , 9వ తరగతి
## పద్య భాగం

| | బోధనాంశం / సామర్థ్యం | బోధనావశ్యకత / ఉద్దేశం | బోధనా పరిధి / వ్యాప్తి | బోధనా పద్ధతి | కార్యాచరణం/ మూల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | ఆధునిక కవితల పాఠాలను బోధించడం. ఆధునిక కవిత్వంలో భావ కవిత్వం, అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం, దళితవాద స్త్రీవాద కవిత్వాలు. | ఆధునిక కాలంలో కవులు ప్రజా సమస్యలను ఎలా అద్దంపట్టి చూపారో పిల్లలు అర్థం చేసుకోవటం. ఆధునిక కవితారీతులను పిల్లలు అర్థం చేసుకొని స్పందించడం. | 1) ఆధునిక కవితాపాఠాలలో కవి ఎలాంటి సమస్యలను ఎత్తి చూపుతున్నాడు. ఏ సందర్భంలో కవి ఆ కవి ఆ కవితను రచించాడు అనే విషయాలు. ఎంపికచేసే పాఠాలలో కనీసం ఒక పాఠమైనా సమకాలీన కవి/ కవుల రచనల నుండి తీసుకోవటం సముచితం. మునుపటి తరగతిలో ఎంపిక చేసిన కవితల కంటే వ్యత్యాసంగాను, సందేశాత్మకంగాను ఉండాలి. | 1) ఉపాధ్యాయుడు ఆగమన పద్ధతిలో పాఠ్యాంశానికి పూర్వాపరాలు కవి కాలాదులు ప్రస్తుత పాఠ్యభాగ సంగ్రహణం, అందులోని కథా వస్తువును వివరించడం. ఆ కవితను హావభావాలతో చదవడం – అవసరమైన చోట పద చ్ఛేదంచేసి నిదానంగా చదవడం. తదుపరి ఆనంద దాయకంగా ఆ కవి ఏ భావంతో రాశాడో ఆ ధోరణిలో చదివి వినిపించడం. | 1) ఆధునిక కవుల వారి కావ్యాల/రచనల వారి బిరుదుల పట్టికను తయారుచేయించడం. ఆధునిక కవిత పేరు చెప్పిన, అందులోని సందేశాన్ని పిల్లలు చెప్పడానికి సిద్ధపడమనటం. ఏదేని బోధించిన ఆధునిక కవితా పాఠంలోని కవి సందేశాన్ని/ ఆవేదన లాంటి వాటిని వివరించ మనడం. |
| 2. | దక్షిణాంధ్రయుగం కావ్యాల నుండి పాఠాలు. చేమకూర వేంకట కవి, ముద్దు పళణి, రంగాజమ్మ తదితరులు. | దక్షిణాంధ్ర ప్రాంతాలలో, అందునా తమిళనాట తెలుగు కవుల ఆవిర్భావం, వారి రచనలు తదితర వివరాలను తెలియచేయడం. | 2) శ్రీ కృష్ణదేవరాయల కాలం, దక్షిణ భారత దేశంలో తెలుగు వ్యాప్తి, అప్పటి కవుల కవితా విధానాలను గూర్చి తెలుపడం. దక్షిణాంధ్ర కవుల రచనలలో ఒక పాఠమైనా ఉంటే మంచిది. | 2) ఆగమన పద్ధతిలో దక్షిణాంధ్ర ప్రాంతంలో ఎవరి పోషణలో తెలుగు సాహిత్యానికి ప్రోత్సాహం లభించిందో తెలియజేసి, ఎంపిక చేసిఉన్న పాఠ్య భాగం పూర్వాపరాలను వివరించి కథా వస్తువును వివరించడం. | 2) దక్షిణాంధ్ర కవుల పేర్లను, రచనలను వారి బిరుదులు, కాలం మొదలైన వివరాల పట్టికను విద్యార్థులచే తయారు చేయించడం. గ్రంథాలయంలో ఆ పుస్తకాలను చదివించడం. |
| 3. | ప్రబంధయుగం, ప్రబంధం, పురాణాలకు ప్రబంధాలకు గల వ్యత్యాసం. | 3) ప్రబంధ కాలం నాటి కావ్యాలకు ప్రాచీన కాలం కావ్యాలకు గల | 3) శ్రీ కృష్ణదేవరాయల ఆస్థానంలోని ఒకరిద్దరు కవుల రచనల నుండి ఒకటి | 3) ఆగమన పద్ధతిలో ప్రబంధ కవుల నాటి కాలం – కావ్యాలు – అందలి | 3) అష్ట దిగ్గజ కవుల పేర్లు, వారి కావ్యాలు బిరుదులు, తెలిపే పట్టికను |

| | బోధనాంశం / సామర్థ్యం | బోధనావశ్యకత / ఉద్దేశం | బోధనా పరిధి / వ్యాప్తి | బోధనా పద్ధతి | కార్యాచరణం/ మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| | | వ్యత్యాసం, సంబంధం. *భువన విజయం* సభను గూర్చి వివరణ. | లేక రెండు పాఠాలు వెనుకటి తరగతిలో ఎంపిక చేసిన కవి రచనలను మినహాయించి ఎంపిక చేయాలి. | కథా వస్తువుల క్లుప్త వివరణ. అష్ట దిగ్గజాల పేర్లను పిల్లలచే చెప్పించడం. ప్రస్తుత పాఠ్యాంశ పూర్వాపరాలను వివరించడం, పాఠ్య బోధన. | తయారుచేయించడం. పిల్లలచే పద్య పఠనం చేయించడం. పద్యాలను వల్లించే పోటీలను నిర్వహించడం. |
| 4. | ప్రాచీన/ పురాణయుగం<br>పురాణ యుగ కవులు అనువాదాలు స్వతంత్ర అనువాదం. | 4) ప్రాచీన కాలం కవులను గురించీ, మన సాహిత్య చరిత్రను గురించీ క్లుప్తంగా పిల్లలు తెలిసికోవడం. ఆదికవి, అంతకుముందు ఉన్న సాహిత్యం. కవిత్రయం, ఆ తరువాత పోతన శ్రీనాథుల గూర్చి తెలియజేయడం. | 4) కవిత్రయంలోని కవులు. వారు భారతంలో అనువదించిన పర్వాలు. పోతన, శ్రీనాథుడు, వారు రచించిన కావ్యాలు, మునుపటి తరగతిలో ఎంపిక చేసిన కవుల పాఠాలను మినహాయిస్తూ, మిగత వారి కావ్యాల నుండి ఆసక్తి కలిగించే పాఠాలు. | 4) ఆగమన పద్ధతిలో '*కవిత్రయం*'ను గూర్చి వివరించడం. ఎంపిక చేసిన పాఠం పూర్వాపరాలు వివరించి, కథావస్తువును తెల్పి , పద్యాలను ఉపాధ్యాయుడు హావభావాలతో చదివి, తరువాత పదచ్ఛేదంతో నిదానంగా చదివి వివరించాలి. ఆపై రాగయుక్తంగా చదివి వినిపించాలి. ఆ తరువాత పిల్లల చేత ఆ పద్యాలను చదివించి తప్పొప్పులను దిద్దాలి. | 4) పిల్లలు మునుపటి తరగతిలో చదివిన పురాణయుగ పాఠాలను గూర్చి ప్రశ్నించడం, ఆ పద్యాలను తెలిసిన వారిని చెప్పమనడం, అర్థాలను చెప్పించడం. శ్రీనాథుని ఆశువులను కొన్నింటిని పిల్లలకు తెలిసినవి చెప్పించడం. తెలియనివి ఉపాధ్యాయులు చెప్పడం. |
| 5. | శతక పద్యాలు<br>శతకం<br>మకుటం | 5) పిల్లలకు శతక కర్తలను గూర్చి తెలుపటం. శతకం – మకుటం మొదలైన వాటిని తెలుపుట. | 5) అన్నికాలాలలోని శతక కర్తలు, అందులో 9 వ తరగతికి సరిపడు స్థాయి పద్యాలు, అత్యంత నీతిదాయకమైన పద్యాలు. ప్రాథమిక దశ నుండి 10 వ తరగతి వరకు శతక పద్యాలు ఎక్కడా పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలి. | 5) శతక కర్త పేరు – అతని కాలమాన పరిస్థితులు, ఆ కవి ఆ మకుటాన్ని ఎంచుకోవడానికి కారణం మొదలైన పూర్వాపరాలను వివరించడం. ఎంపిక చేసిన శతక పద్యాలను వర్తమాన కాల ఉదాహరణలతో వివరించడం. | 5) శతక పద్యాలలోని నీతులు శతాబ్దాల సత్యాలు, శాశ్వతం. దీనిపై మీ అభిప్రాయమేమిటి? పిల్లలకు తెలిసిన శతక పద్యాలను వల్లించమని చెప్పి వారిని అభినందించడం. తప్పొప్పులను సరిదిద్దటం. |

# ప్రథమ భాష – తెలుగు , 9వ తరగతి
## గద్య భాగం

| | బోధనాంశం / సామర్థ్యం | బోధనావశ్యకత / ఉద్దేశం | బోధనా పరిధి / వ్యాప్తి | బోధనా పద్ధతి | కార్యాచరణం/ మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | తెలుగు భాషపై అభిరుచిని పెంపొందించే అంశం. | పిల్లలు తెలుగు భాషపై పట్టును సాధించడానికి దోహదం చేయడం. | 1) తెలుగు భాష మాధుర్యం, మన భాషకు ఉన్న స్థానమానం, ప్రపంచ భాషలలో మన భాషకు గల ప్రశంసలను తెలుపడం. | 1) తెలుగ దేలయన్న ................ ................................................ ................................................ ............................. తెలుగు లెస్స. విద్యార్థులచే పాఠం చదివించి తెలుగు మాధుర్యాన్ని గుర్తించేలా చేయడం. | 1) తెలుగు భాషను యూరోపియనులు ఏమని అభివర్ణించారు. తెలుగు భాషమీద ఉన్న పదాలను సేకరించమని చెప్పడం, వారితో పాడించడం. ఉదా.. 'తెలుగు దేలయన్న' వంటివి. |
| 2. | వివరణ<br>వర్ణన. | ఏదేని పాఠంలో లేక పాఠ్యాంశంలో ఇవ్వబడిన వివరణను పిల్లలు గ్రహించడం. వర్ణనలను అర్థంజేసికొని అభినందింపగల్గడం. | 2) పాఠంలోని వివరణలను అర్థ సహితంగా వివరించడం. పిల్లలలో ఏదేని సన్నివేశాన్ని సవివరంగా తెలుపగలిగే సామర్థ్యాన్ని పెంచడం. | 2) ఉపాధ్యాయుడు పాఠాన్ని చదివి తరగతి పిల్లలకు వినిపించడం. ఉపాధ్యాయుడు చదివేటప్పుడు పిల్లలు శ్రద్ధగా పుస్తకం చూస్తూ అక్షర స్పష్ట ఉచ్ఛారణను గమనించేట్లు చేయడం. | 2) వివరణాత్మక, వర్ణనాత్మక ఘట్టాలను పిల్లలచే చదివించడం. ఉచ్ఛారణ దోషాలను, అస్పష్టతను, నివారిస్తూ సరిగా చదివించడం. |
| 3. | నీతి కథలు | పిల్లలలో నైతిక విలువలను పెంపొందించడం. | 3) పౌరాణిక, చారిత్రక, జాతక కథలు, సామాజిక కథలు, కథా సరిత్సాగ కథలు, ఈసపు కథలు, నీతి చంద్రిక, పంచతంత్ర కథలు. | 3) పిల్లలకు కథలంటే ఇష్టం గనుక ఉపాధ్యాయులు పాఠ్యాంశంలోని కథలను బోధిస్తూ, ఆయా సందర్భానికి తగినట్లు ఇతర కథలను కూడా చెప్పడం మంచిది. | 3) పిల్లలు తమకు తెలిసిన కథలను చెప్పించడం, కథల రచనా పోటీలను నిర్వహించడం. |
| 4. | వృత్తులు | వివిధ వృత్తులను గూర్చి తెలపడం. విద్యార్థులలో వృత్తి గౌరవాన్ని పెంపొందించడం. | 4) వృత్తి అంటేఏమో వివరించడం. వృత్తులు : వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, లఘు పరిశ్రమలు, భారీ పరిశ్రమలు. | 4) ఇవ్వబడిన వృత్తికి సంబంధించిన పాఠాన్ని బోధిస్తూ, ఇతర వృత్తులను కూడా క్లుప్తంగా వివరించాలి. | 4) వివిధ వృత్తులు, ఉత్పాదనల పేర్లు, చిత్రాలను రాయించడం. విద్యార్థులు భవిష్యత్తులో స్వీకరించదలచిన వృత్తిని గూర్చి మాట్లాడడం. |

| | బోధనాంశం / సామర్థ్యం | బోధనావశ్యకత / ఉద్దేశం | బోధనా పరిధి / వ్యాప్తి | బోధనా పద్ధతి | కార్యాచరణం మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 5. | క్రీడలు | శారీరక, మానసిక ఆరోగ్యానికి, ఆహ్లాదానికి, క్రీడలు, వ్యాయామం ఆవశ్యకతను తెల్పడం. | 5) శారీరక వ్యాయామం స్పర్థాత్మక క్రీడలు, స్పర్థను పెంచడం. | 5) వివిధ క్రీడలను గూర్చి ప్రశ్నించడం, వివరాలను రాబట్టడం, ఒక్కొక్క క్రీడకు ఉన్న నియమాలను వివరించి చర్చించడం | 5) ఒక్కొక్క విద్యార్థిని తనకు నచ్చిన క్రీడా వివరాలను వారిచే రాయించి, చిత్రాలను వేయించడం. |
| 6. | పరిసరాలు సంరక్షణ | పరిసరాల ప్రాముఖ్యత వాటి రక్షణను తెల్పడం. | 6) పరిసరాలు – వాటి విలువ కాపాడవలసిన ఆవశ్యకత తీసుకోవల సిన శ్రద్ధ. | 6) ప్రశ్నోత్తర పద్ధతి పిల్లల జవాబులను సరిదిద్దుతూ ఎక్కువ వివరాలనివ్వడం. | 6) పరిసర సంరక్షణ ఆవశ్యకత ఏమి? అడవులను నశింపజేస్తే ఏమవుతుంది? |
| 7. | జాతీయ వ్యక్తులు | మహావ్యక్తుల జీవిత కథలు – సేవలు తెల్పడం. | 7) జాతీయ వ్యక్తులు, నాయకులు– ప్రాంతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, జాతీయ నాయకులు | 7) ప్రశ్నోత్తర పద్ధతి వివరణ పద్ధతి. | 7) మహా వ్యక్తుల జీవిత చరిత్రల గూర్చి వివరాలు సేకరించడం, జాతీయ నాయకుల, జాతీయ విశేషాలను వ్యాసంగా రాయించడం. |
| 8. | లేఖలు | అభివ్యక్తం వ్రాత మూలకంగా చేయగలగడం. | 8) అధికారిక, వ్యక్తిగత, జన సంపర్క పత్రాలు లేక లేఖలు | 8) వివిధ రకాల లేఖల, వినతి పత్రాల నియమాలను తెలుపడం, నివేదికలను తయారుచేయడం. | 8) మీ వీధిలో విద్యుద్దీపాల ఏర్పాటు కోరి ఒక వినతి పత్రం రాయండి. |
| 9. | నాటకాలు | మౌఖికంగాను, సైగలతోను అభివ్యక్తం చేసే సామర్థ్యం | 9) నాటకాలలోని నీతి, వివిధ పాత్రల పరిచయం | 9) ఇవ్వబడిన నాటకాన్ని బోధిస్తూ, పిల్లలచే అభినయింపజేయడం. | 9) పిల్లలచే నాటకాలను అభినయింప జేయడం. |

# ప్రథమ భాష – తెలుగు , 9వ తరగతి
## వ్యాకరణం

| | | | |
|---|---|---|---|
| 1. | **కాలాలు** | ః | భూత, వర్తమాన, భవిష్యత్ కాలాలు |
| 2. | **క్రియాపదాలు** | ః | ధాతువులు, సకర్మక, అకర్మక, కర్తరీ, కర్మణీ, ప్రయోగాలు, విధ్యర్థక, నిషేధార్థక, సంభావనార్థక రూపాలు, క్రియా పదాలు |
| 3. | **విభక్తి ప్రత్యయాలు** | ః | విభక్తులు, ప్రత్యయాలు, ఉపసర్గలు |
| 4. | **సంధి పరిచయం** | ః | సంస్కృత సంధుల పరిచయం ః– సవర్ణదీర్ఘ, గుణ, వృద్ధి, యణాదేశ, శ్చుత్వ, జశ్త్వ, అనునాసిక సంధులు |
| 5. | **సమాసాలు** | ః | తత్పురుష, కర్మధారయ, ద్విగు, బహువ్రీహి – సమాసాలు |
| 6. | **ఛందస్సు** | ః | ఆటవెలది, తేటగీతి, సీస పద్యాలు |
| 7. | **అలంకారాలు** | ః | ఉపమ, ఉత్ప్రేక్ష, రూపకాలంకారాలు |

# ప్రథమ భాష – తెలుగు

# 10వ తరగతి

# ప్రథమ భాష – తెలుగు

# 10వ తరగతి

## పాఠ్యాంశ సామాన్య రూపురేఖలు

1. ప్రస్తుత పాఠ్యాంశాన్ని తయారు చేసేటప్పుడు రాష్ట్ర పాఠ్యాంశ ప్రణాళిక 2001–2002 మరియు ఎన్. సి. ఎఫ్. 2005 రెండింటిని గమనించడమైనది.
2. మూల కనిష్ఠ అభ్యసనా స్థాయి ఆధారిత సామర్థ్యాలను ప్రస్తుత ఎన్. సి. ఎఫ్. 2005 ఆధారంగా పరిష్కరించడమైనది.
3. పాఠ్యాంశాన్ని శిశు కేంద్రిత సామర్థ్యాధారిత, కార్యాచరణ ఉత్సాహదాయక సన్నివేశాలను ఆధారం చేసుకొని రూపొందించడమైనది.
4. శిశువు ఇంటి భాషను, ప్రాంతీయ భాషను యథాతథంగా స్వీకరించడానికి అవకాశం కల్పించడమైనది.
5. శిశువు పాఠశాలలో గ్రహించిన జ్ఞానాన్ని నిజజీవితంలో అలవరచుకోవడానికి అవకాశం కల్పించడమైంది.
6. జాతీయ విలువల్ని జాతీయ భావ సమైక్యతకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశంలో అలవరచడమైంది.
7. సరళ శైలి నుండి సంక్లిష్ట శైలికి పాఠ్యాంశాలను కూర్చడమైనది.
8. పాఠ్యాంశంలోనే మూల్యమాపనం, పాఠ్యాంశ్య విస్తృతి ఎంత ఉండాలో వివరించడమైనది.
9. అవధులను నిర్ణయించుకొని వాటికి తగినట్టుగా పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
10. వ్యావహారిక భాష నుండి దశలవారిగా గ్రాంథిక భాషకు శిశువునుగొనిపోయేలాగ పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
11. దేశం, సమాజం, వృత్తి అపేక్షిత, నిరీక్షిత విలువలను పిల్లల్లో పెంపొందించడానికి అవకాశం కల్పించడమైనది.
12. భాషాభివృద్ధితోపాటు భాషా కౌశల్యాలను సమర్థవంతంగా రూపొందించి అభ్యసన నిరీక్షిత ఫలితాంశాలను పరిగణనకు తీసికోవడమైనది.
13. విద్యా క్షేత్రంలోని నూతన పరిశోధనలు, ప్రయోగాలు మరియు సమీకరణ ఫలితాంశాలను అలవరుచుకోవడానికి అవకాశం కల్పించడమైనది.
14. భాషా విజ్ఞానం ఆధారంగా రూపొందించబడినప్పటికీ ప్రాంతీయ భాషా వైవిధ్యాన్ని పాటించడమైనది.
15. జాతీయ విద్యా విధానం 1986 లో సూచింపబడ్డ పిల్లల సర్వతోముఖ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన తత్వాలను ఆధారం చేసుకొని పాఠ్యాంశాన్ని తయారు చేయడమైంది.
16. నగర, గ్రామీణ విద్యలలోని హెచ్చుతగ్గుల్ని నివారించడానికి హెచ్చు ప్రాధాన్యం ఇవ్వబడింది. పిల్లల మనో వికాస భూమికకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వబడినది.
17. సమర్థవంతమైన అభ్యసనంలో కార్యాచరణం మరియు తదితర సమగ్ర విధానాలను అలవరచుకోవడానికి అవకాశం కల్పించడమైనది.

# ప్రథమ భాష – తెలుగు
# $10^{వ}$ తరగతి

## వారానికి 6 పీరియడ్లు వంతున సంవత్సరానికి 210 పీరియడ్లు

సూచనలు ః–

8 మరియు 9 తరగతుల గద్య పాఠాలు కొనసాగింపబడిన విధంగా శైలిలో ఉండాలి. 9 వ తరగతి కంటె సుమారు 8 నుండి 10 పేజీలు గద్య భాగం ఎక్కువగా ఉండాలి. ప్రతి పాఠము 3 లేక 4 పుటలకంటే మించరాదు. 10 శీర్షికలలో గద్య పాఠాలు ఇమిడి ఉండాలి. ప్రౌఢ విషయాలతో పాటు ప్రాంతీయ శైలి, వైవిధ్యత, లింగ సమానత, సాహిత్య అంశాల ఎంపిక, స్థాయికి తగిన ఎంపిక మరియు ప్రస్తుత విద్యా విధానానికి అన్వయమై ఉండాలి.

గద్య భాగంలో ప్రాచీన సాహిత్య సంబంధ పాఠాలు కనీసం 3 పుటలు, మధ్య యుగ రచనకు సంబంధించి కనీసం ఒక పాఠం చేరి మొత్తానికి అభ్యాస సహితంగా గద్య భాగం 90 పుటలు మించరాదు. గద్య పాఠాలలో వర్ణణలు, వ్యాసాలు, కథలు, జీవన చరిత్రలు, ఆత్మ కథలు, లేఖలు, సంభాషణలు, నాటకాలు, జనప్రియ విజ్ఞాన సాహిత్యంతో కూడి ఉండాలి.

పద్య భాగం ః– ఒక్కొక్క శీర్షికలో సుమారు 30 పంక్తులు ఉన్న పద్య పాఠాలు 8 నుండి 10 వరకు ఉండవచ్చును.

| | | |
|---|---|---|
| ప్రాచీన సాహిత్యం | – | 60 పంక్తులు |
| ప్రబంధ సాహిత్యం | – | 100 పంక్తులు |
| శతక, వచన, ద్విపద, ఆధునిక కవితలు | – | 140 పంక్తులు |
| మొత్తం | – | 300 పంక్తులు |

భావ, అభ్యుదయ, విప్లవ, దళితవాద, స్త్రీ వాద కవిత్వాలు చేరి ఉండాలి.

సూచనలు ః–

1. గద్య – పద్య పాఠాల ఎంపికలో ప్రాంతీయతకు, లింగ సమానతకు ప్రాధాన్యమిస్తూ జాత్యాతీతను పాటించాలి.
2. గద్య, పద్య పాఠాల శీర్షికలు సమానంగా ఉండాలి.

**కంఠస్థ పద్యాలు :-** మొత్తం 75 పంక్తులు మాత్రం.

| | | |
|---|---|---|
| ప్రాచీన సాహిత్యం | - | 16 పంక్తులు |
| ప్రబంధ, మధ్య యుగానివి | - | 16 పంక్తులు |
| శతక పద్యాలు | - | 28 పంక్తులు |
| ఆధునిక కవితలు | - | 15 పంక్తులు |
| మొత్తం | - | 75 పంక్తులు |

**సూచనలు :-** కంఠస్థం కోసం సూచించే పద్యాలు నీతి బోధకంగానూ, పఠనానికి రసవత్తరంగానూ ఉండాలి.

**రచన :-**

1. వ్యాసాల స్వరూపం – లక్షణాలు

   జాతీయ పండుగలు, భాషైక్యత, సామాజిక సమస్యలు

   ఆధునిక విజ్ఞానం మరియు తాంత్రిక విజ్ఞానం

   గ్రామ స్వపరిపాలన, లలిత కళలు, విసర్జిత వస్తువుల నిర్వహణ

2. సామెతల వివరణ

3. లేఖా రచన

   వ్యక్తిగత లేఖలు, వ్యావహారిక లేఖలు, వినతి పత్రం, నివేదికలను రాయడం.

4. పాఠ్యేతరమైన కొన్ని కావ్య అంశాలలోని భావాన్ని, అర్థాన్ని, సృజన శీలతను అభివ్యక్తం చేయడానికి అవకాశం కల్పించాలి.

# ప్రథమ భాష – తెలుగు , 10వ తరగతి
## పద్య భాగం

| | బోధనాంశం / సామర్థ్యం | బోధనావశ్యకత / ఉద్దేశం | బోధనా పరిధి / వ్యాప్తి | బోధనా పద్ధతి | కార్యాచరణం /మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | ఆధునిక యుగంలో వచ్చిన భావ కవిత్వం, అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం, దళిత వాద, స్త్రీ వాద కవిత్వాల నుడి ప్రసిద్ధమైన కవుల రచనలను రెండింటిని పాఠాలుగా ఎంపిక చేయాలి. | ఆధునిక కాలంలోని కవితా ప్రయోగాలను విద్యార్థులకు తెలియజేసి, ఆధునిక కవుల గురించి వివరించడం. | 1) ఒక్కొక్క పాఠానికి 25 పంక్తుల నుండి 30 పంక్తుల వరకు లేదా 3 పేజీల వరకు ఉండవచ్చును. | 1) పాఠానికి సంబంధించిన కవి రచనలను, ఆ కవికి ఆధునికయుగం లో గల స్థానం, సమకాలికులు మొదలైన విషయాలను వివరించాలి. | 1) వచన కవితలను చదివే పద్ధతి విద్యార్థులకు తెలియచెప్పి వారి చేత చదివించాలి. ఇతర కవుల ఆధునిక రచనలను చదువమని విద్యార్థులకు సూచించాలి. |
| 2. | ఆధునికయుగంలో వచ్చిన పద్య కావ్యాల నుంచి 2 పాఠాలు ఎంపిక చేయాలి. వీటిలో కన్నడం నుంచి తెలుగులోనికి అనువదించబడిన రచనలను కూడా ఒక పాఠాన్ని తీసుకోవచ్చు. | ఆధునిక కాలంలో కొంత మంది కవుల పద్య రచనలను కూడా చేశారు. ఈ పద్య రచలను కూడా విద్యార్థులు చదవాలి. ఆ పద్య కావ్యాలలోని ఘట్టాలను పాఠ్యాంశాలుగా ఎంపిక చేయాలి. | 2) ఒక్కొక్క పాఠానికి సందర్భాన్ని బట్టి 10 నుంచి 12 పద్యాల వరకు ఉండవచ్చును. పద్యాలు సరళంగా ఉండి చదవడానికి ఇంపుగా ఉండాలి. | 2) ప్రాచీన కాలంలోని పద్య సాహిత్యాన్ననుసరించి ఆధునిక కాలంలో వచ్చిన పద్య కావ్యాలను విద్యార్థులకు సరైన రీతిలో బోధించాలి. వారి రచనా పద్ధతులను, వారు తీసుకున్న ఇతివృత్తాలను గురించి వివరించాలి. | 2) విద్యార్థులచేత తరగతి గదిలో పద్యాలు చదివించాలి. వీలైతే రాగయుక్తంగా పాడేటట్లు తయారు చేయాలి. పాఠంలోని పద్యాలే కాకుండా ఇతర పద్యాలను, పద్య కావ్యాలను కూడా చదువమని సూచించాలి. |
| 3. | మధ్య యుగంలోని కవుల రచనలలోని ఘట్టాలను ఎంపిక చేసి రెండు పాఠాలు నిర్ణయించాలి. | శ్రీనాథుడు, పోతన మొదలైన కవులు వ్రాసిన కావ్యాల గురించి తెలుసుకోవడం విద్యార్థులకు అత్యంత అవసరం. కవిత్రయం తర్వాత స్థానాన్ని ఈ కవులు ఆక్రమించారు. | 3) ఏవేని రెండు పద్య కావ్యాలలోని ఘట్టాల నుంచి 10 నుంచి 12 పద్యాల వరకు ఒక్కొక్క పాఠంగా రెండు పాఠాల్ని ఎంపిక చేయాలి. | 3) అటు ప్రాచీన కవులకు, ఇటు ప్రబంధ కవులకు ఈ మధ్యయుగ కవులు వస్తారు. వీరి రచనా పద్ధతిని విద్యార్థులకు వివరించి ఆ రచనల పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించాలి. | 3) పోతన, శ్రీనాథుడు మొదలైన కవుల రచనలను చదివేటట్లు విద్యార్థులను ప్రోత్సహించాలి. |
| 4. | ప్రబంధయుగంలోని అష్ట దిగ్గజ కవుల రచనలలోని 2 ఘట్టాలను 2 పాఠాలుగా ఎంపిక చేయాలి. | అష్టాదశ వర్ణనలతో కూడిన ప్రబంధాలను విద్యార్థులకు | 4) రెండు ప్రబంధాల నుండి రెండు ప్రధాన ఘట్టాలను రెండు పాఠాలుగా ఎంపిక చేయాలి. ఒక్కొక్క పాఠం 10 | 4) కృష్ణ దేవరాయల సాహిత్య పోషణను విద్యార్థులకు తెలియజేయ | 4) పాఠంలోని పద్యాలేగాకుండా ఇతర పద్యాలను విద్యార్థులచేత చదివించాలి. |

| | బోధనాంశం / సామర్థ్యం | బోధనావశ్యకత / ఉద్దేశం | బోధనా పరిధి / వ్యాప్తి | బోధనా పద్ధతి | కార్యాచరణం మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| | | తెలియచేయడమే గాక వారి రచనా విధానాలను భాషా సౌష్ఠతను విద్యార్థులకు తెలియజేయడం అవసరం. | నుంచి 12 పద్యాల వరకు ఉండవచ్చు. | డంతో పాటు ప్రబంధ రచనలను గురించి విద్యార్థులకు వివరించాలి. | |
| 5. | తెలుగులోని శతకాల నుండి 8 పద్యాలను పాఠంగా ఎంపిక చేయాలి. ఈ పద్యాలు వివిధ శతకాలలోనివిగా ఉండాలి. | శతకవాఙ్మయం తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేకమైన ప్రక్రియ. అనేక మంది శతక కవులు, నీతి భక్తి, జ్ఞాన, వైరాగ్య, శృంగార విషయాలకు సంబంధించిన శతకాలు వ్రాశారు. వాటిని విద్యార్థులకు పరిచయం చేయడం. | 5) వేమన, సుమతి, భాస్కర, దాశరథి, నీతి శతకాల నుండి ఎనిమిది పద్యాలను ఎంచుకోవాలి. ఈ పద్యాలు సరళంగా ఉండాలి. | 5) శతకాలలోని పద్యాలను చదివే తీరును అధ్యాపకులు విద్యార్థులకు నేర్పించాలి. | 5) శతక పద్యాలను కంఠస్థం చేయించి అప్పుడప్పుడు తరగతిలో విద్యార్థులను అడగాలి. |
| 2. | పరిచిత సన్నివేశాలలో సంభాషణ, సంవాదాలను అర్థం చేసుకోవడం. | ★ ఏకకాలంలో ఇద్దరు మాట్లాడడాన్ని విని అర్థం చేసుకోవడం.<br>★ సంభాషణలోని విషయాలను విని అర్థం చేసుకోవడం.<br>★ ఒక విషయం గురించి జరిగే సరళ సంవాదాలను అర్థం చేసుకోవడం. | ★ కుటుంబంలో జరిగే చిన్న సంభాషణలున్న గద్యం.<br>ఉదా:–<br>తల్లి – బిడ్డ<br>అవ్వ – మనుమడు<br>అన్న – చెల్లెలు | ★ పాత్రలకు సంబంధిత సంభాషణను మాట్లాడి, వినడానికి అవకాశం కల్పించడం.<br>★ పిల్లలచే సంభాషణ చేయించడం.<br>★ పరిసరంలో జరిగే వేర్వేరు విషయాల గురించి సంభాషణ సంవాదాలను పిల్లలచే చేయించి మిగతా పిల్లలు వినేట్లు చేయటం.<br>ఉదా:– వైద్యుడు – రోగి<br>అమ్మేవాడు – కొనేవాడు | ★ విన్న సంభాషణ గురించి మౌఖిక ప్రశ్నలను అడగడం.<br>★ పిల్లల చేతనే సంభాషణ చేయించడం.<br>★ పిల్లల అనుభవానికి వచ్చిన సరళ, చిన్న సంభాషణను చేయించడం.<br>(25 అవధులు) |
| 3. | పరిచిత సన్నివేశాల సూచనలు, మౌఖిక అభ్యర్థనలను అర్థం చేసుకోవడం. | ★ సరళ సూచనలను విని అర్థం చేసుకోవడం. | ★ ప్రసిద్ధమైన ఆటల గురించి సరళ, చిన్న గద్యపాఠం. | ★ పాఠంలో ఇచ్చిన సూచనలు, అభ్యర్థనలను అర్థం చేసుకోవడం. | ★ పాఠ్యాధారిత మౌల్య మాపనం చేసి అభ్యసనఫలితాన్ని దృఢీకరించుకోవడం. |

| | సామర్థ్యం | ఉద్దేశం | వ్యాప్తి – విధాలు | విధానాలు | మూల్యమాపనం |
|---|---|---|---|---|---|
| | | ★ సూచనలు, అభ్యర్థనలను విని, అర్థం చేసుకొని తగినట్లుగా స్పందించడం. | | ★ ప్రాంతీయంగా పరిచయమున్న ఆటలు ఆడడానికి సూచనలు ఇవ్వాలి.<br>★దైనందిన పాఠశాల వాతావరణంలో సూచనలు ఇవ్వాలి.<br>★ శాబ్దిక, ఆంగిక సూచనలు ఇవ్వాలి. | ★ పాఠశాల వాతావరణంలో ఇచ్చిన సూచనలను పాటించారా – లేదా అనేది గమనించాలి. |
| 4. | పాఠంలోని సరళ విషయాలను జ్ఞాపకం చేసుకోవడం. | ★ పాఠంలో ఉన్న కొత్త అంశాలను గ్రహించడం.<br>★ పాఠంలోని ఇష్టమైన అంశాన్ని అభివ్యక్తీకరించడం. | ★ పరిచిత కథల ఆధారమైన పద్యం/ గేయం. ఉదా:-<br>– నక్క – ద్రాక్షపండ్లు<br>– తెలివి తక్కువ తాబేలు<br>– కాకి – కడవ | ★ పాఠాన్ని హావభావ అభినయాలతో రాగయుక్తంగా చెప్పించడం.<br>★ సరళ, చిన్న కథలను చెప్పడం.<br>★ జనప్రియ ప్రాస వాక్యాలు, బాలగేయాలను చెప్పించడం. | ★ పాఠ్యాధారిత మూల్య మాపన చేసి అభ్యసనను దృఢీకరించడం.<br>★ చెప్పిన కథ, ప్రాసవాక్యాల గేయాల గురించి మౌఖిక ప్రశ్నలను అడగడం.<br>(19 అవధులు) |
| 5. | విన్న తర్వాత ఎవరు? ఎప్పుడు? ఎక్కడ? అనే ప్రశ్నలకు జవాబు చెప్పడం. | ★ ఒక పద్యాన్ని, గద్యాన్ని విన్న తర్వాత ముఖ్యాంశాలను గ్రహించి సరళ ప్రశ్నలకు జవాబులు చెప్పడం.<br>★ ఏదైనా సరళ విషయాన్ని విన్న తర్వాత ఎవరు? ఎక్కడ? ఎప్పుడు? ప్రశ్నలకు సమాధానాలు చెప్పే సామర్థ్యాన్ని పెంపొందించడం. | ★ వ్యక్తి / ప్రాణి / పక్షులకు సంబంధించిన సరళ పద్యం.<br>★ సామర్థ్యానికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు వచ్చే విధంగా పద్యంలోని విషయం ఉండాలి. | ★ పద్యాన్ని రాగయుక్తంగా అభినయంతో చెప్పించడం.<br>★ పద్యం అర్థాన్ని సరళ వాక్యాలో చెప్పించడం.<br>★ పద్యానికి గద్యానికి సంబంధించిన ఎవరు?ఎప్పుడు?ఎక్కడ? ప్రశ్నలకు జవాబులు చెప్పే నైపుణ్యాన్ని పెంచడం.<br>★ పరిసరంలోని విషయాలు, కౌటుంబిక విషయాల గురించి ప్రశ్నలు అడగడం. | ★ పాఠ్యాధారిత మూల్య మాపనం చేసి అభ్యాసనా ఫలితాలను దృఢీకరించుకోవడం.<br>★ వేర్వేరు పద్యాలు, గద్యాలకు సంబంధించిన ఎవరు? ఎప్పుడు? ఎక్కడ? ప్రశ్నలకు జవాబులు రాబట్టడం.<br>(19 అవధులు) |

# ప్రథమ భాష – తెలుగు, 1వ తరగతి

## మాట్లాడటం :–

| | సామర్థ్యం | ఉద్దేశ్యం | వ్యాప్తి – విధాలు | విధానాలు | మూల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | సరళ వాక్యాలను యథాతథంగా పునరుచ్ఛరించడం. | ★ విన్న సరళ వాక్యాలను పునరుచ్ఛరించే నైపుణ్యాన్ని పెంచడం.<br>★ మాట్లాడటానికి ప్రేరేపించడం.<br>★ స్వతంత్రంగా సరళ వాక్యాలలో చెప్పే నైపుణ్యాన్ని పెంచడం. | ★ ఎక్కువ ఒత్తక్షరాలు లేని ప్రతి పంక్తి తేలికగా అర్థమయ్యే సరళ పద్యం.<br>ఉదా:–<br>వానా వానా వల్లప్పా .... –<br>మేడి పండు చూడ .... మొదలైనవి.<br>★ పద్యం చిన్నదిగా వుండాలి. | ★ పద్య పాదాలను స్పష్టంగా చెప్పించడం.<br>★ ప్రతి విద్యార్థితోనూ పద్యంలోని ప్రతి పాదాన్ని చెప్పించడం.<br>★ కుటుంబంలో ఉన్న వారిని గురించి, వస్తువుల గురించి సరళ వాక్యాలలో చెప్పించడం.<br>ఉదా:– 1) మా ఇంట్లో కుక్క వుంది.<br>2) మా నాన్న పొలానికి వెళ్లారు. | ★ పాఠ్యాధారిత మూల్యమాపనం చేయాలి.<br>★ తన పరిసరంలోని, కుటుంబంలోని వారి వస్తువుల గురించి (చెప్పడం ద్వారా) సరళ వాక్యాలను చెప్పించి మూల్యమాపనం చేయాలి.<br>★ చిత్రాలను చూపి మాట్లాడిచండం<br>(19 అవధులు) |
| 2. | సరళ ప్రాస వాక్యాలు, పద్యాలు, పాటలను హావభావ పూర్వకంగా అభినయిస్తూ సామూహికంగా పాడటం. | ★ ప్రాసవాక్యాలు, పద్యాలు, పాటలను సామూహికంగా చెప్పడం ద్వారా జంకును పోగొట్టాలి.<br>★ హావ భావ, అభినయంతో సామూహిక, వైయక్తికంగా ప్రాస గీతాలు పద్యాలను చెప్పించి మనసుకు హత్తుకొనేట్లు చేయడం.<br>★ సరళమైన పద్యపఠనం వలన పాటలు పాడటం మూలంగా ఆనందాన్ని కలిగించటం. | ★ సరళంగా ఉండేదీ, జన ప్రియమైనదీ ఐన ఒక చిన్న జానపద గీతం (దొరికితే) లేక ప్రతి పంక్తిలో 2–3 పదాలున్న ప్రాసగీతాలు.<br>ఉదా:– చెమ్మ చెక్క చేరడేసి మొగ్గ..... | పద్యాన్ని హావభావ, అభినయాలతో, రాగంతో చెప్పించడం.<br>★ ప్రాంతీయంగా ప్రసిద్ధి చెందిన శిశు ప్రాసగీతాలను అభినయంతో సామూహికంగా చెప్పించడం. | ★ పాఠ్యాధారిత మూల్య మాపన చేసి అభ్యసనా ఫలితాన్ని దృఢపరచుకోవడం.<br>★ పిల్లలకు తెలిసిన ప్రాస వాక్యాలు, పద్యాలను, పాటలను చెప్పించడం.<br>★ వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ చెప్పించడం.<br>(19 అవధులు) |

| | సామర్థ్యం | ఉద్దేశ్యం | వ్యాప్తి – విధాలు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| | | ★ సరళ ప్రశ్నలు విని అర్థం చేసుకోవడం. | | | |
| 3. | సరళ ప్రశ్నలకు అవును/కాదు అని సమాధానాలు చెప్పడం. | ★ పాఠాలలో అడిగిన ప్రశ్నలను గ్రహించి అవును–కాదు అని జవాబులు చెప్పడం.<br>★ అడిగిన ప్రశ్నలలో తప్పు/ ఒప్పులను గుర్తించే శక్తిని కలిగించడం.<br>★ నిత్యజీవితానికి సంబంధించిన సులభ ప్రశ్నలను అర్థం చేసుకొని జవాబిచ్చే నైపుణ్యాన్ని పెంపొందించడం. | ★ నీతి ప్రధానమైన చిన్న కథలు ఉండే గద్య పాఠాలు. | ★ పాఠంలో ఇచ్చిన కథను అర్థం అయ్యేటట్లు చెప్పడం.<br>★ ముఖ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలకు అవును /కాదు అనే జవాబులు వచ్చే విధంగా ప్రశ్నలను రూపొందించి ప్రతి విద్యార్థిని అడగడం.<br>★ ఇతర గద్య, పద్యాలలో కూడా ఇలాంటి ప్రశ్నలు అడగడం. | ★ పాఠ్యాధారిత మౌల్యమాపన చేసి అభ్యసనను దృఢీకరించుకోవడం.<br>★ పరిసర సంబంధిత సరళ ప్రశ్నలను అడగడం.<br>(25 అవధులు) |
| 4. | ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టే నైపుణ్యాన్ని పిల్లలో పెంపొందించడం.<br>– ప్రశ్నలను అడగడం ద్వారా తన పరిసరంలోని విషయాల గురించిన సమాచారాన్ని సంగ్రహించడం. | ★ పిల్లలలో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టే నైపుణ్యాన్ని పెంచడం.<br>★ ప్రశ్నలు అడగడం ద్వారా తన పరిసరంలోని విషయాల గురించిన సమాచారాన్ని సంగ్రహించడం. | ★ పిల్లల అనుభవానికి వచ్చే శరీర స్వచ్ఛతకు సంబంధించిన గద్యపాఠం.<br>★ పిల్లలను ప్రశ్నలడిగితే జవాబు వచ్చే విధంగా సంభాషణ ఉండాలి. ఇది చిన్నదిగా, సరళ వాక్యాలతో కూడి ఉండాలి. | ★ పాఠంలో ఉన్న ముఖ్య విషయాలను అర్థం చేసుకోవడం.<br>★ పాఠంలో పిల్లలు ప్రశ్నించేటట్టుగా, ప్రతి విద్యార్థి ప్రశ్నలు అడిగేలా కథ చెప్పి ప్రశ్నించమని తెల్పడం.<br>★ పరిసరంలోని విషయాల గురించి ప్రశ్నలు అడిగేలా ప్రేరేపించడం. | ★ పాఠ్యాధారిత మౌల్యమాపన చేయడం.<br>★ ప్రశ్నలు అడిగే రీతిని గమనించడం.<br>★ వేర్వేరు సందర్భాలలో ప్రశ్నించడాన్ని గమనించడం.<br>(25 అవధులు) |
| 5. | వినయంగా మాట్లాడటం. | ★ వినయంగా మాట్లాడ్డం వల్ల కలిగే ఉపయోగాన్ని తెలుసుకోవడం. | ★ నీతి ప్రధాన, విషయాలను సంగ్రహించే విధంగా ఉన్న చిన్న సంభాషణ. | ★ పాఠంలో వినయంతో మాట్లాడిన అంశాలను అర్థం అయ్యేటట్లు చెప్పడం. | ★ విద్యార్థి ఉపాధ్యాయులతో, సహ విద్యార్థులతో మాట్లాడ్డాన్ని గమనించడం. |

| | సామర్థ్యం | ఉద్దేశ్యం | వ్యాప్తి – విధాలు | విధానాలు | మూల్యాపనం |
|---|---|---|---|---|---|
| | | ★ గురువులు, పెద్దలతో మాట్లాడేటప్పుడు గౌరవ సూచక పదాలను ఉపయోగించేట్లు చేయడం.<br>★ స్నేహితులతో సౌజన్యంతో ప్రవర్తించడం వలన కలిగే అనుకూలాలను తెల్పడం. | ★ సంభాషణలో 3–4 పాత్రలుండాలి.<br>★ ఇరుగు పొరుగు వారితో మాట్లాడే సంభాషణ ఉండాలి. | ★ బడిలో, ఇంటిలో, పెద్దలతో మాట్లాడేటప్పుడు ఉపయోగించే శబ్దాల గురించి తెల్పడం.<br>★ స్నేహితులతో మాట్లాడేటప్పుడు ఉపయోగించే శబ్ద సూచకాలను పరిచయం చేయడం. | ★ దిన నిత్య పాఠశాల సన్నివేశంలో విద్యార్థులు నడచుకొనే రీతిని గమనించడం.<br>(25 అవధులు) |

# ప్రథమ భాష – తెలుగు, 1వ తరగతి

## చదవడం ః–

| | సామర్థ్యం | ఉద్దేశ్యం | వ్యాప్తి – విధాలు | విధానాలు | మూల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | అక్షరమాలలోని అక్షరాలు, గుణితాక్షరాలను విడిగా అనుక్రమంగా గుర్తించడం. | ★ అక్షరమాలలోని అన్ని అక్షరాలను గుర్తించి చదవడం.<br>★ అక్షరాలను అనుక్రమంగా జోడించి చదవడం.<br>★ చిత్ర సహిత పదాలను చదవడం.<br>★ పరిచిత, సరళ పదాలను చదవడం.<br>★ సరళ వాక్యాలను చదవడం. | ★ అక్షర మాలలోని 56 అక్షరాలు.<br>★ ఈ అక్షరాలతో ప్రారంభమయ్యే చిత్ర సహిత పదాలు.<br>★ సరళ పరిచిత పదాలు<br>★ వర్ణమాలలోని అక్షరాలను దశల వారీగా గుంపుచేసి ఆడుతూ అభ్యసించే విధానంలో గద్యాన్ని రచించడం. | దశల వారీగా అక్షరాలను ఒకొటొకటిగా నేర్పించడం.<br>★ ప్రతి దశలో నేర్పించిన అక్షరాలనే ఉపయోగించి పదాలను, సరళ వాక్యాలను రచించి చదివించడం. | ★ ప్రతి దశలోని అక్షరాలను ఉక్తలేఖనం ద్వారా రాయించి చదివించడం.<br>★ ప్రతి దశలో పదాలను వాక్యాలను చదివించడం.<br>★ చిత్రాన్ని చూపి సంబంధిత పదాన్ని రాయించడం, చదివించడం. |
| 2. | నల్ల బల్ల, మెరుపు అట్టలపై రాసిన చేతిరాత, ముద్రిత పెద్ద అక్షరాలను చదవడం. | ★ అక్షరమాలలోని 56 అక్షరాలను గుర్తించి, స్పష్టంగా చదవడం. | ★ ఒత్తక్షరాలు లేకుండా, గుణింతాక్షరాలను ఉపయోగించి రచించిన సరళ చిన్న పద్యం/గేయం.<br>★ పద్యం/గేయం అర్థవంతంగా ఉండాలి. | ★ నల్లబల్లపై రాసి చదవమని చెప్పడం.<br>★ మెరుపు అట్టలలో అక్షరాలను విడివిడిగా చూపి గుర్తించి చదివించడం.<br>★ తేలిక పాటి పద్యాన్ని/గేయాన్ని చదివి వినిపించడం.<br>★ వేర్వేరు పద్య–గద్యాలను చదవడం.<br>★ దినపత్రిక, వార పత్రిక మొదలైన వాటిలో ముద్రించిన లావుపాటి అక్షరాలను చదవడం. | ★ పాఠ్యాధారిత మూల్యమాపన చేయడం.<br>★ మెరుపు అట్టలపై రాసిన విడి విడి అక్షరాలను చదివించడం.<br>★ నియత కాలిక పత్రికలూ, ఇతర సాహిత్యాలలో లావుపాటి అక్షరాల ముద్రణను చదివించడం.<br>(19 అవధులు) |

| | సామర్థ్యం | ఉద్దేశం | వ్యాప్తి – విధాలు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 3. | మూడు అక్షరాలకు మించని సరళమైన, తెలిసిన పదాలను బిగ్గరగా చదవడం. | ★ సరళ పదాలను బిగ్గరగా చదివే నైపుణ్యాన్ని పెంపొందించడం.<br>★ అర్థాలను గ్రహించి పదాలను చదవడం.<br>★ చదివిన పదాలను నకలు చేయడం. | ★ గుణింతాక్షరాలు, ఒత్తక్షరాలు లేని పరిచిత సరళ చిత్రాలతో కూడిన పదాలు గల చిన్న గద్యం. | ★ చిత్ర సహిత పదాలను చదవడం.<br>★ చిత్ర రహిత పదాల పట్టిక తయారు చేసుకొని చదివించడం.<br>★ నల్లబల్లపై రాసి చదివించడం.<br>★ పాఠంలో ఇచ్చిన పదాలను చదివించడం. నకలు చేయించడం. | ★ పాఠ్యాధారిత మౌల్యమాపనం చేయడం.<br>★ నల్ల బల్ల, మెరుపు అట్టలపై ఉన్న సరళ పదాలను చదివించడం.<br>(25 అవధులు) |
| 4. | సుమారు 1500 పదాలను చదివి గ్రహించడం. | ★ పదాలను స్వతంత్రంగా చదివి అర్థాన్ని గ్రహించే నైపుణ్యాన్ని పెంపొందించడం.<br>★ పదాలను స్పష్టంగా చదివే నైపుణ్యాన్ని అలవాటు చేయడం. | ★ ఒత్తక్షరాలు సాధ్యమైనంత తక్కువగా పరిచితమైన కొత్త పదాలు గల గద్యం. | ★ పాఠంలో వున్న పదాలను చదివి అర్థం అయ్యేలా చెప్పడం.<br>★ అర్థ సహితంగా ఉండే పదాల పట్టికలోని పదాలను చదవడం.<br>★ ఇతర పద్య / గద్యాలను చదవడం. | ★ పాఠ్యాధారిత మౌల్యమాపన చేసి అభ్యసనా ఫలితాన్ని దృఢ పరచుకొనడం.<br>★ మెరుపు అట్టలలో రాసిన పదాలను చదివించి, నకలు చేయించడం.<br>(25 అవధులు) |

# ప్రథమ భాష – తెలుగు, 1వ తరగతి
## రాయడం

| | సామర్థ్యం | ఉద్దేశ్యం | వ్యాప్తి – విధాలు | విధానాలు | మూల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | అచ్చులు, హల్లులు, గుణింతాక్షరాలను చూసి రాయడం. | ★ అక్షరాల ఆకారం, పరిమాణానికి అనుగుణంగా రాయడం.<br>★ హల్లులకు అచ్చులను చేర్చినపుడు ఏర్పడే అక్షరాల స్వరూపాన్ని గుర్తించి, చదివిన తర్వాత రాయడం. | ★ ఒత్తక్షరాలు లేని, గుణింతాక్షరాలతో కూడిన గద్య పాఠం.<br>★ ఒత్తక్షరాల పరిచయాన్ని ప్రత్యేక పాఠంగా చేర్పించాలి. | ★ అక్షరాలను క్రమానుగుణంగా రాసే అభ్యాసం చేయించడం.<br>★ అక్షరాల పరిమాణం, ఆకారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.<br>★ అక్షరాలకు గుణింతాలను చేర్చే క్రమాన్ని అభ్యాసం చేయించడం.<br>★ ఇచ్చిన పాఠాన్ని అర్థమయ్యేటట్లు | ★ పాఠ్యాధారిత మూల్యమాపన చేసి అభ్యసనా ఫలితాన్ని దృఢీకరించుకోవాలి.<br>★ చూసి రాసేటప్పుడు పరిమాణం, ఆకారాన్ని సరిగా రాశారా లేదా అని గమనించి తప్పులను దిద్ది సరిచేయడం. (25 అవధులు) |
| 2. | ఉక్త లేఖనం ద్వారా అక్షరమాల, గుణింతాక్షరాలను రాయడం. | ★ అక్షరాలు, గుణింతాక్షరాల అభ్యసనాన్ని దృఢీకరించు కొనడం.<br>★ పరిమాణం, ఆకారానికి అనుగుణంగా సరిగా రాయడాన్ని అభ్యసనం చేయించడం.<br>★ ధారణా శక్తిని పెంపొందించడం. | ★ తక్కువ ఒత్తక్షరాలతో ఉండేదీ, జాతీయ పండుగల గురించి ఒక గద్య పాఠం.<br>ఉదా:- 1) బాలల దినోత్సవం<br>2) గాంధీ జయంతి | చెప్పడం. పాఠంలో వచ్చిన కొత్త పదాల ఉక్తలేఖనం ఇవ్వడం.<br>★ సరళ పదాల పట్టిక తయారు చేసుకొని ఉక్త లేఖనం ఇచ్చి రాయించడం.<br>★ ఎక్కువగా ఉపయోగించే పదాలను ఉక్తలేఖనం ఇవ్వడం.<br>ఉదా:- ఐ, ఔ, ఖ, ఢ, మొదలైనవి. | ★ పాఠ్యాధారిత మూల్యమాపనం ద్వారా అభ్యసనా ఫలితాన్ని దృఢ పరచుకోవాలి.<br>★ ఉక్తలేఖనం.<br>(25 అవధులు) |

| | సామర్థ్యం | ఉద్దేశ్యం | వ్యాప్తి - విధాలు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 3. | పరిచిత సరళ పదాలు, వాక్యాలు రాయడం. | సరళ పదాలను, వాక్యాలను అర్థం చేసుకొని రాయడాన్ని అలవాటు చేయించడం. | ★ జంతువులు లేదా పక్షుల గురించి ఒక సరళమైన పద్యం.<br>ఉదా:- అ) బుర్రు పిట్ట బుర్రు పిట్ట తుర్రు మన్నదీ........<br>అ) బుజ్జి మేక బుజ్జి మేక ..... వంటివి.<br>★ పిల్లల పదసంపదను పెంచే వివిధ కృత్యాల నివ్వడం | ★ పద్యాన్ని/గేయాన్ని రాగయుక్తంగా అభినయంతో చెప్పించడం.<br>★ పద్య/గేయ భావాన్ని సరళ వాక్యాలలో చెప్పడం.<br>★ పద్యపాదాలను నల్లబల్లపై రాసి, పిల్లలు చూసి రాసేలా తెలపడం.<br>★ పాఠ్య పుస్తకంలోని వేరే గద్య, పద్యాలలోని 'చదివి - తెలుసుకో' గమనించి - చెప్పండి.<br>శీర్షికల ద్వారా గ్రహించాల్సిన అంశాలను చెప్పి, వాటిలోని పదాలను చదివి, రాసేలా చేయడం. | ★ పాఠ్యాధారిత మౌల్య మాపన చేసి అభ్యసనను దృఢ పరచుకోవడం.<br>★ ఉక్తలేఖనం ద్వారా సరళ పదాలను, వాక్యాలను రాయించడం.<br>(19 అవధులు) |
| 4. | పదాల చివరి అక్షరాల ఆధారంగా ఆ పదాలమధ్యగల పోలికను తెలుసు కోవడం. | ★ పలుకుతున్నపుడు ఒకేలా అనిపించినా కొన్ని పదాలలో వేరే అర్థం ఉండటాన్ని గుర్తించడం, దాన్ని చదివి, రాయడం. | ★ సరళంగా ఉండే ప్రాస పదాలతో కూడిన ఒక బాలగేయం. | ★ ప్రాస గేయాలను/గీతాలను హావ భావాలతో చెప్పించడం.<br>★ పద్యాన్ని నల్ల బల్లపై రాసి పద్యంలోని ప్రాస పదాలను గుర్తించి చదవడం.<br>★ ఒక ప్రాసవాక్యాన్ని రాసి, సంబంధిత పదాలను నల్ల బల్లపై రాసి, చదివించడం, చూసి రాయించడం. | ★ పాఠ్యాధారిత మౌల్యమాపనం చేసి అభ్యసనాన్ని దృఢీకరించుకోవడం.<br>★ ఒక ప్రాస పదాన్ని చెప్పి దానికి సంబంధిత ప్రాస పదాన్ని చెప్పడం.<br>ఉదా:- అల - కల - వల- తల<br>★ రెండు సార్లు వచ్చే పదాలను చెప్పడం.<br>ఉదా:- కలకల - కిలకిల - పటపట. |

# ప్రథమ భాష – తెలుగు, 1వ తరగతి

## మరికొన్ని అభ్యసనా కృత్యాలు / కార్యాచరణలు (Activities)

1. అభినయ గీతాలు
2. చుక్కలను కలిపి అక్షరాలను రాయడం.
3. బొమ్మలను చూసి ఖాళీలు నింపడం. (పదంలోని అక్షరం)
4. బొమ్మను చూసి పేరు రాయడం.
5. పదాలను పలికించడం
6. మొదటి అక్షరానికి గుణింతాలను చేర్చి చదవడం.
   (ఉదా:- గ (కొమ్ము చేర్చి) = డి
7. ఒత్తక్షరాల పదాలు.
8. పదాలు చెప్పి బొమ్మలను గుర్తించమనడం.
9. "మా ఇల్లు, మా అమ్మ" వంటి విషయాల గురించి పిల్లలతో మాట్లాడింపచేయడం.
10. పిల్లల ఇష్టాల గురించి అడిగి మాట్లాడించడం.
11. ఏదైనా దృశ్యాన్ని చూపి దాన్ని గురించి చెప్పమనడం.
    (ఉదా: చెట్టు →ఆకులున్నాయి, పూలు ఉన్నాయి, వంటి వాక్యాలను రాబట్టడం)

# ప్రథమ భాష – తెలుగు పాఠ్యాంశం
# 2వ తరగతి

## పాఠ్యాంశ రూపురేఖలు

- ★ అవధుల కేటాయింపు
- ★ పాఠం రాయడానికి కొన్ని సామాన్య సూచనలు
- ★ క్రోడీకృత సామర్థ్య పట్టిక
- ★ సామర్థ్యానుగుణ పాఠ్యాంశం

# పాఠ్యాంశ సామాన్య రూపురేఖలు

1. ప్రస్తుత పాఠ్యాంశాన్ని తయారు చేసేటప్పుడు రాష్ట్ర పాఠ్యాంశ ప్రణాళిక 2001-2002 మరియు ఎన్. సి. ఎఫ్. 2005 రెండింటిని గమనించడమైనది.
2. మూల కనీస అభ్యసనా స్థాయి ఆధారిత సామర్థ్యాలను ప్రస్తుత ఎన్. సి. ఎఫ్. 2005 ఆధారంగా పరిష్కరించడమైనది.
3. పాఠ్యాంశాన్ని శిశు కేంద్రిత సామర్థ్యాధారిత, కార్యాచరణ, ఉత్సాహదాయక సన్నివేశాలను ఆధారం చేసుకొని రూపొందించడమైనది.
4. శిశువు ఇంటి భాషను, ప్రాంతీయ భాషను యథాతదంగా స్వీకరించడానికి అవకాశం కల్పించడమైనది.
5. శిశువు పాఠశాలలో గ్రహించిన జ్ఞానాన్ని నిజజీవితంలో అలవరచుకోవడానికి అవకాశం కల్పించడమైంది.
6. జాతీయ విలువల్ని జాతీయ భావ సమైక్యతకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశంలో అలవరచడమైంది.
7. సరళ శైలి నుండి సంక్లిష్ట శైలికి పాఠ్యాంశాలను కూర్చడమైనది.
8. పాఠ్యాంశంలోనే మౌల్యమాపనం, పాఠ్యాంశ విస్తృతి ఎంత ఉండాలో వివరించడమైనది.
9. అవధులను నిర్ణయించుకొని వాటికి తగినట్టుగా పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
10. వ్యావహారిక భాష నుండి దశలవారిగా గ్రాంథిక భాషకు శిశువునుగొనిపోయేలాగ పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
11. దేశం, సమాజం, వృత్తి అపేక్షిత, నిరీక్షిత విలువలను పిల్లల్లో పెంపొందించడానికి అవకాశం కల్పించడమైనది.
12. భాషాభివృద్ధితోపాటు భాషా కౌశల్యాలను సమర్థవంతంగా రూపొందించి అభ్యసన నిరీక్షిత ఫలితాంశాలను పరిగణనకు తీసికోవడమైనది.
13. విద్యా క్షేత్రంలోని నూతన పరిశోధనలు, ప్రయోగాలు మరియు సమీకరణ ఫలితాంశాలను అలవరుచుకోవడానికి అవకాశం కల్పించడమైనది.
14. భాషా విజ్ఞానం ఆధారంగా రూపొందించబడినప్పటికీ ప్రాంతీయ భాషా వైవిధ్యాన్ని పాటించడమైనది.
15. జాతీయ విద్యా విధానం 1986 లో సూచింపబడ్డ పిల్లల సర్వతోముఖ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన తత్త్వాలను ఆధారం చేసుకొని పాఠ్యాంశాన్ని తయారు చేయడమైంది.
16. నగర, గ్రామీణ విద్యలలోని హెచ్చుతగ్గుల్ని నివారించడానికి హెచ్చు ప్రాధాన్యం ఇవ్వబడింది. పిల్లల మనో వికాస భూమికకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వబడింది.
17. సమర్థవంతమైన అభ్యసనంలో కార్యాచరణం మరియు తదితర సమగ్ర విధానాలను అలవరుచుకోవడానికి అవకాశం కల్పించడమైంది.

# 2వ తరగతి
# ప్రథమ భాష – తెలుగు

### సామర్థ్యాధారిత అవధుల కేటాయింపు

| | క్షేత్రం | నిర్ణీత అవధులు |
|---|---|---|
| 1. | వినడం | 113 |
| 2. | మాట్లాడడం | 107 |
| 3. | చదవడం | 94 |
| 4. | రాయడం | 94 |
| | మొత్తం | 408 అవధులు |
| 5. | సేతు బంధం | 47 |
| | | 455 అవధులు |

### పాఠ్యపుస్తక రచనాధారిత అవధుల కేటాయింపు

| పాఠ్య విభాగాలు | సంఖ్య | నిర్ణీత అవధులు |
|---|---|---|
| సామర్థ్యాధారిత గద్య పాఠాలు | 11 | 275 |
| సామర్థ్యాధారిత పద్య పాఠాలు | 7 | 133 |
| సామర్థ్యాధారిత సేతు బంధం | | 47 |
| | | 455 అవధులు |

### ప్రతి గద్య/పద్య అవధుల కేటాయింపు

| క్రమ సంఖ్య | దశ | గద్యం | పద్యం |
|---|---|---|---|
| 1. | పూర్వ సిద్ధత/అభ్యసన పూర్వకార్యాచరణం | 3 | 2 |
| 2. | అభ్యసన కార్యాచరణం | 8 | 6 |
| 3. | అభ్యాస/వినియోగ కార్యాచరణం | 8 | 6 |
| 4. | మౌల్యమాపన కార్యాచరణం | 4 | 3 |
| 5. | పరిహార బోధన/పునర్బలన కార్యాచరణం | 2 | 2 |
| | మొత్తం | 25 | 19 |

# పాఠాలు రాయడానికికొన్ని సామాన్య సూచనలు

1. గద్య పాఠాలు 11 ఉండవచ్చు.
2. పద్య పాఠాలు 7 ఉండవచ్చు.
3. చిన్న కథలు, చిత్ర కథలు, చేసి నేర్చుకోవడం, సరళ సంభాషణలు చిత్రాలతో కూడి ఉండాలి
4. గద్య పాఠాలు సరళ పదాలతో కూడి ఉండాలి.
5. ప్రారంభంలో గద్య పాఠాల్లో ఒత్తు అక్షరాలు తక్కువగా ఉండేటట్లు చూడాలి.
6. గద్య పాఠాల్లో ఉపయోగించే పదాలు సాధ్యమైనంత వరకు పరిచయమైనవై ఉండాలి.
7. ప్రతి పాఠంలో 70 నుండి 160 పదాలు ఉండాలి.
8. అక్షరాల పరిమాణం పెద్దగా ఉండాలి.
9. పాఠాలలో నీతికి ప్రాధాన్యత ఉండాలి.
10. పాఠం చివరలో సరళ భాషాక్రీడలు ఉండాలి.
11. అర్థ సహిత పద పట్టిక ఉండాలి.
12. పాఠం చివరలో నీతిని ప్రత్యేకంగా రాయాలి.
13. అభ్యాసంలో కృత్యాలు సామర్థ్యానికి పూరకంగా ఉండాలి.
14. సొంతంగా నేర్చుకునేందుకు అవకాశం కల్పించేటట్లు ఉండాలి.
15. అభినయం, చర్చ, వివరణలు, కథలు చెప్పడం, భాషా క్రీడలు మొదలయిన కార్యకలాపాలను ఉపయోగించేటట్లు ఉండాలి.

16. గద్యంలో స్పష్టమైన రంగురంగుల చిత్రాలు రెండు లేక మూడు ఉండాలి. పద్యంలో కనీసం 1 లేక 2 చిత్రాలు ఉండాలి.

17. కథలను ఎంపిక చేసుకొనేటప్పుడు ఆసక్తి, కుతూహలం, కల్పన, అద్భుతాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.

18. అభ్యాసంలో అన్ని విధాల ప్రశ్నలకు, మూల్యమాపనా సాధనాలకు (ప్రశ్నోత్తరాల వివరణ, ఉదాహరణలు, సంబంధం కల్పించడం, పద క్రీడలు, పద బంధాలు, అంత్యాక్షరి, కలిపిరాయడం, విడదీసిరాయడం, మాదిరిని చూసి రాయడం) ప్రాధాన్యత ఇవ్వాలి.

1 9. ప్రారంభ దశలో విద్యార్థి మాట్లాడే భాషకు ప్రాధాన్యత ఇచ్చి, అదే భాషలో మాట్లాడడానికి, అవకాశం కల్పించాలి.

20. మూల్యమాపనంలో కేవలం పాఠ్య విషయానికి ప్రాధాన్యత ఇవ్వకుండా సామర్థ్యాధారిత మూల్యమాపనానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

21. పాఠంలోని అభ్యాసాలు, మూల్యమాపనా కార్యాచరణాలు తొందరగా, నిదానంగా అభ్యసించే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని రచించాలి.

22. పదాలు, వాక్యాలు, శిశు గీతాలు, గేయాలు, కథలు, కవితలు, పాడడానికి అనుకూలంగా ఉండాలి.

23. పద్యం 3 లేదా 4 చరణాలు ఉండాలి, లేదా 16 పంక్తుల మితిలో ఉండాలి.

24. పిల్లలకోసం రాసిన జన ప్రియగీతాలను ఎంపిక చేయడం ఉత్తమం.

25. బాలగేయాలు, పిల్లల కవితలు ఎంపిక చేయడం మంచిది.

# ప్రథమ భాష – తెలుగు, 2వ తరగతి
## సామర్థ్యాల వివరణ

| | వినడం | మాట్లాడడం | చదవడం | వ్రాయడం |
|---|---|---|---|---|
| | ★ సరళ మరియు వాడుకలో ఉన్న జనప్రియప్రాస గీతాలు, కథలు వినడంతో పాటు అర్థం చేసుకోవడం. | ★ అక్షరాలను సరిగా ఉచ్చరించడం. | ★ అరుదుగా ఉపయోగించే అక్షరాలు, సంయుక్తాక్షరాలను గుర్తించడం. | ★ సంయుక్తాక్షరాలు, ద్విత్వాక్షరాలు, పదాలు, వాక్యాలను నకలు చేయడం. |
| | ★ పరిచిత సన్నివేశాల్లో సంభాషణ మరియు చర్చలను అర్థం చేసుకోవడం. | ★ గీతాలు, పద్యాలను గుంపుగాను, విడిగాను పాడటం. | ★ ముద్రిత పెద్ద, చిన్న పరిమాణంలో ఉన్న అక్షరాలను చదవడం. | ★ సంయుక్తాక్షరాలు, పరిచిత పదాలు ఉక్తలేఖనం రాయడం. |
| | ★ పరిచిత సన్నివేశాల్లో సూచనలు మరియు మౌఖిక అభ్యర్థనలు, ఆదేశాలను అర్థం చేసుకోవడం. | ★ సరళ ప్రశ్నలకు పూర్తి వాక్యాలలో జవాబివ్వడం. | ★ ప్రాస పద్యాలు, గీతాలు కథలను బిగ్గరగా చదవడం. | ★ సూచనలను అనుసరించి సరళ వాక్యాలు రాయడం. |
| | ★ పాఠ్యాంశంలోని సంఘటనలను క్రమంగా జ్ఞాపకం చేసుకోవడం. | ★ పరిచిత వస్తువుల గురించి సమాచారాన్ని అడగడం. | ★ సుమారు 2000 పదాలు గ్రహించడం. | ★ ఇచ్చిన పదాలకు చివరలో, మొదట్లో అక్షరాలు చేర్చి కొత్త పదాలు రచించడం. |
| | ★ విన్న తర్వాత ఎందుకు? ఎలా? అన్న ప్రశ్నలకు జవాబివ్వడం. | ★ వినయంగా మాట్లాడడం. | | |

# ప్రథమ భాష – తెలుగు, 2వ తరగతి
## ఆలకించడం (శ్రవణం)/ వినడం

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు విధాలు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | సరళ వాడుకలో ఉన్న ప్రాసగీతాలు, కథలు అర్థం చేసుకోవడం. | ★ అభ్యసనానికి ఆసక్తి రేకెత్తించడం.<br>★ ఆలకించే నైపుణ్యాన్ని క్రమబద్ధం చేయడం.<br>★ అపరిచితమైన ప్రాస పదాలు మరియు అపరిచిత పదాలు విని గ్రహించేటట్లు చేయడం. | ★ వాడుకలో ఉన్న శిశు గీతాలు/ గేయాలు<br>★ పరిచయం లేని శిశుగీతాల/ గేయాలు లాగా ఉండాలి.<br>★ సరళ పదాలతో కూడి ఉండాలి. | ★ ఉపాధ్యాయులు అభినయంతో శిశు గాతాలు పాడి విద్యార్థులతో పాడించడం. సంబంధించిన ప్రశ్నలు అడిగి జవాబులు పొందడం.<br>★ ధ్వని ముద్రణ (క్యాసెట్లు) ఉపయోగించి కథలు/ అభినయ గీతాలు వినిపించి ప్రశ్నలు అడిగి జవాబులు పొందడం. | ★ విన్నటువంటి కథలు, గీతాలకు సంబంధించి మౌఖిక ప్రశ్నలు అడిగి జవాబులు పొందడం.<br>★ 19 అవధులు |
| 2. | పరిచిత సన్నివేశాలలో సంభాషణ, చర్చలను అర్థం చేసుకోవడం. | ★ ఒకే సమయంలో ఎక్కువ మంది మాట్లాడే సంభాషణలు అర్థం చేసుకొనే నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం.<br>★ చర్చ, సంభాషణలు చేసే క్రమాన్ని అవలోకించి అర్థం చేసుకొనే నైపుణ్యం పెంపొందించడం. | ★ పరిచిత సన్నివేశాలలో (పాఠశాల, ఇల్లు, చుట్టు ప్రక్కల) ఏదైనా ఒక విషయం గురించి ఇద్దరు వ్యక్తుల మధ్య చర్చ. | ★ పాఠశాల, కుటుంబం పరిసరానికి సంబంధించిన చర్చలు, క్యాసెట్ల మూలకంగా వినిపించడం.<br>★ వ్యంగ్య సన్నివేశాలను తరగతిలో ఏర్పాటు చేయడం.<br>★ విన్న తర్వాత సంభాషణా ముఖ్యాంశాలను వ్యక్త పరిచే సన్ని వేశాలు కల్పించడం. | ★ సంబంధించిన ప్రశ్నలు<br>★ పరిచిత సన్నివేశాలను, చర్చలు విన్న తర్వాత వ్యక్త పరచడం.<br>25 అవధులు |
| 3. | పరిచిత సన్నివేశాలలో సూచనలు, మౌఖిక అభ్యర్థనలు ఆదేశాలు మరియు ప్రశ్నలు అర్థం చేసుకోవడం. | ★ పరిచిత సన్నివేశాలలో జరిగిన సంభాషణలు చర్చలు, మౌఖిక ఆదేశాలు అభ్యర్థనలు, ప్రశ్నలు | ★ పిల్లల దైనందిన జీవనానికి అవసరమైన మార్గదర్శన అంశాలు, క్రమశిక్షణకు | ★ మౌఖిక సూచనల ప్రకారం విద్యార్థులు వాటిని అనుసరించేటట్లు చేయడం. | ★ పిల్లల దైనందిన కార్య క్రమాలలో సూచనలు అనుసరించడాన్ని గమనించడం |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మూల్యాపనం |
|---|---|---|---|---|---|
| | | విని అర్థం చేసుకోవడం. | అనుకరణకు అవసరమైన సరళ సూచనలు, మౌఖిక అభ్యర్థనలు గద్య పాఠంలో ఉండాలి. | ★ సరళ భాషా క్రీడలు ఆడించడం (పదరచన, అంత్యాక్షరి ఆట)<br>★ ఆశు మూకాభినయం | 25 అవధులు |
| 4. | పాఠంలోని సంఘటనలను క్రమంగా జ్ఞాపకం చేసుకోవడం. | ★ ఏదైనా సంఘటనలు విన్న తర్వాత దానిలోని అంశాలు క్రమంగా జ్ఞాపకముంచుకొనే సామర్థ్యాన్ని పెంపొందించడం. | ★ కనీసం 4 –5 సంఘటనలతో అద్భుతమైన కథ, కథకు సంబంధించిన కనీసం రెండు చిత్రాలు ఉండాలి. | ★ కథను చెప్పి తర్వాత కథలోని ముఖ్యాంశాలు గుర్తించి వాటిని పిల్లలతో క్రమంగా చెప్పించడం.<br>★ కనీసం రెండు కథలన్నా చెప్పి వాటిలోని సంఘటనలను క్రమంగా చెప్పించడం. | ★ విన్న తర్వాత సంఘటనలను క్రమంగా చెప్పించడం.<br>25 అవధులు |
| 5. | విన్న తర్వాత ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలకు జవాబివ్వడం. | ★ విన్న తర్వాత ఎందుకు? ఎలా? ప్రశ్నలకు జవాబివ్వడానికి సమర్థులవుతారు. | ★ ఎందుకు? ఎలా? ప్రశ్నలు అడగడానికి అనుకూలమైన అభినయగీతం.<br>★ గేయ కథ అయి ఉండాలి.<br>★ సరళంగా పాడడానికి యోగ్యంగా ఉండాలి. | ★ శిశు గీతాలు పాడడం.<br>★ క్యాసెట్లు (ధ్వని ముద్రణ) ద్వారా గీతాలు వినిపించడం.<br>★ నాటకం, భాగాలు వినిపించడం.<br>★ తర్వాత ఎందుకు ఎలా ప్రశ్నలు అడిగి జవాబులు పొందడం. | ★ శిశు గీతాలు, కథలు చెప్పాలి. తర్వాత ఎందుకు? ఎలా? ప్రశ్నలు అడిగి జవాబులు పొందడం.<br>19 అవదులు |

# ప్రథమ భాష – తెలుగు, 2వ తరగతి
## భాషణం (మాట్లాడడం)

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు విధాలు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | అక్షరాలను సరిగా ఉచ్చరించడం | ★ అక్షరమాలలోని అక్షరాలను స్పష్టంగా ఉచ్చరించే సామర్థ్యాన్ని పెంపొందించడం.<br>★ స్పష్టమైన ఉచ్చారణతో రాగయుక్తంగా పాడటం. | ★ అక్షర మాలలోని అచ్చులు, హల్లులు, మహాప్రాణాలు, అల్ప ప్రాణాలు, అనునాసికాలు, సరళ సంయుక్తాక్షరాలతో కూడిన పద్యం / గీతం | ★ పద్యాన్ని / గీతాన్ని గట్టిగా పాడించడం.<br>★ మడత నాలుక పదాలు (టంగ్ ట్విస్టర్) పలికించడం.<br>★ ఉదా:- నాలుగు నల్ల లారీలు నాలుగు తెల్ల లారీలు.<br>★ పాఠం బిగ్గరగా స్పష్టంగా చదివించడం.<br>★ అన్ని అక్షరాలను స్పష్టమైన ఉచ్చారణతో చదివించడం. | ★ విద్యార్థులు మాట్లాడే సందర్భంలో ఉచ్చారణను గమనించడం.<br>★ ప్రశ్నలకు జవాబులు చెప్పేటపుడు ఉచ్చారణను గమనించడం.<br>19 అవధులు |
| 2. | గీతాలు మరియు పద్యాలు గుంపులోనూ, వైయక్తికంగానూ పాడటం. | ★ సామూహికంగా పాడేటపుడు గుంపును అనుసరించడం. | ★ సరళమైన, లయబద్ధంగా పాడడానికి యోగ్యమైన శిశుగీతాలు.<br>★ పిల్లల కోసం రాసిన జనప్రియ శిశు గీతాలు. | ★ రాగయుక్తంగా పద్యాలు పాడించడం.<br>★ వైయక్తికంగా పద్యాన్ని పాడించడం<br>★ గుంపుగా (సామూహికంగా) పద్యాలు పాడించడం.<br>★ పాఠ్యపుస్తకంలోని గీతాలతో పాటు కనీసం రెండు ఇతర గీతాలు పాడించడం. | ★ శిశు గీతాలు వైయక్తికంగాను, గుంపుగాను పాడించడం.<br>19 అవధులు |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మూల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 3. | సరళ ప్రశ్నలకు పూర్తి వాక్యాలలో జవాబివ్వడం | ★ అడిగిన ప్రశ్నలకు పూర్తి వాక్యాలలో జవాబు చెప్పే సామర్థ్యాన్ని వృద్ధి చేయడం. | ★ పాడడానికి యోగ్యమైన సరళ పదాలతో కూడిన పద్యం (సూర్యుడు, చంద్రుడు పరిసరం గురించి వర్ణనలు ఉండే పద్యాలు) | ★ పద్యాలు పాడిన తర్వాత సరళ ప్రశ్నలకు పూర్తి వాక్యాలలో జవాబు చెప్పడం.<br>★ కథ చెప్పడం, తర్వాత కథకు సంబంధించిన సరళ ప్రశ్నలు అడిగి పూర్తి వాక్యాలలో జవాబు చెప్పించడం. | ★ సరళ ప్రశ్నలు అడిగి పూర్తి జవాబులు పొందడం<br>19 అవధులు |
| 4. | పరిచిత వస్తువుల గురించి సమాచారం అడగడం. | ★ పరిచితమైన వస్తువుల గురించి అడుగుతూ పిల్లల సందేహాలను నివృత్తి చేయడం.<br>★ ఎక్కువ విషయాలను సంగ్రహించే ప్రవృత్తిని అభివృద్ధి పరచడం. | ★ పరిచితమైన వస్తువుల గురించి (జంతువులు, పక్షులు, నిత్యం ఉపయోగించే వస్తువుల వంటివి) గద్యపాఠం.<br>★ జంతువుల, పక్షుల సంభాషణలతో కూడిన గద్య పాఠం | ★ చిత్రాలు చూపి వివరించే కార్యాచరణం.<br>★ ఉల్లి పొట్టు తీసే కార్యాచరణం, పొట్టులో రాసిన జంతువుల, పక్షుల గురించి వివరించడం.<br>★ పరిచయమైన వస్తువుల గురించి కనీసం 3–4 వాక్యాలలో వివరాలు చెప్పించడం.<br>★ పరిచిత వస్తువుల గురించి ఆశుభాషణ ఏర్పాటు చేయడం. | ★ పరిచిత వస్తువుల గురించి సమాచారం అడిగి సమాధానం పొందడం.<br>25 అవధులు |
| 5. | వినయంతో మాట్లాడడం | ★ గురువులు, పెద్దలు, ఇతరులతో మాట్లాడునపుడు వినయంగా మాట్లాడుటను నేర్చుకొనడం. | ★ వినయంగా మాట్లాడే సన్నివేశాలు, మంచి వాక్యాలు, లోకోక్తులు మొదలైనవి.<br>★ గురుభక్తి, దేశ భక్తి గౌరవాభిమానాలు కలిగించే కథలు. | ★ గురు శిష్యుల సంభాషణ<br>★ తండ్రి కొడుకుల సంభాషణలు<br>★ నాటకం మొదలయిన కార్యాచరణాలు చేయించడం.<br>★ గౌరవంగా, వినయంగా మాట్లాడే సందర్భాలు రూపొందించడం. | ★ ఇది నిరంతర సామర్థ్యం కాబట్టి పిల్లలు మాట్లాడే సందర్భాలలో పర్యవేక్షించడం.<br>25 అవధులు |

# చదవడం (పఠన నైపుణ్యం)

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు విధాలు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | అరుదుగా ఉపయోగించే అక్షరాలు, సంయుక్తాక్షరాలను గుర్తించడం | ★ స్పష్టంగా చదువడానికి అనుకూలమైన రీతిలో అరుదుగా వచ్చే అక్షరాలను, సంయుక్తాక్షరాలను ఉచ్చరించే నైపుణ్యాన్ని పెంపొందించడం. | ★ అరుదుగా వచ్చే అక్షరాలు సంయుక్తాక్షరాలు వుండే (కనీసం 10 పదాలు)<br>ఉదా:- ఈ, ఐ, ఔ, ఖ, ఋ, ఘ, శ, ష, క్ష, ద్ర, ట్న, జ, ఞ, ఙ.<br>★ ఏదైనా ఒక పండుగ గురించి సరళ వివరణ గల గద్య పాఠం.<br>ఉదా:- దీపావళి | ★ అక్షరాలు చదివే ఆట<br>★ భాషా క్రీడలు<br>★ పదాల అంత్యాక్షరి<br>★ అరుదుగా వచ్చే అక్షరాలు సంయుక్తాక్షరాలు గుర్తించే కృత్యాలు<br>★ చేపలు – గాలం ఆట | ★ అరుదుగా వచ్చే అక్షరాలు, సంయుక్తాక్షరాలు చదవడం (మెరుపు అట్టలు, (ఫ్లాష్‌కార్డ్స్) ఉపయోగించుకొని)<br>25 అవధులు |
| 2. | పెద్ద, చిన్న పరిమాణంలో గల ముద్రిత అక్షరాలను చదవడం. | ★ వివిధ విన్యాసాలలో వుండే అక్షరాలున్న ముద్రిత రచనలను చదివే నైపుణ్యాన్ని పెంపొందించడం. | ★ పెద్ద, చిన్న పరిమాణంలో వుండే ముద్రిత అక్షరాలు వున్న గద్య పాఠం.<br>చిత్ర కథలు<br>ఉదా:- నక్క – ద్రాక్షపళ్ళు, టోపీల వ్యాపారి, కాకి – నక్క ఏదో ఒకటి. | ★ పిల్లల కథలను చదివించడం<br>★ వార్తా పత్రికలలోని ముఖ్యాంశాలు చదివించడం<br>★ ముద్రిత అక్షరాలున్న మెరుపు అట్టలు ఉపయోగించవచ్చును<br>★ బాల సాహిత్యాన్ని చదివించడం<br>★ ప్రాస వాక్యాలు, పద్యాలను పాడించడం | ★ పెద్ద అక్షరాలు గల పదాలు చదివించడం<br>★ వార్తా పత్రికలలో ముఖ్యాంశాలు చదివించడం<br>★ పెద్ద, చిన్న పరిమాణంలో వున్న ముద్రిత అక్షరాలను చదివించడం<br>25 అవధులు |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 3. | ప్రాస పద్యాలు, పాటలు, కథలను బిగ్గరగా చదవడం | ★ స్వరంలో ఊనిక, హెచ్చు-తగ్గులు పాటిస్తూ స్పష్టమైన ఉచ్ఛారణతో తప్పులు లేకుండా చదివే నైపుణ్యాన్ని పెంపొందించడం. | ★ విద్యార్థులకు చదవడానికి అనుకూలమైన సరళ పదాలు, ప్రాస వాక్యాలు, సులభంగా అర్థమయ్యే, జ్ఞాపకం ఉంచుకోగలిగిన పదాలు గల పద్యాలు/ గేయాలు. | ★ అభినయ గీతాలను పాడించడం<br>★ బాలల కథలను చదివించడం<br>★ కనీసం రెండు ప్రాస వాక్యాలు/పద్యాలు, ఒక కథను పిల్లలతో బిగ్గరగా చదివించడం | ★ శిశు గీతాలు, ప్రాస గీతాలు, పద్యాలు రాగయుక్తంగా చెప్పించడం, పాడించడం.<br>★ అభినయంతో చెప్పించడం, పాడించడం<br>19 అవధులు |
| 4. | సుమారు 2000 పదాలు గ్రహించడం | ★ శబ్ద సంపదను పెంపొందించడం.<br>★ స్వతంత్రముగా చదివి కొత్త పదాలను గుర్తించి వాటి అర్థాన్ని గ్రహించే సామార్థ్యాన్ని పెంపొందించడం. | ★ సరళ క్రియాత్మక వ్యాకరణాంశాలు గల పాఠ్యభాగం,<br>★ పాఠంలో పర్యాయపదాలు, వ్యతిరేక పదాలు, లింగ వచనాలు, చేర్చి రాయడానికి అనుకూలమైన పదాలు ఉండాలి.<br>★ ప్రసిద్ధ వ్యక్తుల జీవిత చరిత్రలు, బాల ప్రతిభలను పరిచయం చేసే పాఠాలు. | ★ పాఠం చదివించడం<br>★ ఉక్త లేఖను, కొత్త పదాలను గుర్తించడం<br>★ ఆ పదాలకు అర్థాలు తెలిపి సొంత వాక్యాలు రచించడం<br>★ వచనాలు మార్చడం<br>★ పదాలు కూర్చి కొత్త పదాలు రచించడం<br>★ అంత్యాక్షరి ఆట<br>★ వ్యతిరేక పదాల పరిచయం | ★ ఈ సామర్థ్యాన్ని నిరంతర మౌల్య మాపనం చేయాలి<br>★ ప్రతి పాఠంలోని పదాలను కూర్చి రాయాలి<br>★ పదాల అర్థాలు తెలపాలి<br>★ వచనాలు మార్చాలి<br>★ దీనికి సంబంధించిన మౌల్య మాపనా కృత్యాలు రూపొందించాలి.<br>25 అవధులు |

# రాయడం (లేఖనం)

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|---|
| 1. | సంయుక్తాక్షరాలు, ద్విత్వాక్షరాలు, పదాలు వాక్యాలను చూసి (నకలు) రాయడం. | ★ స్పష్టంగా చదవడానికి వాక్యాలను నకలు చేయు నైపుణ్యాన్ని పెంపొందించడం. | ★ సరళ పదాలు<br>★ వాక్యాలు<br>★ వాక్యాలలో సాధ్యమైనంత వరకూ ద్విత్వ, సంయుక్తాక్షరాలు ఉండాలి. | ★ చూచిరాత (కాపీ రైటింగ్)<br>★ అక్షరాన్ని చూపి దాన్ని రాయించడం<br>★ నల్లబల్లపై రాయడం<br>★ అభ్యాసంలోని ప్రశ్నలకు జవాబులు రాయించడం | ★ వాక్యాలు, ద్విత్వాక్షరాలు సంయుక్తాక్షరాలను నకలు చేయించడం<br>25 అవధులు |
| 2. | ఉక్తలేఖనం ద్వారా సంయుక్తాక్షరాలు, పరిచిత పదాలను రాయడం. | ★ ఏదైనా సంయుక్తాక్షరాలు పరిచిత పదాలు చెప్పినప్పుడు తప్పులు లేకుండా రాసే నైపుణ్యాన్ని పెంపొందించడం. | ★ పరిచిత పదాలు ఎక్కువగా వున్న పరిచిత వస్తువులు, ఇంటిలో ఉపయోగించే వస్తువులను సూచించే పదాలు, పరిచిత జంతువుల, పక్షుల గురించిన పదాలు.<br>(జంతు ప్రదర్శన శాల గురించి సరళ వివరణాత్మక గద్య పాఠం) | ★ ప్రతి రోజు కనీసం 10 పదాలు ఉక్త లేఖనం ఇవ్వాలి.<br>★ పరిచిత వస్తువుల పేర్లు పట్టీ రాయించడం<br>★ చిత్రం చూసి పేరు రాయించడం<br>★ పాఠం చదివిన తరువాత చూడకుండా కనీసం 10 సంయుక్తాక్షరాలను/పరిచిత పదాలను రాయించడం | ★ పద పట్టిక వాటి అర్థాలను ఉపయోగించుకొని ఉక్త లేఖనం ఇవ్వాలి.<br>25 అవధులు |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 3. | సూచలను అనుసరించి సరళ వాక్యాలు రాయడం. | ★ సూచనలను అనుసరించి సరళ వాక్యాలను స్వంతంగా రాసే నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం | ★పాఠశాల, ఇల్లు, పరిసరం మరియు వైయక్తికంగా చేయగలిగిన కృత్యాలను అనుకూలమగు సూచనలు | ★ సరళ సూచనలను అనుసరించి సరళ వాక్యాలను రాయడం<br>★ సామెతలను రాయించడం<br>★ ఆలోచించి రాసే కృత్యాలను రూపొందించడం | ★ సరళ సూచనలను తెలిపి సరళ వాక్యాలను రాయించడం<br>★ విద్యార్థి ఆలోచించి చిన్న వాక్యాలను రాసే చిన్న ప్రశ్నలను అడగటం.<br>★ రాసిన జవాబులను పరిశీలించడం<br>25 అవధులు |
| 4. | ఇచ్చిన పదానికి మొదట్లో లేదా చివరలో అక్షరాన్ని చేర్చి కొత్త పదాన్ని రచించడం. | ★ పదానికి మొదట్లో, చివరలో అక్షరాలు లేదా పదాలు చేర్చి అర్థవంతమైన వాక్యాన్ని రచించే సామర్థ్యాన్ని పెంపొందించడం. | ★ చిన్న ఆటలు<br>★ సరళ కృత్యాలకు సూచనలు<br>★ పాఠశాల తోట వంటి సరళ వివరణలు వుండే పాఠం.<br><br>మొదట్లో లేదా చివరలో అక్షరం లేదా పదాన్ని చేర్చితే అర్థవంతమైన పద రచన వచ్చే పదాలు<br>ఉదా:- హారం-<br>ఆహారం వంటివి. | ★ పదాల అంత్యాక్షరి ఆట<br>★ ప్రాస పదాల పట్టిక<br>★ పదం ముందు అక్షరాన్ని చేర్చి అర్థవంతమైన కొత్త పదాల రచన<br>★ ఇదే మాదిరిలో పదం చివర అక్షరాన్ని చేర్చి అర్థవంతమైన కొత్త పదాల రచన | ★ పదాలను ఇచ్చి ప్రారంభములో, చివరలో అక్షరం లేదా పదాన్ని చేర్చి అర్థవంతమైన పదాన్ని రచించడం<br>19 అవధులు |

# మరికొన్ని అభ్యసనా కృత్యాలు/కార్యాచరణాలు (Activities)

## 2వ తరగతి

1. అక్షరాలతో ఖాళీలు నింపడం
2. బొమ్మలను చూసి పేర్లు రాయడం
3. పదాలను చదివి రాయడం
4. పట్టికలోని మహాప్రాణ అక్షరాలను గుర్తుపట్టడం
5. పదాలను జతపరచడం
6. పదాలకు అవసరమైనచోట ఒత్తు చేర్చి చదవడం
7. ధ్వన్యనుకరణ పదాలు – గడగడ, గుడగుడ ఇత్యాది
8. అక్షరాలను తెలిపి పదాలను రూపొందించడం.




9. జతపరచండి
10. అక్షరాలతో మాటలు కూర్చడం గ, పి, పొ, ట్టు, త, ట్ట, అ, ర,
    గట్టు, పిట్ట, పొట్టు
11. ప్రశ్న జవాబులు
12. ఖాళీలు

13. వ్యతిరేక పదాలు, బహువచనాలు
14. తెలుగు నెలలు, తిథులు, నక్షత్రాలు, రాశులు
15. మాటలు సరిచేసి వాక్యాలు రాయడం
16. అభినయ గేయాలు
17. వాక్యాలను వరుసక్రమములో చెప్పడం
18. జంట పదాలు
19. అంత్యాక్షరంతో మొదలయ్యే పదాలు
20. పదపట్టిక

# ప్రథమ భాష – తెలుగు పాఠ్య పుస్తకం
# 3వ తరగతి

- ☞ **పాఠ్యాంశ రూపు రేఖలు**
- ☞ **పాఠం రాయడానికి కొన్ని సామాన్య సూచనలు**
- ☞ **3 వ తరగతి సామర్థ్యాల పట్టిక**
- ☞ **అవధుల కేటాయింపు**
- ☞ **సామర్థ్యానుగుణ పాఠ్యాంశం**

# ప్రథమ భాష – తెలుగు పాఠ్య పుస్తకం
# 3వ తరగతి

## పాఠ్యాంశ సామాన్య రూపురేఖలు

1. ప్రస్తుత పాఠ్యాంశాన్ని తయారు చేసేటప్పుడు రాష్ట్ర పాఠ్యాంశ ప్రణాళిక 2001–2002 మరియు ఎన్. సి. ఎఫ్. 2005 రెండింటిని గమనించడమైనది.
2. మూల కనిష్ఠ అభ్యసనా స్థాయి ఆధారిత సామర్థ్యాలను ప్రస్తుత ఎన్. సి. ఎఫ్. 2005 ఆధారంగా పరిష్కరించడమైనది.
3. పాఠ్యాంశాన్ని శిశు కేంద్రిత సామర్థ్యాధారిత, కార్యాచరణ, ఉత్సాహదాయక సన్నివేశాలను ఆధారం చేసుకొని రూపొందించడమైనది.
4. శిశువు ఇంటి భాషను, ప్రాంతీయ భాషను యథాతథంగా స్వీకరించడానికి అవకాశం కల్పించడమైనది.
5. శిశువు పాఠశాలలో గ్రహించిన జ్ఞానాన్ని నిజజీవితంలో అలవరచుకోవడానికి అవకాశం కల్పించడమైంది.
6. జాతీయ విలువల్ని జాతీయ భావ సమైక్యతకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశంలో అలవరచడమైంది.
7. సరళ శైలి నుండి సంక్లిష్ట శైలికి పాఠ్యాంశాలను కూర్చడమైనది.
8. పాఠ్యాంశంలోనే మౌల్యమాపనం, పాఠ్యాంశ్య విస్తృతి ఎంత ఉండాలో వివరించడమైనది.
9. అవధులను నిర్ణయించుకొని వాటికి తగినట్టుగా పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
10. వ్యావహారిక భాష నుండి దశలవారిగా గ్రాంథిక భాషకు శిశువునుగొనిపోయేలాగ పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
11. దేశం, సమాజం, వృత్తి అపేక్షిత, నిరీక్షిత విలువలను పిల్లల్లో పెంపొందించడానికి అవకాశం కల్పించడమైనది.
12. భాషాభివృద్ధితోపాటు భాషా కౌశల్యాలను సమర్థవంతంగా రూపొందించి అభ్యసన నిరీక్షిత ఫలితాంశాలను పరిగణనకు తీసికోవడమైనది.
13. విద్యా క్షేత్రంలోని నూతన పరిశోధనలు, ప్రయోగాలు మరియు సమీకరణ ఫలితాంశాలను అలవరుచుకోవడానికి అవకాశం కల్పించడమైనది.
14. భాషా విజ్ఞానం ఆధారంగా రూపొందించబడినప్పటికీ ప్రాంతీయ భాషా వైవిధ్యాన్ని పాటించడమైనది.
15. జాతీయ విద్యా విధానం 1986 లో సూచింపబడ్డ పిల్లల సర్వతోముఖ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన తత్వాలను ఆధారం చేసుకొని పాఠ్యాంశాన్ని తయారు చేయడమైనది.
16. నగర, గ్రామీణ విద్యలలోని హెచ్చుతగ్గుల్ని నివారించడానికి హెచ్చు ప్రాధాన్యం ఇవ్వబడింది. పిల్లల మనో వికాస భూమికకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వబడింది.
17. సమర్థవంతమైన అభ్యసనంలో కార్యాచరణం మరియు తదితర సమగ్ర విధానాలను అలవరచుకోవడానికి అవకాశం కల్పించడమైనది.

# ప్రథమ భాష – తెలుగు, 3వ తరగతి

| సామర్థ్యాధారిత అవధుల పట్టిక | | |
|---|---|---|
| | క్షేత్రం | నిర్ణీత అవధులు |
| 1. | వినడం – | 110 |
| 2. | మాట్లాడడం – | 110 |
| 3. | చదవడం – | 110 |
| 4. | రాయడం – | 75 |
| 5. | సేతుబంధం – | 50 |
| | మొత్తం అవధులు | **455** |

| పాఠ్యపుస్తక రచనాధారిత అవధుల కేటాయింపు | | | |
|---|---|---|---|
| | పాఠ్యవిభాగం | సంఖ్య | నిర్ణీత అవధులు |
| 1. | సామర్థ్యాధారిత గద్య పాఠాలు | 13 | 286 |
| 2. | సామర్థ్యాధారిత పద్య పాఠాలు | 07 | 119 |
| 3. | సామర్థ్యాధారిత సేతుబంధం | -- | 50 |
| | | | **455** |

| ప్రతి గద్యం – పద్యంకు అవధుల వితరణ | | | |
|---|---|---|---|
| క్ర.సం. | దశ | గద్యం | పద్యం |
| 1. | పూర్వ సిద్ధత | 02 | 01 |
| 2. | అభ్యసన | 08 | 06 |
| 3. | పునర్బలన (దృఢీకరణ) | 05 | 04 |
| 4. | మౌల్య మాపనం | 04 | 03 |
| 5. | పరిహార బోధన– పునర్బలన కార్యాచరణం | 02 | 01 |
| | | **21** | **15** |

# ప్రథమ భాష – తెలుగు, 3వ తరగతి
# సామర్థ్యాల వివరణ

| | శ్రవణ క్షేత్రం | భాషణ క్షేత్రం | పఠన క్షేత్రం | లేఖన క్షేత్రం |
|---|---|---|---|---|
| | ★ కథన వివరణలు మరియు సామెతలను వినడం మరియు అర్థం చేసుకోవడం. | ★ సరైన ఉచ్చారణతో మాట్లాడడం. | ★ సూచనా ఫలకాలలో గల సరళ సూచనలను చదవడం.<br>★ సహపాఠకు రాతలను చదవడం. | ★ అక్షరాలు, పదాల మధ్య సరైన స్థలాన్ని వదిలి రాయడం. |
| | ★ అపరిచిత సన్నివేశాలను, సంభాషణలను, సంవాదాలను (చర్చలను) అర్థం చేసుకోవడం. | ★ సరైన ఊనిక (స్వరభారం) మరియు అభినయం ద్వారా తెలిసిన సరళ కథలను చెప్పడం. | ★ సరళ కథల పుస్తకాలను బాలల పుస్తకాలను చదవడం. | ★ ఉక్తలేఖనం ద్వారా కొత్త పదాలను రాయడం. |
| | ★ ఆటలు ఆడటం, కార్యాచరణలను కార్య రూపానికి తేవడానికి మౌఖిక సూచనలను అర్థం చేసుకోవడం. | ★ పరిచిత వస్తువుల గురించి వివరించడం. | ★ సుమారు 3000 పదాలను చదివి గ్రహించడం. | ★ సూచనలను అనుసరించి వివరణాత్మక వాక్యాలను రాయడం. |
| | ★ పాఠ్యాంశంలో గల ముఖ్య విషయాలను గుర్తించడం. | ★ తరగతిలో జరిగే చర్చలలో పాల్గొనడం. | ★ పాఠాన్ని చదివి ముఖ్య విషయాన్ని గుర్తించి సంఘటనలను అనుక్రమంగా చెప్పడం. | ★ ఇచ్చిన పదాల ఆధారంగా అర్థవంతమైన వాక్యాలను రాయడం. |
| | ★ పాఠాన్ని విన్న తర్వాత ఎందుకు? ఎలా? ప్రశ్నలకు జవాబులు ఇవ్వడం. | ★ గుంపులో మాట్లాడేటప్పుడు వరుస క్రమాన్ని అనుసరించడం. | ★ పాఠాన్ని చదివిన తర్వాత ఎవరు? ఎప్పుడు? ఎక్కడ? ఎందుకు? అనే ప్రశ్నలకు జవాబులు ఇవ్వడం. | |

# ప్రథమ భాష – తెలుగు, 3వ తరగతి
## వినడం (శ్రవణం)

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు విధాలు | విధానాలు | మూల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | కథనం, వివరణ సామెతలను వినడం, అర్థం చేసుకోవడం. | ★ వినే సామర్థ్యాన్ని పెంపొందించడం.<br>★ తమ పరిసరంలో వినెడి కథనం, వివరణ, సామెతలు అర్థం చేసుకోవడం. | ★ సరళమైన, ఎక్కువగా పరిచయం ఉన్న పిల్లలకు తెలిసినటువంటి పదాలతో కూడిన కథన గీతం. | ★ నీతి ప్రాధాన్యమైన సరళంగా ఉండే కథన గీతాలు.<br>★ హాస్య కథలు (బీర్బల్, తెనాలి రామకృష్ణ కథలు)<br>★ జానపద కథలు, గీతాలు, సరళమైన బాల గేయాలు, కవితలు.<br>ఈ పైన చెప్పిన వాటిలో ఏదైనా ఒకదాన్ని పాఠంగా అలవరచుకోవడం.<br>★ పాఠ్యంశం కాక ఇతర కథన గీతాలు, సామెతలు, మరియు వివరణలను వినడానికి అవకాశం కల్పించి పిల్లలు వినే సామర్థ్యాన్ని పెంపొందించడం.<br>★ వివిధ పరిచిత వస్తువులను గురించి ఉపాధ్యాయులు వివరించి పిల్లలను వినడానికి ప్రేరేపించడం. | ★ విన్న సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి పిల్లలను పాఠంలోని ప్రశ్నల ద్వారా పునరావర్తనం ద్వారా మూల్యమాపనం చేయడం.<br>★ వివిధ కథలు మరియు సామెతలు వినడానికి అవకాశం కల్పించి అర్థం చేసుకొన్నదానిని గుర్తించి దృఢీకరించడం.<br>★ తరగతిలో ఒక విద్యార్థిచే సామెతలు, కథలను చెప్పమని తక్కిన విద్యార్థులకు వినడానికి అవకాశం కల్పించిన తరువాత వారు అర్థం చేసుకొన్న దానిని దృఢీకరించడం.<br>★ ఆ ప్రాంతపు సామెతలు, అక్కడ ఉపయోగించే పదాలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం. |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 2. | అపరిచిత సన్నివేశాలలోని సంభాషణలను, సంవాదం (చర్చ)లను అర్థం చేసుకోవడం. | ★ పిల్లలు అపరిచిత సన్నివేశాలలోని సంభాషణ, చర్చలను విని గ్రహించడం. | ★ సరళమైన సంభాషణ, చర్చలతో కూడిన చారిత్రకాంశాలు లేదా కథలతో కూడిన గద్యం. | ★ విద్యార్థికి అపరిచితమైన సరళ సన్నివేశాలతో కూడిన కొన్ని నాటకాలను పిల్లలచేత అభినయించడం, అభినయించిన నాటకాన్ని తక్కిన పిల్లలకు వినడానికి అవకాశం కల్పించి వారు అర్థం చేసుకోవడానికి సన్నివేశాన్ని సృష్టించడం.<br>★ ఉపాధ్యాయులు పాత్రాభినయం చేసి వినడానికి అవకాశం కల్పించడం.<br>★ పిల్లలకు అపరిచిత సన్నివేశాలను తెలిపి ఉన్న సంభాషణ ద్వారా వినిపించడం. | ★ పాఠ్యాంశంలోని వివిధ సంభాషణలు, చర్చలను అర్థం చేసుకొన్న దాన్ని వివిధ ప్రశ్నల ద్వారా ఇతర మౌల్యమాపనల సాధనాలను ఉపయోగించి మౌల్యమాపనం చేయడం.<br>★ రేడియో, టేప్ రికార్డర్‌ను ఉపయోగించి సంభాషణలు, చర్చలను విని అర్థం చేసుకొనే సామర్థ్యాన్ని పర్యవేక్షించడం. |
| 3. | ఆటలు ఆడేటప్పుడు సరళ మౌఖిక సూచనలను అర్థం చేసుకోవడం. | ★ పిల్లలు దినదిత్యం ఆడే ఆటలు, మరియు ఆట పాటలలో ఇతరులు ఇచ్చే సూచనలను విని అర్థం చేసుకొని సూచనలకు తగినట్టు కార్యాలను నిర్వహించడం.<br>★ సూచనలను అనుసరించడం వలన దాని వల్ల ఏర్పడే అనుకూలతలను తెల్సుకోవడం. | ★ పిల్లలకు అర్థమయ్యే సరళ సూచనలు గల ఆటలను ఆడించడం.<br>ఉదా:- దాగుడుమూతల ఆట, ఆవు-పులి ఆట మొదలయినవి. | ★ పాఠంలోని ఆటను పిల్లలచే సూచనలకు అనుగుణంగా ఆడించడం. ఆటలు ఆడేటప్పుడు పిల్లలు సూచనలను అనుసరించేటట్టు చేయడం.<br>★ పాఠశాలలో వివిధ సందర్భాలలో పిల్లలకు సూచనలు ఇచ్చి వాటిని అనుసరించి కార్యాచరణాలను | ★ పాఠానికి సంబంధించిన విషయాలతో పాటు పిల్లలకు వివిధ సందర్భాలను సృష్టించి సూచనలను ఇచ్చి వారు వాటిని ఎంతవరకు పాటిస్తారో గమనించి దృఢీకరించడం.<br>ఉదా:- ఆవు-పులి ఆట నియమాలను తెలిపి వాటి ప్రకారం ఆటను ఆడించడం.<br>★ గ్రామాలలో ఆడే ఆటలను ఒక |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|---|
| | | | | చేయడానికి అవకాశం కల్పించడం. ★ వివిధ సూచనలున్న కార్యాచరణలను పిల్లలచే చేయించడం. | సమీక్షను పిల్లలచేత చేయించి దాని గురించి ఒక నివేదికను తయారు చేయించడం. ★ పాఠశాలలో వివిధ సూచనలను పిల్లలు అనుసరించే దానిని గమనించి దృఢపరచుకోవడం. |
| 4. | పాఠంలో చెప్పిన ముఖ్య విషయాలను గుర్తించడం. | ★ ఒక పాఠాన్ని విన్న తర్వాత పాఠంలోని ముఖ్య విషయాలను గుర్తించడం. | ★ జాతీయ వ్యక్తులు, పురాణ పురుషుల జీవన చరిత్రలు గురించిన తేలికగా ఉండే పద్యపాఠం. ★ పాఠం సరళంగా, నీతి ప్రాధాన్యతగా ఉండాలి. సరళ పదాలతో ఉండాలి. | ★ పాఠం విన్న తర్వాత వాటిలో ఉన్న ప్రధాన విషయాలను గుర్తించడానికి అవకాశం కల్పించడం. ★ వాక్యాలను, వివరణాత్మక విషయాలను కలిగిన ఒక గద్యభాగాన్ని వినడానికి అవకాశం కల్పించి వాటిలోని ముఖ్యాంశాలను ఎలా తెలుసుకోవాలో తెల్పించడం. | ★ పాఠంలోని ముఖ్య విషయాలకు సంబంధించిన మూల్యామాపనంతో పాటు వేర్వేరు విషయాలను వినడానికి అవకాశం కల్పించి వాటిలోని ముఖ్య విషయాలను గుర్తించడాన్ని గమనించడం. పిల్లలు ఎంతవరకు గుర్తించగలరో పరిశీలించి మార్గదర్శనం ఇవ్వడం. |
| 5. | పాఠాన్ని విన్న తర్వాత ఎందుకనే ప్రశ్నలకు జవాబులు ఇవ్వడం. | ★ ఒక పాఠాన్ని విన్న తర్వాత వాటిని అర్థం చేసుకొని వాటిలో ఉద్భవించే ఎందుకు? ఎలా? మొదలయిన ప్రశ్నలకు జవాబులివ్వడం. | ★ జాతీయ పండుగలు, జాతీయ సమైక్యత మరియు దేశ భక్తికి సంబంధించిన పద్యం/గద్యం. ఉదా:- స్వాతంత్ర్యం కోసం పాటు పడిన జాతీయ వ్యక్తులు, సైనికుల గురించిన పాఠం. | ★ మొదట ఇచ్చిన పాఠాన్ని వినే అవకాశాన్ని కల్పించడం. ★ తరువాత అందులోగల ముఖ్యాంశాలు, సంఘటనలు వాటికి కారణాలను తెలుసుకొనే క్రమాన్ని తెలియజేయడం. లేక పిల్లలచే గుర్తించడానికి అవకాశం | ★ పాఠానికి సంబంధించిన విషయాలతో పాటు పిల్లలకు వివిధ సందర్భాలను తెలిపి అది ఎందుకు? ఎలా? జరిగింది అది జరగడానికి కారణమేమిటి? అనే ప్రశ్నలను అడిగి వాటికి మూల్య మాపనం చేయించడం. ఉదా:- ఆగస్టు 15వ తేదీన ఎందుకు |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| | | | | కల్పించడం.<br>★ పాఠంలో ఎందుకు? ఎలా? మొదలయిన ప్రశ్నలకు జవాబులివ్వడానికి అవకాశం కల్పించడం. | స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటారు?<br>★ గాంధీజీ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుంటే ఏమయ్యేది?<br>★ ఒక విషయాన్ని వినడానికి అవకాశం కల్పించి ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలకు పిల్లలచేతనే జవాబులు రాబట్టడం. |

# ప్రథమ భాష – తెలుగు, 3వ తరగతి
## మాట్లాడడం

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు విధాలు | విధానాలు | మూల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | స్పష్టంగా ఉచ్చరించి మాట్లాడడం | ★ పిల్లలు గ్రహించిన విషయాలను పదాలను అభివృద్ధి చేయడానికి భాషలోని వివిధ స్వర ధ్వనులను అర్థం చేసుకొని స్వచ్ఛమైన వాక్యాలను స్పష్టమైన ఉచ్చారణతో మాట్లాడడం. | ★ పిల్లలు పరిసరాలకు సంబంధించిన పాఠానికి అనుగుణంగా<br>ఉదా:– అడవి, నది, జాతర, బస్టాండు మొదలయిన వాటికి సంబంధించిన పాఠాలు సరళ పదాలతో కూడి ఉండాలి.<br>★ అయితే భాష యొక్క అన్ని ధ్వనులతోకూడిన పాఠ్య పుస్తకం రచించాలి.<br>★ వస్తువే మాట్లాడడం.<br>(పిల్లలో వస్తువులాగా మాట్లాడడం). | ★ ఉపాధ్యాయులు స్పష్టమైన ఉచ్చారణను కల్గియుండాలి.<br>★ పాఠాన్ని స్పష్టంగా ఉచ్చారణ దోషం లేక చదివి, పిల్లలు అలాగే చదవడం ఎలా? దానికి ముందు ఏ అక్షరాన్ని ఎలా ఉచ్చరించాలి అని స్పష్టంగా తెలియపర్చడం.<br>★ పిల్లలు అదేరీతిలో ఉచ్చరించడానికి అలవరుచుకోవడం.<br>★ విశేష పదాలను జీపట్టీ తయారు చేసి పిల్లలచేత చెప్పించడం.<br>★ నాలుక తడబడే (మడత నాలుక పదాలు) టంగ్ ట్విస్టర్‌లను ఉపయోగించి పిల్లల ఉచ్చారణను స్పష్టపరచడం.<br>ఉదా:– నల్లకుంకుమ ఎర్ర కుంకుమ, గాదెలో కందిపప్పు గాదెకింద పందికొక్కు మొదలయినవి. | ★ పాఠంలోని అభ్యాసంలో మాటలాడడానికి ఎక్కువ అవకాశం కల్పించే కార్యాచరణలను చేయడానికి అవకాశం కల్పించడం.<br>★ వస్తువుల గురించి మాట్లాడడం.<br>★ పిల్లల మధ్య సంభాణను ఏర్పరచి వారి ఉఛ్ఛారణను గమనించి సరైన మార్గదర్శనం ఇవ్వడం.<br>★ స్పష్టతను గుర్తించడానికి పిల్లలచే కఠిన పదాలను చదివించడం.<br>★ పాఠాన్ని పిల్లలచే చెప్పించడం.<br>★ కథ, కవిత్వం, కథనం యథాతథంగా పునరుచ్చరించడానికి అవకాశాన్ని |
| 2. | సరైన ఊనిక, మరియు ఆంగిక అభినయం ద్వారా తెలిసిన సరళ కథలను చెప్పించడం. | ★ పిల్లలు సమయ సన్నివేశాల పాత్రల స్వభావానికి తగిన ధ్వనితో స్వర | ★ ఒక సరళమైన కుతూహలభరితమైన (ఉత్తేజపూరితమైన) ఆసక్తి విషయాలు గల నాటకం. | ★ ఉపాధ్యాయులు తగిన ఊనిక, సరళ అభినయం ద్వారా కథను చెప్పడం. | |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| | | భారంతో మరియు సరళ ఆంగిక అభినయంద్వారా తెలిసిన కథలను వివరించడం మరియు అర్థపూర్ణంగా మాట్లాడడం. | ★ పాఠం పాత్రాభినయనానికి వివరణకు తగినట్లుగా ఉండాలి. | ★ పిల్లలకు తెలిసియున్న వివిధ కథలను అదే రీతిలో వినిపించడం.<br>★ సరళ అభినయ అభ్యాసానికి అవకాశం కల్పించడం.<br>★ సరళ పాత్రలున్న చిన్న నాటకాలను పిల్లలచే ఆడించి వారి ఉచ్చారణ స్పష్టతను గమనించి తగిన మార్గదర్శనం ఇవ్వాలి.<br>★ అనౌపచారికంగా పిల్లల సంభాషణను గమనించి తప్పులను సరిదిద్దాలి. | కల్పించాలి.<br>★ పాఠశాలలో వివిధ కార్యక్రమాలు విద్యార్థుల వివిధ సభ, సమావేశాలలో స్వతంత్రంగా నిరూపించడం, ప్రసంగం (ఉపన్యాసం) నాటకంలో అభినయం మొదలయిన వాటికి అవకాశం కల్పించి పిల్లలు స్వరంలో గల అభినయాన్ని గమనించి మౌల్యమాపనం చేయాలి.<br>★ ఆంగిక అభినయానికి అవకాశం ఉన్న విషయాలకు సంబంధించి ఆశుభాషణను ఏర్పరచడం. |
| 3. | పరిచితమైన వస్తువుల గురించి వివరించడం. | ★ తెలిసిన వస్తువుల గురించి తనదే అయిన రీతిలో వివరించడం. | ★ విద్యార్థికి పరిచయమైన సృజనాత్మకతకు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చే వస్తువులకు సంబంధించిన పద్యం.<br>ఉదా:- ఆదర్శ పాఠశాల, సాంబారు పదార్థం, వాహనం, ఆహార పదార్థం మొదలయిన విషయాలు. | ★ పాఠంలో గల వస్తువుల వివరణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చి ఉపాధ్యాయులు వివరించడం.<br>★ ఎలాంటి వివరణనైనా చెప్పేటప్పుడు గమనించవలసిన వివరణను తెలియజేయడం.<br>(వస్తువు, విషయం, వాటి నిర్మాణం, వాటి ఉపయోగం మొదలయినవి) | ★ పాఠానికి సంబంధించిన వివిధ రకాల విషయాలను పుస్తకం ద్వారా మౌఖికంగా వివరణను ఇవ్వమని తెలియజేయడం.<br>★ ఆశుభాషణం, చిన్న వ్యాసాలు రాయించి చదివించడం.<br>★ తెలిసిన పరిచితమైన వస్తువులు గురించి మాట్లాడించడం. |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మూల్యమాపనం |
|---|---|---|---|---|---|
| | | | | ★ పిల్లలకు పరిచితమైన వివిధ వస్తువులను వివరించి చూపించడం.<br>★ పిల్లలు దానిని విని అర్థం చేసుకొన్నట్లు గమనించి సరైన మార్గదర్శనం ఇవ్వడం. | ★ చర్చలను ఏర్పరచడం మొదలైనవి.<br>అవధులు – 15 |
| 4. | తరగతిలో జరిగే చర్చలలో పాల్గొనడం. | ★ చర్చను విని అర్థం చేసుకొని ఆలోచించి చర్చలో తాను కూడ విషయాన్ని వ్యక్త పరచడం మరియు కష్టమైన ప్రశ్నలను అడగడం. | ★ పంచ తంత్ర కథలలో గల వివిధ ప్రాణుల మధ్య జరిగే సంవాద కథలు (చర్చ).<br>★ పిల్లల మధ్య చర్చను ఏర్పాటుచేయడం. | ★ పాఠంలో గల చర్చలు, సంవాదాలు అర్థం చేసుకోవడానికి కార్యాచరణలను ఏర్పరచుకో వడం.<br>★ చర్చా పోటీలలో భాగం వహించడానికి అవకాశం కల్పించడం.<br>★ చర్చలలో పాల్గొని అందులోని ప్రతిక్రియను వ్యక్తపరచడానికి అవకాశం కల్పించడం.<br>★ చర్చా పోటీలలో పాల్గొనేటప్పుడు దానిని వంతులు వారిగా తెలియజేయడం.<br>★ చర్చలను విని దానిని ప్రతిబింబించే సామర్థ్యాన్ని పెంపొందించడం. | ★ పాఠానికి సంబంధించిన సామర్థ్యాన్ని పరీక్షించడానికి సరైన కార్యాచరణాలను ఏర్పరచడం.<br>★ అంత్యాక్షరి ఆటను ఆడించడం.<br>★ పాఠశాలలో ఉన్న వారితో, ఇతరులతో, ప్రసిద్ధ వ్యక్తులతో, రైతులతో, కార్మికులతో చర్చలను ఏర్పాటు చేయడం.<br>★ చర్చలు జరిగేటప్పుడు విద్యార్థుల ప్రతిక్రియ, పాల్గొనే రీతిని గమనించడం.<br>అవధులు – 21 |
| 5. | గుంపులో మాటలాడేటప్పుడు వంతును అనుసరించడం. | ★ గుంపులో లేక సంవాదంలో సంభాషణ సంధర్భాలలో వంతు కోసం వేచి యుండడాన్ని | ★ పిల్లల పరిసర వ్యాప్తిలో గుంపులో మాట్లాడేటప్పుడు వంతును అనుసరించడం. | ★ పాఠంలో గల సంభాషణను ఉపాధ్యాయులు తగిన సరియైన ఊనికతో చెప్పడం. | ★ సామర్థ్యానికి అనుగుణంగా పాఠం ద్వారా మూల్యమాపనని చేయడం.<br>★ వేర్వేరు సందర్భాలు ఇచ్చి పిల్లలను |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| | | అనుసరించే పద్ధతిని పెంపొందించడం. | ★ ప్రాణుల పాత్రలతో వంతులతో మాటలాడే సందర్భాలున్న కుతూహల భరితమైన ఒక కథ. | ★ గుంపులలో మాటలాడేటప్పుడు ఎందుకు వంతును అనుసరించాలో తెలియజేయడం.<br>★ పిల్లలకు ఒక విషయాన్ని ఇచ్చి గుంపులో మాటలాడ్డానికి అవకాశాన్ని కల్పించడం.<br>★ అదే విషయం పై వంతును అనుసరించి మాటలాడడానికి అవకాశాన్ని కల్పించడం.<br>★ పైనచెప్పిన రెండు సందర్భాలలో ఏది ఉత్తమమని పిల్లలే తీర్మానించడానికి అవకాశాన్ని కల్పించడం. | మాటలాడమని చెప్పి, వారు మాటలాడే రీతిని గమనించడం.<br>★ వేర్వేరు సహజ సందర్భాలలో పిల్లలు వంతును అనుసరించే విధానాన్ని గమనించడం.<br><br>అవధులు – 21 |

# ప్రథమ భాష – తెలుగు, 3వ తరగతి
## చదవడం

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు విధాలు | విధానాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|---|
| 1. | సూచనా ఫలకంలో ఉన్న సరళ సూచనలను చదవడం. | ★ విద్యార్థి దిన నిత్యం చూసే వివిధ సూచన ఫలకాలలో గల సూచనలను చదివి వాటికి స్పందించడం. | ★ సూచనా ఫలకం, వాల్ పోస్టర్లు (భిత్తి పత్రాలు) సమాచారాలు కలిగియున్న ఒక సరళ గద్యం.<br>★ ఇందులో ప్రాంతీయ పరిసరం, మరియు సన్నివేశాలకు ప్రాధాన్యతను ఇవ్వడం.<br>★ రంగులతో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ వంటి సూచనలను గుర్తించేలా చేయడం. | ★ పాఠ్యభాగంలో ఉపయోగించిన సూచనా ఫలకం మరియు వాల్ పోస్టర్లను పరిచయం చేయించడం.<br>★ వాల్ పోస్టర్లు, సూచనా ఫలకాలను ఎందుకు ఉపయోగిస్తారు? వాటి ఉపయోగమేమి? అనే వాటిని తెలియ జేయడం.<br>★ పాఠశాలలో వేర్వేరు సందర్భాలలో ఉపయోగించిన వివిధ వాల్ పోస్టర్లను చదవడానికి అవకాశం కల్పించడం. | ★ సామర్థ్య అభ్యాసనాన్ని పరీక్షించడానికి గల సన్నివేశాలను ఏర్పరచి సరళ సూచనలను చదివించడం.<br><br>అవధులు – 21 |
| 2. | సహపాఠకుల చేతి రాతలను చదవడం. | ★ ఇతర పిల్లల చేతిరాతను తమ తరగతి యొక్క ఇతర పిల్లలు చదివి అర్థం చేసుకోవడం. | ★ తరగతిలో గల పిల్లల చేతిరాతను చదవడం.<br>★ పిల్లల చేతి రాతలో ముద్రించిన ఒక సరళ విషయం ఉన్న లేఖ | ★ చేతి రాతలోని లేఖలను ఉపాధ్యాయులు ఎదుట స్పష్టంగా చదివి తెల్పడం.<br>★ పిల్లలకు వేర్వేరు విషయాల్నిచ్చి వివరాలను రాయించి దానిని పరస్పరం మార్పిడి చేసి వారిచేతనే చదివించడం.<br>★ చదివేటప్పుడు ఏర్పడే తప్పులను సరిదిద్దడం. | ★ పాఠానికి సంబంధించినటువంటి అభ్యాసాలను చేయించడం.<br>★ పిల్లల రాతలను పరస్పరం మార్పిడి చేయించి చదివించడం.<br>★ చదివిన దానిని కాపీ (నకలు) చేయించి పరిశీలించడం. |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 3. | సులభమైన కథల పుస్తకాలు మరియు బాలల పుస్తకాలను చదవడం. | ★ చదివే అభ్యాసాన్ని పెంచుకోవడం. చదివిన దానిని బాగా అర్థం చేసుకోవడం. | ★ పిల్లల సామర్థ్యానికి అనుగుణంగా సులభమైన కథల పుస్తకాలను చదవడం.<br>★ కుతూహలం కల్గించే జంతువుల పాత్రలు గల సరళ కథలు.<br>ఉదా:- పంచతంత్ర కథలు | ★ పాఠంలోని కథను ఉపాధ్యాయుడు ఉత్తేజకరంగా చెప్పడం.<br>★ అలాంటి కథలు ఎక్కడెక్కడ దొరుకుతాయి తెలిపి చదివే ఆసక్తిని ఎక్కువ చేయడం.<br>★ పాఠశాలలోని గ్రంథాలయంలోని సులభమైన కథల పుస్తకాలను పిల్లలకు ఇచ్చి చదివించడం. | ★ పాఠానికి సంబంధించిన సామర్థ్యాధారిత మౌల్యమాపనం చేయడం.<br>★ సరళమైన కథల పుస్తకాలు మరియు బాలల పుస్తకాలు ఇచ్చి చదివించి, చదివిన వాటని దృఢపరచుకోవడం.<br>అవధులు - 21 |
| 4. | సుమారు 3000 పదాలు చదివి గ్రహించడం. | ★ పిల్లలు ఈ తరగతి ముగిసేటప్పటికి సుమారు 3000 పదాలను చదివి గ్రహించే సామర్థ్యాన్ని పెంచుకోవడం. | ★ పిల్లలు తమ మానసిక వయస్సుకు తగినట్లు వెనుకటి తరగతిలో చదివిన పదాలకు అనుగుణంగా క్రొత్త పదాలను చదివి గ్రహించడం.<br>★ ఎక్కువ కష్టం కాని ఇంతకు ముందు పరిచయం కాని ఎక్కువ పదాలను పొందిన వివరణాత్మక గద్యం.<br>ఉదా:- వీర మహిళ | ★ పాఠంలోని క్రొత్త పదాలకు అర్థాలను తెలియజేస్తూ పిల్లలకు తెలియజేయడం.<br>★ మూడవ తరగతిలోని క్రొత్తగా పరిచయం చేసిన పదాలను పునరావృతం చేసుకోవడం.<br>★ క్రొత్త పదాలను స్వతహాగా చదివి గ్రహించే సామర్థ్యాన్ని ఎక్కువ చేయడం. | ★ కొత్త పదాలతో వాక్యాలు తయారు చేసి వాటి అర్థాన్ని తెలిపి రాయించడం.<br>★ పాఠంలోని కొత్తపదాలను ఎన్నుకొని రాయడం, పరిశీలించడం.<br>★ ఒక డబ్బాలో కొత్త పదాలు రాసిన చీటీలను వేసి ఒక్కొక్క పిల్లవానిచే తీయించి మాట్లాడించడం.<br>అవధులు - 21 |
| 5. | పాఠాన్ని చదివి దానిలోని ముఖ్య విషయాలను గుర్తించి ఘటనలను క్రమంగా చెప్పించడం. | ★ కొన్ని సంఘటనల ఆచూకీ ఇచ్చినపుడు వాటినుండి అనౌచిత్యాలను గుర్తించడంతో బాటు చదివిన ముఖ్యాంశాలను గుర్తించవలెను. | ★ కొన్ని సరళ సంఘటనలతో కూడిన ఏదైనా పండుగకుసంబంధించిన పద్యం:- - పద్యం ప్రధానాంశాలతో కూడి ఉండాలి. | ★ పద్యం యొక్క అర్థాన్ని తెలిపి అందులోని వివిధ సంఘటనలను వరుస క్రమంలో జాబితా తయారు చేయించడం. | ★ పాఠాన్ని ఆధారం చేసుకొని మౌల్యమాపనం.<br>★ ఒక సంఘటనను ఇచ్చి అందరి వివిధ విషయాలను క్రమానుగతంగా జోడించడం. |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| | | | | ★ పాఠాన్ని చదివిన పిమ్మట దానిలో ఏవిషయానికి ప్రాధాన్యం ఇవ్వాలి అనే విషయాన్ని తెలియజేయడం. | ★ సంఘటనలు రాసిన మెరుపు అట్టలను ఇచ్చి క్రమ పద్ధతిలో జోడింపజేయడం.<br>★ విద్యార్థి జీవితంలోని సంఘటనలను క్రమ పద్ధతిలో జోడించి రాయించడం.<br>అవధులు – 15 |
| 6. | పాఠాన్ని చదివిన తరువాత ఎవరు? ఎప్పుడు? ఎక్కడ? ఎందుకు? మరియు ఏమి? అనే ప్రశ్నలకు జవాబులు చెప్పడం. | ★ ఒక పాఠాన్ని చదివిన తీరు, రాత అందులో వచ్చేది ఎవరు? ఎప్పుడు? ఎక్కడ? ఎందుకు? అనే ప్రశ్నలకు జవాబు చెప్పే సామర్థ్యాన్ని పొంది ఉండడం.<br>★ పాఠాన్ని చదివిన తరువాత దానిలోని సంఘటనలను కార్యకారణ సంబంధాలను వెదకటం.<br>★ సరళమైన పద్యాలు చదివిన పిమ్మట విద్యార్థి స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించడం. | ★ వివిధ రకాలైన ప్రశ్నలను రూపొందించడానికి అనుకూలమైన సరళ విషయంతో కూడిన ఒక పద్యం.<br>★ *బాలగేయాలు* సంకలనమునుండి పాఠ్యాన్ని గ్రహించవచ్చు. | ★ పాఠాన్ని అర్థం అయ్యేటట్లు చెప్పడం.<br>★ పాఠాన్ని చదివే అవకాశాన్ని కల్పించి పాఠ్యాంశానికి సంబంధించి ఎవరు? ఏమి? మరియు ఎందుకు? అనే ప్రశ్నలకు జవాబులు రాబట్టడం. | ★ పాఠాన్ని చదివిన పిమ్మట ఎవరు? ఎప్పుడు? ఎక్కడ? ఎందుకు? అనే ప్రశ్నలకు అడిగిన సమాధానాలను రాబట్టడం.<br>★ విద్యార్థి నిజజీవితానికి సంబంధించి ఎవరు? ఎప్పుడు? అనే ప్రశ్నలను అడిగి జవాబులు రాబట్టడం.<br>★ పది ప్రశ్నల ఆట ఆడించడం.<br>★ విద్యార్థులను రెండు గుంపులుగా విభజించి ప్రశ్నోత్తరాల ఆట ఆడించడం.<br>★ సన్నివేశాలు ఉన్నకార్డులను ఇచ్చి దానికి సంబంధించిన ప్రశ్నలను అడగడం.<br>★ చిత్రాల గుర్తుని ఇచ్చి ఆచిత్రాలకు సంబంధించిన ప్రశ్నలను అడిగి జవాబు రాబట్టడం. |

# ప్రథమ భాష – తెలుగు, 3వ తరగతి
## లేఖనం

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు విధాలు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | అక్షరాలు మరియు పదాలను సరైన పద్ధతిలో క్రమానుగతంగా తగిన అంతరంతో రాయడం. | ★ అక్షరం యొక్క పరిమాణం సరియైన అంతరంతో రాయడం మరియు పదాలను రాసేటపుడు సరియైన పద్ధతిని క్రమాన్ని ఉపయోగించి రాసే నేర్పరితనాన్ని పెంపొందించడం. | ★ సులభమైన విషయాలతో కూడిన స్వాతంత్ర్య పోరాట వీరుల జీవిత చిత్రణలు (వ్యక్తి చిత్రాలు) | ★ పాఠాన్ని బోధించిన పిమ్మట అక్షరానికి అక్షరానికి, పదానికి, పదానికి, వాక్యానికి, వాక్యానికి మధ్య అంతరం ఉండవలసిన అవసరాన్ని సరైన క్రమాన్ని తెలియచెప్పడం.<br>★ చూచిరాత రాయడం. | ★ ఉక్త లేఖనం<br>★ వాక్యాలను రాయించడం.<br>★ వివిధరకాలైన ముఖ్యాంశాలు<br>★ ఒక పదంలోని అక్షరాన్ని ఇచ్చి పదాన్ని పూరించమనడం.<br>★ వాక్య సమూహాలను పదబంధాలను రచింపచేయడం.<br>★ చూచిరాత రాయించడం, అక్షరాల పదాల మధ్య గల అంతరాన్ని గమనింపచేయడం. |
| 2. | ఉక్తలేఖనం ద్వారా అపరిచిత పదాలను పరిచయం చేయడం. | ★ ఉక్త లేఖనం ద్వారా అపరిచిత పదాలను గుర్తించిరాయుగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం. రాయడంలో నేర్పరితనాన్ని పెంపొందించుకోవడం. | ★ ఎక్కువగా పరిచయం లేని పదాలతో కూడిన జానపద గేయాలు. | ★ పాఠాన్ని అర్థమయ్యేటట్లు చెప్పడం.<br>★ పద్యంలోని కొత్త పదాల జాబితా తయారు చేయించడం.<br>★ పదాల అర్థాలను తెలుసుకొని ఉక్త లేఖనం రాయించడం.<br>★ పిల్లలకు తెలిసిన అన్ని పదాలను వారి చేతనే రాయించడం. పిల్లల చేత పదాలు చెప్పించి | ★ కొత్త పదాల ఉక్తలేఖనం.<br>★ పిల్లల చేత పదాలను పరస్పరం చెప్పించి రాయించడం.<br>★ పిల్లల వయస్సుకు తగిన పదాల జాబితాను తయారు చేసి ఉక్త లేఖనం రాయించడం. |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| | | | | తప్పులను సరిదిద్దడం.<br>★ మెరుపు జాబితాలోని పదాలను ఇచ్చి చూచి రాయమని చెప్పడం. | ★ పాఠానికి సంబంధించిన మౌల్య మాపనం. |
| 3. | సూచనలను అనుసరించి వివరణాత్మక వాక్యాలను రాయడం. | ★ సూచనలను ఇచ్చేటప్పుడు మార్గ దర్శకరచనలను చేయడంతో పాటు తామే సొంతంగా వాక్యాలను రాసే సామర్థ్యాన్ని పొందిఉండడం.<br>★ వాక్య రచనలో సూచనల అవసరాన్ని గుర్తించడం. | ★ సూచనలను అనుసరించి వివరణాత్మక వాక్యాలను రాసేపనులు.<br>★ గ్రామీణ కళలను (లేక) కుటీర పరిశ్రమలను గురిచి పరిచయం చేసే ఆసక్తికరమైన గద్యపాఠాలు. | ★ పాఠాన్ని అర్థమయ్యే విధంగా బోధించడం.<br>★ పాఠంలోని సూచనలను వివరించడం.<br>★ సూచనలను అనుసరించి వివరణాత్మక వాక్యాలను రాసే విధానాన్ని తెలియజెప్పడం.<br>★ సూచనల యొక్క అవసరాన్ని గ్రహింపజేయడం. | ★ సూచనలను అనుసరించి వాక్య రచన చేయించడం.<br>★ ఒక విద్యార్థి సూచనలను ఇవ్వగా తక్కిన విద్యార్థులు వాక్యాలను రాసేటట్లు చేయడం.<br>★ వ్యాసాలను రాయించడం. |
| 4. | ఇచ్చిన పదాల ఆధారంగా అర్థ పూర్ణ వాక్యాలను రచించడం. | ★ పదాల మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తించి అర్థపూర్ణమైన వాక్యాన్ని నిర్మించడం. | ★ ఒక సరళ వాక్యంతో కూడిన చిత్రకథ. ఈ చిత్ర కథలలో జంతువులే పాత్రధారులై ఉండాలి.<br>★ ఈ జంతువుల మధ్య సంభాషణ జరగాలి. | ★ పద్యాన్ని అర్థమయ్యే విధంగా బోధించడం.<br>★ పాఠంలో వచ్చే పదాలను ఉపయోగించి అర్థ పూర్ణ వాక్యాన్ని రచించడం.<br>★ వాక్యాలను గురించి తెలియజేయడం.<br>★ వాక్యం ఏవిధంగా ప్రారంభమౌతుంది? ఏవిధంగా ముగుస్తుంది? అని తెలియజెప్పడం. | ★ పాఠాల ఆధారంగా మౌల్యమాపనం.<br>★ పదాలను రాసి చూచిరాత రాయించడం.<br>★ పదాలను ఇచ్చి వాక్యరచన చేయించడం.<br>★ వాక్యంలో సగ భాగాన్ని ఇచ్చి పూర్తి చేయమనడం. |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 5. | గుంపులో మాట్లాడేటపుడు వరుస క్రమాన్ని అనుసరించడం. | ★ గుంపులో సంవాద చర్చ, సంభాషణ సంధర్భాలు వరుస క్రమంగా అనుసరించే సామర్థ్యాన్ని పెంపొందించడం. | ★ పిల్లలు పరిసరాలకు అనుగుణంగా ఉండాలి.<br>★ గుంపులో మాట్లాడేటప్పుడు వరుస క్రమాన్ని అనుసరించాలి.<br>★ ప్రాణుల పాత్రల వరుసననుసరించి మాటాడే సందర్భంలో ఉత్సాహ భరితంగా ఉండే ఒక కథ. | ★ పాఠంలోని మాటలను ఉపాధ్యాయుడు సరైన స్వరంతో చెప్పడం.<br>★ గుంపులో మాట్లాడేటప్పుడు వరుస క్రమాన్ని ఎందుకు అనుసరించాలని తెల్పడం.<br>★ గుంపులోని పిల్లలకు ఒక విషయాన్ని ఇచ్చి మాట్లాడే అవకాశం కల్పించడం.<br>★ అదే విషయాన్ని వరుస క్రమంగా మాట్లాడే అవకాశం కల్పించడం.<br>★ పై రెండు సందర్భాలను ఇచ్చి ఏది ఉత్తమమైనదో తీర్మానించడానికి పిల్లలకే అవకాశాన్ని కల్పించడం. | ★ సామర్థ్యాన్ని అనుసరించి పాఠ్యాంశంలోని పాఠానికి అనుగుణంగా మౌల్య మాపనం చేయడం.<br>★ వివిధ సందర్భాలను పిల్లలచే మాట్లాడడం తెల్పి వారు మాట్లాడే రీతిని గమనించడం.<br>★ మాట్లాడేటప్పుడు వరుస క్రమాన్ని అనుసరించే విధానాన్ని గమనించడం.<br>★ వివిధ సామాన్య సందర్భాలలో వరుస క్రమాన్ని అనుసరించే విధానాన్ని గమనించడం. |

# 3వ తరగతి
# మరిన్ని అభ్యసనా కృత్యాలు / కార్యాచరణలు

1. ప్రశ్నలు – జవాబులు
2. వ్యతిరేక పదాలు
3. ఖాళీలు పూరించండి.
4. బహువచనాలు
5. పదాలకు అర్థాలు
6. పద బంధం
7. విరామ చిహ్నాలతో ఆట
8. ఇచ్చిన పదాలతో వీలయినన్ని పదాలు రాయడం
9. గుంపుకు చెందని పదాలను గుర్తించడం
10. పోలికలు రాయడం
11. వాక్యాలను వరుస క్రమంలో రాయడం
12. పదాలనుపయోగించి కథ చెప్పండి
13. సరియైన పదాలతో ఖాళీలు, ఇచ్చిన పదాలవంటి మరికొన్ని పదాలు రాయడం.
14. ఇచ్చిన అక్షరాలతో వీలైనన్ని పదాలను రాయడం.
15. పదాలతో సరైన వాక్యాలు రాయడం
16. ఎటునుండి చదివినా అర్థం వచ్చే మూడక్షరాల పదాలు రాయడం.
17. పొడుపుకథలు
18. పాఠంలోని రెండక్షరాల, మూడక్షరాల పదాలు వెదకి రాయడం

19. అక్షరాలు తారుమారుగా వుంటే సరిచేసి రాయడం.
20. జంట పదాలు
21. మాట్లాడకుండా అభినయించడం.
22. సరైన పదాలు

    a)జరజరా పాక డం

    b)మిల మిల మెరవడం ............. మొదలైనవి.
23. చిత్రాన్ని చూసి కథను చెప్పడం.
24. నామవాచకాలు, సర్వనామాలు రాయడం.
25. నీవు బెంగుళూరు వెళ్ళితే ఏం చూస్తావు?

# ప్రథమ భాష – తెలుగు పాఠ్యాంశం

## 4వ తరగతి

**అంశాలు :–**

1. **పాఠ్య పుస్తక రచనకు ముందు గమనించాల్సిన అంశాలు**

2. **అవధి వితరణా పట్టి (కోష్ఠకం)**

3. **సామర్థ్యాలకు అనుగుణంగా గద్య, పద్యాలను రూపొందించడానికి అవసరమైన పాఠ్య ప్రణాళిక**

# ప్రథమ భాష – తెలుగు పాఠ్య పుస్తకం
# 4వ తరగతి

## పాఠ్యాంశ సామాన్య రూపురేఖలు

1. ప్రస్తుత పాఠ్యాంశాన్ని తయారు చేసేటప్పుడు రాష్ట్ర పాఠ్యాంశ ప్రణాళిక 2001-2002 మరియు ఎన్. సి. ఎఫ్. 2005 రెండింటిని గమనించడమైనది.
2. మూల కనిష్ఠ అభ్యసనా స్థాయి ఆధారిత సామర్థ్యాలను ప్రస్తుత ఎన్. సి. ఎఫ్. 2005 ఆధారంగా పరిష్కరించడమైనది.
3. పాఠ్యాంశాన్ని శిశు కేంద్రిత సామర్థ్యాధారిత, కార్యాచరణ, ఉత్సాహదాయక సన్నివేశాలను ఆధారం చేసుకొని రూపొందించడమైనది.
4. శిశువు ఇంటి భాషను, ప్రాంతీయ భాషను యథాతథంగా స్వీకరించడానికి అవకాశం కల్పించడమైనది.
5. శిశువు పాఠశాలలో గ్రహించిన జ్ఞానాన్ని నిజజీవితంలో అలవరచుకోవడానికి అవకాశం కల్పించడమైంది.
6. జాతీయ విలువల్ని జాతీయ భావ సమైక్యతకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశంలో అలవరచడమైంది.
7. సరళ శైలి నుండి సంక్లిష్ట శైలికి పాఠ్యాంశాలను కూర్చడమైనది.
8. పాఠ్యాంశంలోనే మూల్యమాపనం, పాఠ్యాంశ్య విస్తృతి ఎంత ఉండాలో వివరించడమైనది.
9. అవధులను నిర్ణయించుకొని వాటికి తగినట్టుగా పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
10. వ్యావహారిక భాష నుండి దశలవారిగా గ్రాంథిక భాషకు శిశువునుగొనిపోయేలాగ పాఠ్యాంశాన్ని సిద్ధపరచడమైనది.
11. దేశం, సమాజం, వృత్తి అపేక్షిత, నిరీక్షిత విలువలను పిల్లల్లో పెంపొందించడానికి అవకాశం కల్పించడమైనది.
12. భాషాభివృద్ధితోపాటు భాషా కౌశల్యాలను సమర్థవంతంగా రూపొందించి అభ్యసన నిరీక్షిత ఫలితాంశాలను పరిగణనకు తీసికోవడమైనది.
13. విద్యా క్షేత్రంలోని నూతన పరిశోధనలు, ప్రయోగాలు మరియు సమీకరణ ఫలితాంశాలను అలవరుచుకోవడానికి అవకాశం కల్పించడమైనది.
14. భాషా విజ్ఞానం ఆధారంగా రూపొందించబడినప్పటికీ ప్రాంతీయ భాషా వైవిధ్యాన్ని పాటించడమైనది.
15. జాతీయ విద్యా విధానం 1986 లో సూచింపబడ్డ పిల్లల సర్వతోముఖ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన తత్వాలను ఆధారం చేసుకొని పాఠ్యాంశాన్ని తయారు చేయడమైనది.
16. నగర, గ్రామీణ విద్యలలోని హెచ్చుతగ్గుల్ని నివారించడానికి హెచ్చు ప్రాధాన్యం ఇవ్వబడింది. పిల్లల మనో వికాస భూమికకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వబడింది.
17. సమర్థవంతమైన అభ్యసనంలో కార్యాచరణం మరియు తదితర సమగ్ర విధానాలను అలవరచుకోవడానికి అవకాశం కల్పించడమైనది.

# 4వ తరగతి ప్రథమ భాష – తెలుగు పాఠ్య పుస్తక రచనకు ముందు గమనించాల్సిన అంశాలు

**గద్య, పద్యాల మొత్తం సంఖ్య 20కి మించకుండా ఉండాలి. (సామర్థ్యానికి ఒకటి)**

***వితరణ :–***

1. పద్యం – 7
2. పాఠాలు – 8
3. నాటకం – 2
4. వినోద చిత్రకథ – 1
5. లేఖ – 1
6. సంభాషణం – 1

***1. పద్యాలు :–***

1. రాష్ట్ర భాషాభిమానానికి సంబంధించిన పద్యాలు
2. పరిసరాలను జాగృతిచేసే పద్యాలు
3. వేమన (3 పద్యాలు) – సుమతీ (3 పద్యాలు) శతక పద్యాలు
4. దేశ భక్తి, సమైక్యతకు సంబంధించినవి.
5. ప్రాస ప్రధాన పద్యం
6. ఊహకు, కలలకు (స్వప్నానికి), సృజనశీలతకు సంబంధించిన కవితలు.
7. పద్యాల ఆశయాలను పేర్కొనాలి.

పద్యాలు ఉపాధ్యాయులందరూ రాగంతో పాడేలా ఉండాలి. ప్రతి పద్యం 4 పంక్తులు ఉండాలి. సాధ్యమైతే ఒక గేయకథ ఉండాలి.

***2. పాఠాలు :–***

1. దేశ భక్తికి, ప్రజల ఆస్థి రక్షణకు సంబంధించినవి.

2. స్వాతంత్ర్య పోరాటానికి, త్యాగానికి సంబంధించినవి.
3. సాహస బాలల లేక మహావ్యక్తుల గురించిన పాఠం.
4. భారతీయ క్రీడలకు సంబంధించిన పాఠం.
5. పరిసరం, పరిసర మాలిన్యం, దాని పరిణామాల గురించి
6. వ్యవసాయం, రైతు, వ్యవసాయ కార్మికుల గురించి
7. వీర నారీమణులకు సంబంధించిన పాఠం
8. ఆదర్శ వ్యక్తుల చిత్రణం (వ్యక్తి విశిష్టత)
9. చారిత్రక సంఘటనలు, స్థలాల గురించి

అన్ని పాఠాలు సంబంధిత చిత్రాలతో 21-22 పుటలకు మించకుండా ఉండాలి. ప్రతి పాఠంలో కూడా కనీసం రెండు లేక మూడు చిత్రాలు ఉండాలి. గద్య పాఠాలు సరళమైన సామెతలు, పొడుపు కథలు, నానుడులతో కూడి ఉండాలి. చిత్రాలు లింగ సమానత ఉండాలి.

***3. నాటకం :–*** 1. పౌరాణిక 2. సాంఘిక (సామాజిక సమస్యలు, హాస్యంతో కూడినవి) కనీసం 1 నుండి 4 పాత్రలకు పరిమితమై పెద్ద పెద్ద సంభాషణలు లేకుండా పాత్రల మాటలు రెండు లేక మూడు వాక్యాలకు మించకుండా ఉండాలి. 3 లేక 4 దృశ్యాలు ఉండి చిత్రాలతో కూడి రెండు లేక మూడు పుటలు ఉండాలి.

***4. హాస్య చిత్ర కథ :–*** చందమామ, బాలమిత్ర మొదలయిన వాటిలోవున్న కథవుండాలి. దీనిలో మనోరంజనతో పాటు నీతి కూడా వుంటే మంచిది.

***5. చిత్ర కథ :–*** నీతికి ప్రాధాన్యత వుంటే మంచిది. రామకృష్ణ పరమహంస, వివేకానందుడు, బుద్ధుని జీవన చరిత్రకు, బోధనలకు సంబంధించిన కథలు.

***6. లేఖ :–*** లేఖ ఒక పుటకు మించకుండా వుండాలి. ప్రసిద్ధ కవుల, సాధకుల చేతి రాతతో చేర్చవచ్చు. దీనితో పాటు కార్యాచరణలలో ప్రసిద్ధ వ్యక్తులు ఇచ్చిన సందేశాలు (వారి మాటల్లో) వుండాలి.

***7. సంభాషణలు :–*** అగ్ని ప్రమాదం, క్లిష్ట సమయాలలో సైనిక సేవ (వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలలో సైన్య సహాయం వంటి) ప్రథమ చికిత్స, రసాయనిక ఎరువులు, కీటకనాశకాల నుండి కలిగే దుష్పరిణామాలు మొదలయిన వాటి గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులకు మధ్య సంభాషణ వుండేలా పాఠం వుండాలి.

(యాత్రలు, చారిత్రక స్థలాల సందర్శనలు మొదలైన సందర్భాలు కూడా చేర్చవచ్చు)

***ముద్రణ :-*** బొమ్మలను స్పష్టంగా, వర్ణ రంజితంగా ముద్రించాలి. అక్షరాలు 2 లేదా 3 వుండాలి.

***8. మౌల్య మాపనం :-*** ప్రతి పాఠానికి, పద్యానికి, నాటకానికి సంబంధించి ఒక పదం, ఒక వాక్యం, రెండు వాక్యాల జవాబులు వచ్చే ప్రశ్నలు, ఖాళీలు, జతపరచడం, గుంపుకు చేరని పదం, 1వ పదానికి, 2వ పదానికి గల సంబంధం గుర్తించి, 3వ 4వ పదం రాయడం, సమానార్థక పదాలు, వ్యతిరేక పదాలు, పద బంధం మొదలైన వాటిని సందర్భానికి తగినట్లు రూపొందించాలి. ఇంతేగాక సామర్థ్యానికి తగినట్లుగా కార్యాచరణలు ఇవ్వాలి.

***9. ధ్వని ముద్రణ (క్యాసెట్, సి.డి.) :-*** 4వ తరగతిలో ఉత్తమ భాషా నైపుణ్యాన్ని పెంపొందించడంకోసం ఒక ధ్వని ముద్రణ లేక సి.డి.ని ఇవ్వడం మంచిది. ఇందులో 2,3 పద్యాలు, సంభాషణలు, ప్రసంగాలు, వ్యావహారిక భాష మరియు ప్రసిద్ధ కవుల మాటలు ఉంటే మంచిది.

**క్షేత్రానుగుణంగా అవధుల వితరణ**

| క్షేత్రం | నిగదిత అవధులు |
|---|---|
| వినడం (శ్రవణం) | 87 |
| మాట్లాడడం (భాషణం) | 99 |
| చదువడం (పఠనం) | 114 |
| రాయడం (లిఖితం) | 78 |
| సేతు బంధం | 42 |
| **మొత్తం** | **420** |

**పాఠ్య పుస్తక రచన ఆధారంగా అవధుల వితరణ**

| పాఠ్య విభాగం | సంఖ్య | నిగదిత అవధి |
|---|---|---|
| సామర్థ్యాధార గద్యం | 13 | 273 |
| సామర్థ్యాధార పద్యం | 7 | 105 |
| సేతు బంధం | | 42 |
| | | **420** |

**ప్రతి గద్య పద్య బోధనకు అవసరమైన అవధుల వితరణ**

| దశ | గద్యం | పద్యం |
|---|---|---|
| పూర్వ సిద్ధత | 2 | 1 |
| అభ్యసనానికి పూరక కృత్యం | 8 | 6 |
| పునర్బలనం | 5 | 4 |
| మౌల్యమాపనం | 4 | 3 |
| పరిహార బోధన | 2 | 1 |
| **మొత్తం** | **21** | **15** |

# ప్రథమ భాష – తెలుగు, 4వ తరగతి
## వినడం (శ్రవణం)

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | వ్యాప్తి మరియు విధాలు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | పరిచిత సన్నివేశాలలో సరళ భాషణలను విని అర్థం చేసుకోవడం. | ★ భాషణాన్ని విని అర్థం గ్రహించడం.<br>★ ఎవరు? ఎప్పుడు? ఏ విషయం గురించి మాట్లాడారు? అని తెలుసుకోవడం. | ★ పాఠశాలలో ఆచరించే స్వాతంత్ర్య దినోత్సవం మొదలైన గద్య భాగం.<br>★ సమావేశాలలో మాట్లాడడానికి (ప్రసంగించడానికి) గద్యాన్ని రూపొందించడం.<br>★ ముఖ్యోపాధ్యాయులు – ఉపాధ్యాయులు – ముఖ్య అతిథులు చేసే ప్రసంగంలా ఉండాలి. | ★ పాఠంలో ఇచ్చిన స్వాతంత్ర్య దినోత్సవం గురించిన ప్రసంగం వినడానికి అవకాశం కల్పించడం.<br>★ పాఠశాలలో ఆచరించే జాతీయ పండుగల గురించి ప్రసంగాలు చేయడం.<br>★ బాలల దినోత్సవం పరిసర దినోత్సవాల గురించి ఉన్న క్యాసెట్లను (ధ్వని ముద్రణ) విద్యార్థులకు వినిపించడం. | ★ పాఠంలో ఇచ్చిన స్వాతంత్ర్య దినోత్సవం గురించి ప్రశ్నలను అడిగి జవాబులు పొందడం.<br>★ ప్రసంగం సారాంశాన్ని చెప్పించడం.<br>★ బాలల దినోత్సవం, పరిసర దినోత్సవం గురించి క్యాసెట్లలో గల ప్రసంగానికి సంబంధించిన ప్రశ్నలు అడగడం. |
| 2. | అపరిచిత సన్ని వేశాలలో గల సంభాషణ మరియు చర్చలను అర్థం చేసుకోవడం. | ★ ఏక కాలంలో ఇద్దరు లేక ముగ్గురు పాల్గొన్న సంభాషణలు విని అర్థం చేసుకోవడం.<br>★ ఏదైనా ఒక విషయం గురించి ఇద్దరి మధ్య జరిగే చర్చను విని అర్థం చేసుకోవడం.<br>★ సంబాషణలో, చర్చలో ఎవరు పాల్గొన్నారన్న దాన్ని తెలుసుకోవడం.<br>★ సంబాషణ, చర్చల ఆవశ్యకతను తెలుసుకోవడం. | ★ రైల్వే స్టేషన్‌కు వెళ్ళి యాత్రికులతో చర్చించిన చారిత్రక స్థలాల గురించి సంభాషణను గద్యంగా రూపొందించడం. | ★ పాఠంలో ఇచ్చిన యాత్రికుల మధ్య చారిత్రక స్థలాల గురించి జరిగిన సంభాషణను ఉపాధ్యాయులు చదివి విద్యార్థులకు వినిపించడం.<br>★ సంభాషణంలో గల ముఖ్యాంశాలను తెలియచేయడం.<br>★ జాతరలోని విశేషాల గురించి విద్యార్థులతో సంభాషణను ఏర్పరచి ఇతర విద్యార్థులు వినడానికి అవకాశం కల్పించడం. | ★ పాఠంలోని సంభాషణలోని ముఖ్యాంశాల గురించి ప్రశ్నలను అడిగి నేర్చుకున్నదాన్ని దృఢ పరచుకోవడం.<br>★ సంభాషణలో ఎవరు పాల్గొన్నారు? ఏ విషయం గురించి? ప్రశ్నించడం.<br>★ సంభాషణలో గల ముఖ్యాంశాల గురించి మౌఖిక ప్రశ్నలు అడగడం. |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మూల్యాపనం |
|---|---|---|---|---|---|
| 3. | ఆటలు ఆడడం మరియు సరళ కార్యారచణలు చేయడంలో ఇచ్చే మౌఖిక సూచనలను అర్థం చేసుకోవడం. (గద్యం). | ★ సూచనా క్రమాలను అనుసరించే ఆవశ్యకతను తెలియజేయడం.<br>★ సూచనలను అనుసరించి ఇచ్చిన కార్యాచరణలు చేయడం. | ★ పాఠశాల వార్షికోత్సవానికి సిద్ధత గురించి పాఠశాల ఆవరణ శుభ్రత, వైయక్తిక శుభ్రత కార్యక్రమాలలో భాగం వహించడం గురించి సూచనల క్రమాలు ఉన్న పాఠం. | | |
| 4. | ఇచ్చిన పాఠంలోని విషయాలు మరియు సంఘటనలలో గల సరళ కార్యకారణ సంబంధాలను గుర్తించడం. (పద్యం) | ★ సంఘటన యొక్క కాలాను క్రమాన్ని తెలుసుకొనడం.<br>★ విన్నతరువాత ఆ సంఘటన జరగడానికి కార్యకారణ సంబంధాన్ని గుర్తించడం. | ★ తన పరిసరంలో జరిగే సంఘటనలు మరియు తెలిసిన సమాచారాల మధ్య కార్యకారణ సంబంధాన్ని గుర్తించడం.<br>ఉదా:- *నీటి బిందువు వేడెక్కి ఆవిరికావడం* వంటి పద్యాలను ఇవ్వడం. (*భర్తృ హరి పద్యం*) | ★ పాఠంలో ఇచ్చినటువంటి పద్యాన్ని చెప్పడం, విద్యార్థులు వినడం.<br>★ పద్యంలోని కార్యకారణ సంబంధాలను గుర్తించడం.<br>★ ఒక రూపం నుంచి మరో రూపానికి పరిణమించే కారణాలను అర్థమయ్యేలా చేయడం.<br>★ బోధకులు కాలాల గురించి తెలియజేయడం. | ★ పాఠంలోని నీటిబిందువు గురించిన పద్యాన్ని వినిపించడం.<br>★ మంచు గడ్డ ఆవిరి వేడినీటి ఆవిరి ఇత్యాది అంశాల గురించి ప్రశ్నించి వినికిడి మూలక సామర్థ్యాలను దృఢపర్చుకోవడం.<br>★ కాలాల గురించి, వివిధ కాలాలలో మనం ధరించే దుస్తుల గురించి మౌఖిక ప్రశ్నలను అడగడం. |
| 5. | విన్న తర్వాత ఎందుకు? ఎలా? ప్రశ్నలకు జవాబులివ్వడం. (పద్యం) | ★ విన్న తర్వాత ఎందుకు? ఎలా? ప్రశ్నలకు వివరణాత్మకంగా జవాబులు ఇవ్వడానికి సమర్థుల వుతారు.<br>★ సరళ కార్యకారణ సంబంధాన్ని గుర్తించి (విని) జవాబులివ్వడం. | ★ ఒక సంఘటన సంభవించడానికి కారణాలను గుర్తించాలి.<br>★ కథనం, కవితను పద్య రూపంలో ఇవ్వడం.<br>ఉదా:- లవణరాజు కల(గురజాడ అప్పారావు) ఇత్యాది. | ★ ఇచ్చిన పద్యాన్ని ఉపాధ్యాయుడు రాగయుక్తంగా చెప్పడం.<br>★ విద్యార్థులు కూడా పద్యాన్ని చెప్పాలి<br>★ పద్యంలోని ముఖ్యాంశాలకు అర్థం చెప్పడం.<br>★ సామర్థ్యానికి సంబంధించిన కొన్ని ప్రశ్నలను అడగడం. ఉదా:- | ★ పద్యంలోని కొన్ని పాదాలను చెపిపడం.<br>★ పద్యంలో వచ్చు సంధర్భాలకు తగిన ఎందుకు ఎలా ప్రశ్నలను అడిగి జవాబులు రాబట్టడం.<br>★ సామర్థ్యాన్ని నేర్చుకున్నారా లేదా అని తెలుసుకోవడం.<br>★ ప్రశ్నలకు సమంజసంగా జవాబులు ఇచ్చారనడాన్ని ఉపాధ్యాయుడు గుర్తించాలి. |

# ప్రథమ భాష – తెలుగు, 4వ తరగతి
## మాట్లాడడం

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | వ్యాప్తి మరియు విధాలు | విధానాలు | మూల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | అనర్గళంగా మాట్లాడడం | ★ స్పష్ట ఉచ్చారణతో అనర్గళంగా మాట్లాడటం.<br>★ మాటల చాతుర్యంలోని గొప్పతనాన్ని తెలుసుకోవడం.<br>★ మాట్లాడడంలోదోషాలను గుర్తించి, సరిచేసుకోవడం. | ★ తన ఇల్లు, బడి, సముదాయాలనికి తగినట్లుగా అనర్గళంగా మాట్లాడడం.<br>★ విన్న, చదివిన, తన అనుభవానికి వచ్చిన విషయాల గురించి శబ్ద, స్వర భారాలతో సరైన ఉచ్చారణతో మాట్లాడడం.<br>★ (సామాజిక నాటకం ఇవ్వాలి) | ★ మాటల గొప్పతనాన్ని తెలపడం.<br>★ మాటల కొన్ని లక్షణాలను తెలపడం.<br>★ ఇచ్చిన పాఠాన్ని (నాటకం) ఉపాధ్యాయుడు స్పష్ట ఉచ్చారణ శబ్ద స్వరభారాలతో అనర్గళంగా చదవడం - విద్యార్థులు అనుకరించడం.<br>★ విద్యార్థులచేత నాటకం వేయించడం.<br>★ అప్పటికప్పుడు మాట్లాడే పోటీలు ఏర్పాటు చేయడం.<br>★ వస్తువు, ప్రాణి, పక్షులు తానే అని భావించి మాట్లాడడం.<br>★ అప్పటికప్పుడు మాట్లాడే పోటీలలో పిల్లలు అనర్గళంగా మాట్లాడగలరా అని గమనించడం<br>★ చెప్పిన మాటలు అనర్గళంగా ఉన్నాయని నిర్ధారించుకోవడం. | ★ పాఠంలోని కొన్ని పాత్రలను అభినయించమని చెప్పి ధృవపరచుకోవడం.<br>★ ముఖ్య అంశాలను చెప్పించడం.<br>★ పాత్రల మాటలను రాయించడం. |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|---|
| 2. | సమర్థవంతంగా కంఠపాఠాన్ని అప్పజెప్పడం. | ★ విషయాన్ని జ్ఞాపకం చేసుకొని సమర్థవంతంగా కంఠపాఠాన్ని అప్పజెప్పడం. | ★ కనీసం 5 – 20 పంక్తులను జ్ఞాపకం చేసుకొని కంఠపాఠం అప్పజెప్పడం.<br>★ వేమన శతకం, దాశరథీ శతకం, సుమతీ శతకం మొదలైన వానిలోని పద్యాలను ఇవ్వాలి. – 5 | ★ ఉపాధ్యాయుడు పద్యాలను ఊనికతో చెప్పడం.<br>★ విద్యార్థులు విని అనుకరించడం.<br>★ ప్రతి ఒక్కరికీ పద్యాలను నేర్చుకోవడానికి అవకాశం కల్పించడం.<br>★ ఒక సంఘటనను తెలిపి పిల్లలచే పునరుచ్చరించమని తెలపడం. | ★ పాఠంలోని పద్యాలను ప్రతి ఒక్కరికీ చెప్పించి నేర్పించడం.<br>★ పద్యంలోని ముఖ్యాంశాలను గుర్తించమని తెల్పడం.<br>★ పద్యంలోని సారాంశాన్ని చెప్పించడం.<br>★ విన్న సంఘటనను చెప్పించడం. |
| 3. | అపరిచిత వస్తువుల గురించి వివరించడం. | ★ సమాచారాన్ని సంగ్రహించే నైపుణ్యాన్ని పెంచడం.<br>★ తాను సంగ్రహించిన సమాచారాన్ని అనర్గళంగా సమర్థవంతంగా వివరించడం. | ★ తన చుట్టూ ఉన్న అపరిచిత వస్తువుల గురించి సమాచారం చెప్పడం.<br>ఉదా:- టి.వి., రేడియో, దూరవాణి మొదలయిన వాటి గురించి.<br>★ వీటి ఉపయోగం, మొదలైన వివరాలను పొందినటువంటి గద్యపాఠం (సమూహ మాధ్యమాలు) | ★ ఇచ్చిన పాఠంలోని వస్తువులను ప్రదర్శించి వాటి సమాచారాన్ని చదివి చెప్పడం.<br>★ వాటిని తాకడం, సాధ్యమైతే ఉపయోగించడానికి అవకాశం కల్పించడం. | ★ పాఠ్యాధారిత వస్తువుల గురించి సమాచారం అడిగి సరైన జవాబులను రాబట్టడం.<br>★ కొన్ని వస్తువులను ఇచ్చి ఉపయోగాల గురించి ప్రశ్నలను అడగడం. |
| 4. | తరగతులలో జరిగే సరళ సంవాదాలు మరియు చర్చలలో పాల్గొనడం | ★ సంవాదాలు మరియు చర్చలలో ఆసక్తితో పాల్గొనడం.<br>★ సంవాద, చర్చలలోని ముఖ్యాంశాలను తెలుసుకోవడం.<br>★ మాట్లాడడాన్ని పరిపుష్ట పరచుకోవడం. | ★ నిత్యజీవితంలో జరిగే సంవాదాలు మరియు చర్చలలో పాల్గొనడం.<br>★ మొక్కల పెంపకం గురించి ఉపాధ్యాయుడు, పిల్లలతో చర్చించే పాఠం ఇవ్వాలి. | ★ పాఠంలో ఇచ్చిన గద్యంలోని చర్చను చదివి అర్థంచెప్పడం<br>★ తరగతిలో మొక్కల పెంపకం మరియు ఇతర పంటల గురించి ప్రాయోగికంగా చర్చ ఏర్పాటు చేయించాలి. | ★ (పాఠ్యాధారిత మూల్యమాపన) మౌఖికంగా ప్రశ్నలను అడిగి జవాబులు రాబట్టడం.<br>★ పాఠంలోని విషయాన్ని ఇచ్చి విద్యార్థులచే చర్చ చేయించడం. |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| | | | | ★ పోస్టాఫీసు, బ్యాంకుల గురించి ఇద్దరు లేక ముగ్గురు సంవాదం జరపమని ఇతరులు వినమని చెప్పాలి. | ★ వినిన సంవాదాన్ని విద్యార్థులు యథాతథంగా సంవాదాన్ని జరపడం. |
| 5. | వాడుక భాష, గ్రాంధిక భాషల మధ్యగల వ్యత్యాసాన్ని నేర్చుకోవడం. జానపద గేయం. | ★ వాడుక భాషలోని పదాల అర్థాన్ని తెలుపడం.<br>★ గ్రాంథిక భాష లక్షణాలను తెలుసుకోవడం. | ★ గ్రామీణ ప్రదేశాలలోని వాడుక భాష మరియు గ్రాంథిక భాషల మధ్య గల వ్యత్యాసం.<br>★ జానపద గేయాన్ని ఇవ్వడం. | ★ పాఠంలో ఇచ్చిన జానపద గేయాలను ఉపాధ్యాయులు రాగయుక్తంగా పాడడం. విద్యార్థులు వినడం.<br>★ విద్యార్థులతో ఇంటిలో జరిగే సంభాషణలు చేయించి, అక్కడ వచ్చే వాడుక భాష పదాలకు, గ్రాంధిక పదాలను వెదకమని పిల్లలకు చెప్పడం. | ★ పాఠ్యాధారిత త్రిపదులలో వాడుక పదాలకు గ్రాంధిక పదాలను చెప్పించడం.<br>★ వాడుక భాష, గ్రాంథిక భాషల వ్యత్యాసాన్ని అడగడం.<br>★ విన్న సంభాషణను సంపూర్ణంగా గ్రాంథిక భాషలలో చెప్పుమని తెలపడం.<br>★ వాడుక భాషకు గ్రాంథికాలను రాయించడం. |

# ప్రథమ భాష – తెలుగు, 4వ తరగతి
## చదవడం

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | వ్యాప్తి మరియు విధాలు | విధానాలు | మూల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | హాస్య చిత్రాలను మరియు కర పత్రాలను చదవడం. (హాస్య చిత్రకథ) | ★ చదివే అభిరుచిని పెంపొందించుకోవడం.<br>★ చదవడం ద్వారా మనోరంజనం పొందడం.<br>★ చిత్రాల ద్వారా సమాచారాన్ని సంగ్రహించడం.<br>★ చిత్రాలను చూసి ఊహించడం. | ★ ప్రసిద్ధి చెందిన తెనాలి రామకృష్ణుని గురించిన బొమ్మలతో కూడిన హాస్య కథ.<br>★ కనిష్టం 4 నుండి 6 చిత్రాలను గల హాస్యచిత్ర కథ. | ★ పాఠంలో ఇచ్చిన చిత్ర సహిత హాస్య కథను ఉపాధ్యాయుడు చదివి దాని అర్థాన్ని వివరించడం.<br>★ బాలమిత్ర, బొమ్మరిల్లు, మొదలయిన వాటిలో ప్రకటించబడిన హాస్య చిత్ర కథలను పిల్లల చేత చదివించడం.<br>★ కార్యాలయ కర పత్రాలను చదివించడం. | ★ పాఠ్యాధారిత మూల్యమాపనం చేయించడం.<br>★ పాఠంలో హాస్య ప్రసంగాలను చెప్పించడం.<br>★ హాస్య చిత్రకథ గురించి కృత్యాలలో ఇచ్చిన ముఖ్యాంశాలను పెంపొందించడం.<br>★ కర పత్రాలను చదివించడం. |
| 2. | ఇతరుల చేతిరాతలను, చేతిరాతలోని లేఖ (పత్రాలను) చదవడం. | ★ చేతి రాత లేఖ (పత్రా)లను చదవడం.<br>★ ఉత్తమ చేతి రాత లక్షణాలను తెలుసుకొంటారు.<br>★ చక్కని చేతిరాతను అలవాటు చేసికొనడానికి ప్రయత్నిస్తారు.<br>★ లేఖ (పత్రా)లను చదివే నైపుణ్యాన్ని పెంచుకుంటారు. | ★ చేతిరాతతో ఉన్న (పత్రం) లేఖ. విద్యార్థి తన తోటి విద్యార్థికి తాను చూసిన జంతుప్రదర్శనశాల గురించి లేఖ చదవడం.<br>★ ఒక పుట ఉండాలి. | ★ పాఠంలో ఇచ్చిన లేఖను ఉపాధ్యాయుడు చదివి అర్థాన్ని వివరించడం.<br>★ చక్కని చేతిరాత లక్షణాలను తెలుపడం.<br>★ లేఖల విషయాన్ని తెలపడం<br>★ చక్కని చేతిరాతను అలవాటు చేసుకోవడానికి ప్రేరేపించడం.<br>★ ప్రసిద్ధ కవులురాసిన వాటిని చదివించడం. | ★ పాఠ్యాధారిత మూల్యమాపనం చేయడం.<br>★ పాఠంలో హాస్య ప్రసంగాలను చెప్పించడం.<br>★ హాస్య చిత్ర కథ గురించి కృత్యాలలో ఇచ్చిన ముఖ్యాంశాలను చెప్పించడం.<br>★ కర పత్రాలను చదివించడం. |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| | | | | ★ తోటి విద్యార్థులు రాసిన వివిధ లేఖలను చదివించడం. | |
| 3. | పిల్లల నియత కాలిక పత్రికలను చదవడం (పద్యం) | ★ నియత కాలిక పత్రికల కథలు, ప్రాసగీతాలను చదవడం.<br>★ చదవడం ద్వారా సమాచారాన్ని సంగ్రహించడం.<br>★ తాను చదివిన పత్రికలలోని విషయాలను నిత్య జీవితంలో అలవర్చుకొనడం. | ★ పిల్లల కథలు, ప్రాసగీతాలు, మనోరంజన చిత్ర కథలను చదువుట.<br>★ చందమామ, బొమ్మరిల్లు, బాలమిత్రలలో ప్రకటించబడిన పిల్లల గీతాలు.<br>★ 14 నుండి 16 పంక్తులు గల బాలగీతం. | ★ పాఠంలో ఇచ్చిన పద్యాన్ని రాగయుక్తంగా, హావ భావాలతో చెప్పుట, విద్యార్థులు ఆలకించి, అనుకరింప చేయడం.<br>★ నియత కాల పత్రికలలో కథ, హాస్య ప్రసంగాలను ఉపాధ్యాయుడు సంగ్రహించి విద్యార్థుల చేత చదివించడం. | ★ పద్యాన్ని చెప్పించడం.<br>★ ముఖ్యాంశాలను చెప్పించడం.<br>★ ప్రశ్నల ద్వారా పద్యంలోని సారాంశాన్ని చెప్పించడం.<br>★ పద్యాన్ని రచించిన కవి, సందర్భాలను ప్రశ్నలు అడిగి జవాబులు చెప్పించడం.<br>★ విన్న కృత్యాలలోని ముఖ్యాంశాలను ప్రశ్నల ద్వారా జవాబులు రాబట్టడం.<br>★ నియత కాలిక పత్రికలలో లేఖనలను సంగ్రహించి పిల్లలచేత చదివించడం. |
| 4. | సుమారు 4000 పదాలను చదివి గ్రహించడం. | ★ శబ్ద సంపదను పెంపొందించుకోవడం.<br>★ కనీసం 4000 పదాలను చదివి గ్రహించడం.<br>★ కొత్త కొత్త పదాలను చదివి గ్రహించడం. | ★ కొత్త పదాలను కలిగి ఉండాలి.<br>★ విజాతి సంయుక్తాక్షరాలు గల పదాలుండాలి.<br>★ రాష్ట్ర , భాష మరియు చారిత్రక సంఘటనలుగల ఒక పాఠం. | ★ ఇచ్చిన గద్యపాఠాన్ని చదివి అర్థం చెప్పడం.<br>★ సమానార్థక పదాలను గుర్తించి, పర్యాయ పదాలను ఇవ్వడం.<br>★ పిల్లల పుస్తకాలను, పిల్లలకిచ్చి చదివించడం. మిగతా పిల్లలు వినాలి.<br>★ పొడుపు కథలు, సామెతలను పిల్లల నుండి సంగ్రహించి తరగతిలో | ★ పాఠంలో ఇచ్చిన విషయానికి సంబంధించిన ప్రశ్నలడిగి జవాబులు పొందడం.<br>★ కొత్త పదాలను పట్టీ చేయడం.<br>★ పిల్లలు చదివిన పుస్తకాలలోని ముఖ్యాంశాలను అడగడం.<br>★ పిల్లలు సంగ్రహించిన పొడుపు కథలు, సామెతల్ని చదివించి అర్థం అడగడం.<br>★ 3వ తరగతిలోని 3 వేల పదాలను పట్టిక చేయించడం. |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 5. | పాఠంలోని విషయాలు మరియు సంఘటనలలో గల సరళ కార్యకారణ సంబంధాలను చెప్పడం (కథలు, కవితలు) | ★ సంఘటనలకు కారణం, పరిణామాలను తెలుసుకొనడం.<br>★ వైజ్ఞానిక మనోభావాలను పెంపొందించుకొనడం. | ★ నిత్య జీవితంలో తన చుట్టూ జరిగే సంఘటనలకు కారణం, పరిణామాలను గుర్తించడం. | చదివించడం.<br>★ పాఠంలో ఇచ్చిన పద్యం హావ భావ సహితంగా రాగయుక్తంగా చదవడం. విద్యార్థులు వినడం.<br>★ ప్రమాదాలు, ప్రథమచికిత్స మొదలైన సంఘటనలను తరగతిలో వ్యంగ్య ప్రదర్శన ఏర్పాటు చేసి కార్యకారణ సంబంధం చెప్పించడం. | ★ పాఠంలోని కార్యకారణ సంబంధాల గురించి ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టడం.<br>★ చూసిన సంఘటనలకు కారణ, పరిణామాలను గుర్తించుమని చెప్పడం. |
| 6. | పాఠాన్ని చదివిన తర్వాత ఎలా? ఎందుకు? ప్రశ్నలకు జవాబులివ్వడం. సాహస బాలుడు (జీవిత చరిత్ర) | ★ వివరణాత్మక జవాబులివ్వడం.<br>★ చదివిన సంఘటనలకు సంబంధించిన సందేహాలను పరిహరించుకోవడం. | ★ సాహస బాలుల / పరమ వీర చక్ర ప్రశస్తులను పొందిన వారి జీవిత చరిత్ర.<br>★ పాఠంలో వచ్చే విషయాలలోని సంఘటనలకు సంబంధాన్ని గుర్తించడం.<br>★ ఎందుకు జరిగింది?<br>★ ఎలా జరిగింది? మొదలనైనవి. | ★ పాఠంలో ఇచ్చిన జీవిత చరిత్రలోని సంఘటనలను ఊనికతో చదవడం.<br>★ పరిసర కాలుష్యం గురించి తెలిపి ఎందుకు? ఎలా? ప్రశ్నలను అడగడం. | ★ పాఠ్యాధారిత మౌల్యమాపనం.<br>★ ముఖ్యాంశాలను ప్రశ్నల ద్వారా జవాబులు రాబట్టడం.<br>★ విన్న విషయానికి సంబంధించిన ప్రశ్నలను అడగడం. |

# ప్రథమ భాష – తెలుగు, 4వ తరగతి
## రాయడం

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | వ్యాప్తి మరియు విధాలు | విధానాలు | మౌల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 1. | అందంగా మరియు స్పష్టంగా రాయడం. (పద్యం) | ★ అక్షరానికి అక్షరానికి మధ్య అంతరం, పదానికి పదానికి మధ్య సరైన అంతరాన్ని రాతలో ఉపయోగించడం.<br>★ సరళంగా, తప్పులేకుండ రాయడం.<br>★ రాయడంలో లోపాన్ని గుర్తించడం. | ★ రాష్ట్ర భాషాభిమానాన్ని వ్యక్త పరచే పద్యాలు.<br>★ గరిష్టం 16 – 20 పంక్తులు ఉండాలి.<br>★ సరళమైన తెలుగు భాషలో ఉండాలి. | ★ పాఠంలో ఇచ్చిన పద్యాన్ని ఉపాధ్యాయుడు రాగయుక్తంగా చెప్పడం, పిల్లలు వినడం.<br>★ పద్యంలోని కొన్ని పాదాలను నల్లబల్లపై స్పష్టంగా రాసి, పిల్లలను నకలు చేయమని చెప్పడం.<br>★ త, క్ష, ణ, ఛ, వ ఈ అక్షరాలను రాయడం గురించి తెల్పాలి. | ★ పాఠ్యాధారిత మౌల్యమాపనం.<br>★ పిల్లలు రాసిన దానిని పరిశీలించడం.<br>★ విద్యార్థులు రాసిన దానిని విద్యార్థుల చేతనే మౌల్యమాపనం చేయించడం.<br>★ పై పంక్తిలో రాసిన వాటిని పరిశీలించడం.<br>★ త, క్ష, ణ, ఛ, వ ఈ అక్షరాలను పిల్లలచేత నల్లబల్లపై రాయించడం. |
| 2. | ఉక్తలేఖనం ద్వారా ఎక్కువ వాడుకలో ఉన్న విరామ చిహ్నాలను ఉపయోగించి రాయడం.<br>(పౌరాణిక నాటకం) | ★ విరామ చిహ్నాలను అన్ని సందార్భాలలో సమర్థవంతంగా వాడడం.<br>★ విరామ చిహ్నాలను గుర్తించడం.<br>★ చిహ్నాలను ఉపయోగించే సందర్భాలను తెలుసుకొనడం.<br>★ ఉక్తలేఖనం తప్పు లేకుండా రాయడం. | ★ ఎక్కువ వాడుకలో ఉన్న విరామ చిహ్నాలు ఉండే ఒక పాఠం.<br>ఉదా:– పౌరాణిక నాటకం. | ★ పాఠంలో ఇచ్చిన నాటకాన్ని ఉపాధ్యాయుడు చదవాలి. | ★ పాఠ్యాధారిత ప్రశ్నలకు జవాబులు రాయించడం.<br>★ పాత్రలనిచ్చి వారి మాటలను రాయించడం.<br>★ విరామ చిహ్నాల ఉపయోగాన్ని కచ్చితంగా తెలుసుకొనడం.<br>★ విన్న సంఘటనలను సంవాద రూపంలో ఉన్న వాక్యాలు సరిగా ఉన్నవా లేదా అని ధృవపరచడం. |

| | సామర్థ్యాలు | ఉద్దేశ్యాలు | పరిధి మరియు పద్ధతులు | విధానాలు | మూల్యమాపనం |
|---|---|---|---|---|---|
| 3. | సూచనలను అనుసరించి విరామ చిహ్నలతో పేరాలను రాయడం. (గద్యం) | ★ ఒక విషయం గురించి తప్పులు లేకుండా విరామ చిహ్నలనుంచి పేరాలను రాయడం. | ★ సాహసానికి సంబంధించిన ఒక సంఘటన.<br>ఉదా:- అల్లూరి సీతారామరాజు | ★ ఇచ్చిన పాఠాన్ని ఉపాధ్యాయుడు విరామ చిహ్నలను అనుసరించి చదవడం.<br>★ విద్యార్థులు వింటారు.<br>★ ఉపాధ్యాయుడు కొన్ని వస్తువులను చూపి వాటి గూరించి చెప్పాలి. విద్యార్థులు వినాలి. తర్వాత వారు ఒక పేరాలో రాయడం. | ★ పాఠ్యాధారిత మూల్య మాపనం.<br>★ పాఠంలోని కొన్ని వాక్యాలు రాయించి, విరామ చిహ్నలను ఉపయోగించడం గురించి ధృవపరచుకొనడం.<br>★ ఉపాధ్యాయుడు చెప్పిన దానిని జ్ఞాపకం చేసికొని ఒక పేరాను రచించడం. ఉపాధ్యాయుడు పరిశీలించడం. |
| 4. | సరళ క్రియాత్మక నియమాలను అర్థంచేసికొని వాక్యాలను రచించడం. | ★ పదానికి పదానికి మధ్యగల సంబంధాన్ని గుర్తించడం.<br>★ నామవాచకాలు, క్రియా పదాల గురించి తెలియజేయడం. | ★ దేశ భక్తిని (పెంపొందించు) చాటే ఒక గద్యం.<br>ఉదా:- సుభాష్ చంద్రబోస్ మొదలైన వారి పాఠం. | ★ ఇచ్చిన పాఠాన్ని ఉపాధ్యాయుడు చదవడం. పిల్లలు వింటారు.<br>★ ఉపాధ్యాయుడు మాదిరి వాక్యాలను రచించి పిల్లల చేత అభ్యాసం చేయించడం.<br>రమ – నీళ్ళు – తాగింది. | ★ పాఠ్యాధారిత మూల్యమాపన కృత్యాలు.<br>★ పాఠంలో ఉపయోగించిన పదాలను<br>★ వాక్య రచన చేయించడం.<br>★ కొన్ని వాక్యాలను రాసి ఉపాధ్యాయులు వాటిని రచించిన తర్వాత కత్తిరించి జోడించమని చెప్పడం.<br>ఉదా:- కమల – పండు – తిన్నది.<br>నవీన – బడికి – వెళ్ళెను. |

# ప్రథమ భాష – తెలుగు, 4వ తరగతి
# సామర్థ్యాల వివరణ

| శ్రవణ క్షేత్రం (ఆలకించడం) | భాషణ క్షేత్రం (మాట్లాడడం) | పఠన క్షేత్రం (చదవడం) | లేఖన క్షేత్రం (రాయడం) |
|---|---|---|---|
| ★ పరిచిత సన్నివేశాలలో సరళ భాషణలను విని అర్థం చేసుకొనడం. | ★ అనర్గళంగా మాట్లాడడం | ★ హాస్య చిత్రాలను మరియు కర పత్రాలను చదవడం. | ★ అందంగా మరియు స్పష్టంగా రాయడం. |
| ★ అపరిచిత సన్నివేశాలలోని సంభాషణలను మరియు సంవాదాలను అర్థం చేసుకొనడం. | ★ సమర్థవంతంగా కంఠపాఠాన్ని అప్పచెప్పడం. (ధారణ శక్తి) | ★ ఇతరుల చేతి వ్రాతలను చదవడం. | ★ ఉక్తలేఖనం ద్వారా ఎక్కువగా ఉపయోగించే విరామ చిహ్నాలను ఉపయోగించి రాయడం. |
| ★ మౌఖిక సూచనలను అర్థం చేసుకోని ఆటలు ఆడడం మరియు సరళ కార్యాచరణలను కార్యరూపానికి తీసుకొనిరావడం. | ★ అపరిచిత వస్తువుల గురించి వివరించడం. | ★ సుమారు 4000 పదాలను చదివి గ్రహించడం. | ★ సూచనలను అనుసరించి విరామ చిహ్నాలతో పేరాలను రాయడం. |
| ★ పాఠంలో విషయానికి మరియు సంఘటనలకు గల సరళ సంబంధాన్ని గుర్తించడం. | ★ తరగతిలో సరళ సంవాదాలు మరియు చర్చలలో పాల్గొనడం. | ★ పాఠంలో విషయానికి మరియు సంఘటనలకు గల సంబంధాన్ని గుర్తించడం. | ★ సరళ క్రియాత్మక నియమాలను అర్థం చేసుకొని రచించడం. |
| ★ విన్న తర్వాత ఎందుకంటే, అందువల్ల వంటి ప్రశ్నలకు జవాబు చెప్పడం. | ★ వాడుక భాష మరియు గ్రాంథిక భాషల మధ్య వ్యత్యాసాన్ని నేర్చుకొనడం. | ★ పాఠాన్ని చదివిన తర్వాత ఎలా? ఎందుకు? ప్రశ్నలకు జవాబులు చెప్పడం. | |

# ప్రథమ భాష – తెలుగు

# 4వ తరగతి

## మరికొన్ని అభ్యసనా కృత్యాలు / కార్యాచరణాలు (Activities)

1. పదాలకు వ్యతిరేక పదాలు, బహువచనాలు ఇవ్వడం.
2. ఒక వాక్యాన్నిచ్చి అందులో వీలైనన్ని పదాలు రాయడం.
3. బొమ్మలను చూసి కథను చెప్పడం.
4. పాఠంలోని కొన్ని పదాలను వెదికి సొంత వాక్యాలను రాయడం.
5. పాఠంలో ఉన్న పదాలను గుర్తించడం.
6. 

నేను కొన్ని గుడ్లను మింగాను, వాటిపైన అక్షరాలున్నాయి. వాటిని చూసి పదాలను రాయడం.
7. అంత్యాక్షరాలతో మొదలయ్యే పదాలను చెప్పడం.
8. చిత్రాలను చూసి వాటిని గురించి మాట్లాడడం / రాయడం.
9. ఇచ్చిన పదాలలోని మొదటి అక్షరాన్ని మార్చి అర్థ వంతమైన పదాలను రాయడం.
10. పట్టికలోని పదాలను కలిపి వాక్య రచన చేయడం.
11. పద పట్టిక, (పద బంధం)
12. ఇచ్చిన అక్షరంతో మొదలయ్యే పదాలను పాఠంలో వెదికి పట్టీ చేయడం.
13. జతపరచడం.
14. ఆలోచించి చెప్పడం, రాయడం.
15. విశేషణాలు, సర్వనామాలు రాయడం. ఇచ్చిన విశేషణాలను ఉపయోగించి వాక్యాలను రాయడం.

A

16. మేమెవరో చెప్పుకోండి. (సామెతలు)
17. సరైన సమాధానాన్ని గుర్తించడం.
18. బొమ్మలోని వివిధ వస్తువులను గుర్తించి, చెప్పి, రాయడం
19. బొమ్మల్ని గీచి రంగులు వేయడం.
20. జంట పదాలను రాయడం.
21. బొమ్మలను చూసి సామెతలను రాయడం.
22. పాఠంలోని సర్వనామం, నామవాచకం, విశేషణం, క్రియలను గుర్తించడం (నా, స, వి, క్రి, ఆట) పదాల చీటీలు వేయడం.
23. వేర్వేరు పదాలను కలిపి ఒక పదంగా రాయడం (ఉదా: పాపం, పుణ్యం – పాపపుణ్యాలు)
24. ఇచ్చిన పదాలకు సంబంధం ఉన్న పదాలు రాయడం.

    బియ్యం – అన్నం, దోసె, ఇడ్లీ, . . . . . . . . . . . . . . . . . . .
25. నేనే గొప్ప – ఆట
26. ఖాళీలు పూరించడం.
27. ప్రశ్నలు – జవాబులు
28. అర్థాలు
29. స్త్రీ లింగం, పుంలింగం, నపుంసక లింగం
30. విరామ చిహ్నాలను వాక్యాలలో ఉపయోగించడం
31. వాక్యాలను వరుస క్రమంలో రాయడం.
32. ఒకే పదం వేర్వేరు అర్థాలలో వాక్యాలు రాయడం. (ఉదా: కలుపు, తెలుపు, నలుపు, పెరుగు)
33. ఇచ్చిన పదాలను చదివి కొత్త వాక్యాన్ని రాయడం.